RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 80 సోమవారం , జూలై 07 , 2025 , పేజీలు -20 వెల : 5/-






## 27 మంది బాలికలు గల్లంతు

**అమెరికా :** అమెరికాలోని టెక్సాస్‌లోని హంట్ ప్రాంతంలో కుండపోత వర్షాలు ఉగ్రరూపం దాల్చాయి. నది ఉప్పొంగడంతో తీరంలో ఏర్పాటు చేసిన ఒక క్రిస్టియన్ క్యాంపును వరద నీరు పూర్తిగా ముంచెత్తింది. కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ జల ప్రళయంలో 43 మంది మృతి చెందగా.. ఓ క్రిస్టియన్ సమ్మర్ క్యాంపు నుంచి 27 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేస్తున్నారు. ప్రకృతి ప్రకోపిస్తే ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. నిమిషాల్లో భూమి మాయమైంది. 51 మంది మృతి చెందారు. 27 మంది బాలికలు కనిపించకుండా పోయారు. ఇదీ.. అగ్రరాజ్యం అమెరికాలోని మిగతా 2లో...

### బిహార్‌ను నేరాల రాజధానిగా

## మార్చేశారు

### లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక :** పాట్నాలో వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యకు గురికావడంపై బిహార్ ప్రభుత్వాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దేశంలో బిహార్‌ను నేరాల రాజధానిగా బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చారని రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారిపోయాయని అన్నారు. ప్రజలను కాపాడుకోలేని ప్రభుత్వానికి ఓటు వేయద్దని విజ్ఞప్తి చేశారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలే కాదని, బిహార్ ప్రభుత్వాన్ని కాపాడుకునే ఎన్నికలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. గోపాల్ ఖేమ్కా శుక్రవారం రాత్రి తన నివాసం వద్ద దారుణ హత్యకు గురయ్యారు. ఖేమ్కా కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన అగంతకుడు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఖేమ్కా మృతి చెందారు. ఖేమ్కాకు మగధ్ ఆసుపత్రి సహా పలు పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఆయన కుమారుడు ఒక భూమి తగాదాలో మిగతా 2లో...



### రేవంత్ పాలనలో ఎరువులకూ

## కరవే.. కెటిఆర్

- ఆ బ్లాక్ మార్కెట్ దందా ఎవరూ నడిపిస్తున్నారో తెలియాలి.. కేటీఆర్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రైతు రుణ మాఫీ లేదని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు . రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ మిగతా 2లో...

### మోదీ ప్రభుత్వం విద్వేషాలని

## రెచ్చగొడుతోంది

- మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు.. తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచందర్‌రావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడు గడుగునా మోసం చేసిందని ఆరోపించారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం మిగతా 2లో...

### దలైలామాకు పీఎం మోదీ

## పుట్టినరోజు శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక :** టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దలైలామాను 'ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణ'కు చిహ్నంగా మోదీ అభివర్ణించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో చేసిన పోస్ట్‌లో ఆయన దీర్ఘాయుష్షును పొంది ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున దలైలామాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ప్రజలు కూడా దలైలామాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దలైలామా మిగతా 2లో...

### ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్

## తెలంగాణ పథకాలు

- తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం, తెలంగాణ పత్రిక :** ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారుఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించుకోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మిగతా 2లో...

## విద్యార్థుల ప్రతిభను గుర్తించిన తెలంగాణ జాగృతి ఖతర్




వివరాలు 2లో

### భారత్‌పై మరోమారు పాక్ ప్రధాని విషపూరిత

## వ్యాఖ్యలు



**పాకిస్థాన్ :** పాకిస్థాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ మరోసారి భారతదేశంపై విషం కక్కారు. భారతదేశం రెచ్చగొట్టకుండానే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని, ప్రాంతీయ శాంతికి భంగం కలిగించడానికి పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. లష్కర్‌తో సంబంధం ఉన్న ఒక సంస్థ పహల్గామ్ దాడికి బాధ్యత వహించినప్పటికీ భారతదేశం సౌమ్యంగా ఉన్నట్టు నటిస్తూనే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపించారు. అలాగే గాజా, ఇరాన్‌లలో 'అమాయక ప్రజలను' లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆయన ఖండించారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఆర్థిక సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రసంగంలో షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చింది. అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ మరోసారి ఇండియాపై తన అక్కసు వెళ్లగక్కింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దురదృష్టకరమని షాబాజ్ అభివర్ణించారు. మిగతా 2లో...

### తెలంగాణలో భారీ నుంచి

## అతిభారీ వర్షాలు..

- హెచ్చరించిన ఐఎండీ



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మిగతా 2లో...

## తెలంగాణలోని విద్యార్థులకు భారీ శుభవార్త.. ఉచితంగా 20 వేల సైకిళ్ల పంపిణీ..



వివరాలు 2లో

### కేసీఆర్ పాలనలో వ్యవసాయం ప్రగతిపథంలో

## దూసుకెళ్లింది: హరీశ్‌రావు




**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** గత పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం విప్లవాత్మక మార్పులు సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ అమలు చేసిన పలు కార్యక్రమాలు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్లిందని తెలిపారు. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా అది మాత్రం వాస్తవమని చెప్పారు. ఈ మేరకు రైతు సంక్షేమానికి కేసీఆర్ తీసుకున్న ప్రధాన చర్యలను ట్విట్టర్(ఎక్స్) వేదికగా హరీశ్‌రావు వివరించారు. 1. విప్లవాత్మకంగా రైతుబంధు పథకం
2. రెండు విడుతల్లో పంట రుణాల మాఫీ
3. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి మిగతా 2లో...



## సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో ఘర్షణ వాతావరణం

: నితిన్ గడ్కరీ

వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

# బిహార్‌ను నేరాల రాజధానిగా

హాజీపూర్‌లో ఏడేళ్ల క్రితం హత్యకు గురయ్యాడు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఖేమ్కా హత్య రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది.దీనిపై రాహుల్ తీవ్ర విమర్శలు చేస్తూ.. వ్యాపారవేత్త హత్యతో బీజేపీ, నితీశ్ కుమార్ కలిసి బిహార్‌ను నేర రాజధానిగా మార్చినట్లు నిరూపణ అయిందన్నారు. లూటీలు, బుల్లెట్లు, హత్యల నీడలో బిహార్ బిక్కుబిక్కుమంటూ బతుకుతోందని విమర్శించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారాయని, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. 'సోదర సోదరీమణులారా.. అన్యాయాన్ని ఇంకెతమాత్రం సహించకూడదు. ప్రజలను కాపాడలేని ప్రభుత్వం మీ పిల్లల భవిష్యత్తును పరిరక్షించలేదు. ప్రతి హత్య, లూటీ, బుల్లెట్ కూడా మార్పును ఆకాంక్షిస్తున్నాయి. ప్రగతి, నిర్భీతి జీవనానికి భరోసా ఇచ్చే సరికొత్త బిహార్‌ను రూపొందించేందుకు ఇదే తగిన తరుణం. ఇవి కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలు కావు, బిహార్‌ను కాపాడుకునే ఎన్నికలు' అని రాహుల్ అన్నారు.

**ఖేమ్కా హత్యను సవాలుగా తీసుకున్నాం..**

కాగా, ఖేమ్కా హత్యను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి తెలిపారు. సిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. నేరస్థులను విడిచిపెట్టవద్దనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కారాదని బిహార్ పోలీసులను హెచ్చరించారని తెలిపారు. నేరాల రాజధానిగా బిహార్‌ను పేర్కొంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడేందుకు ఆయన నిరాకరించారు.



# రేవంత్ పాలనలో ఎరువులకూ

ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. . కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరవు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై కేటీఆర్ ట్విట్ చేశారు.ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మోదీ ప్రభుత్వం విద్వేషాలని....



అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. అలాంటి మీరు మా సీఎంకి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ సెటైర్లు గుప్పించారు.11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో హనుమంత్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభాకాంక్షలు తెలిపారు. మూడుసార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీనీ కలసి.. బీసీలకు వేర్వేరుగా మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని గుర్తుచేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబీసీలను పైకి తీసుకురా వడానికి కర్ణాటకలో ఈ నెల(జులై) 15వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తనకు ఆహ్వానం పంపారని గుర్తుచేశారు హనుమంత్ రావు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రైల్‌రోకో చేస్తుందో అర్థం కావడం లేదని హనుమంత్ రావు విమర్శించారు. తాము 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే కవిత అప్పుడు రైల్ రోకో చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయవంతం అయిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారని అన్నారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పీఏసీ సమావేశంలో చెప్పారని హనుమంత్ రావు పేర్కొన్నారు.

## దలైలామాకు పీఎం మోదీ పుట్టినరోజు



పుట్టినరోజును భారతదేశంలో ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం ఉదయం హిమాచల్ ప్రదేశ్ సిమ్లా సమీపంలోని డోర్జిడాక్ ఆశ్రమంలో టిబెటన్ బౌద్ధ సన్యాసులు ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే తన పుట్టినరోజు సందర్భంగా, దలైలామా ప్రపంచంతో ఒక సందేశాన్ని పంచుకున్నారు. ప్రతి ఒక్కరి పట్ల కరుణ చూపాలని.. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చేందుకు కృషి చేయాలని నొక్కి చెప్పారు. తన 90వ జయంతి సందర్భంగా సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ విడుదల చేసిన నోట్‌లో, మానవ విలువలు, మత సామరస్యం, మనస్సు, భావోద్వేగాల గొప్పతనాన్ని వివరించే ప్రాచీన భారతీయ జ్ఞానసంపద, టిబెటన్ సంస్కృతి ప్రచారానికి నిబద్ధతతో కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల కరుణ చూపుతూ మనశ్శాంతిని సాధించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. మనశ్శాంతి, కరుణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.దీనికి ఒక రోజు ముందు ధర్మశాలలో ఒక పెద్ద వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు విజయ్ జాలీ, జేడీయూ నేత రాజీవ్ రంజన్ (లలన్) సింగ్ సహా అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. 1959లో చైనాపై టిబెట్ తిరుగుబాటు విఫలమవడంతో తన 80 వేల మంది అనుచరులతో కలిసి దలైలామా భారతదేశానికి శరణార్థిగా తరలివచ్చారు. ఆనాటి నుంచి ఆయన ధర్మశాలలో నివసిస్తున్నారు.

## సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో ఘర్షణ వాతావరణం : నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక :** రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాలు ప్రపంచంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రస్తుతం ఏ సమయంలోనైనా యుద్ధానికి దారి తీసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నాగ్‌పూర్‌లో ఆదివారం జరిగిన 'బియాండ్ బోర్డర్స్' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ద అగ్రరాజ్యాల నియంతృత్వం, నిరంకుశత్వం కారణంగా సమన్వయం, సామరస్యం, ప్రేమ కనుమరుగవుతున్నాయన్నారు. నేడు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఘర్షణపూరిత వాతావరణ ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధాలు జరుగుతున్నాయని.. ఏ సమయంలోనైనా యుద్ధం లాంటి పరిస్థితి తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఆయన ప్రశంసించారు. భారత్ బుద్ధుడి భూమి అని, ఇది ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. యుద్ధ సాంకేతికత ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని నితిన్ గడ్కరీ తెలిపారు.




(మొదటి పేజీ తరువాయి)

టెక్సాక్ రాష్ట్రానికి సంభవించిన వరదల విలయతాండవం.టెక్సాస్, అమెరికా జులై, 6: ప్రకృతి ప్రకోపిస్తే ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. నిమిషాల్లో భూమి మాయమైంది. 51 మంది మృతి చెందారు. 27 మంది బాలికలు కనిపించకుండా పోయారు. ఇదీ.. అగ్రరాజ్యం అమెరికాలోని టెక్సాక్ రాష్ట్రానికి సంభవించిన వరదల విలయతాండవం.కెర్ కౌంటీలో వరదల కారణంగా 15 మంది పిల్లలు సహా కనీసం 43 మంది మరణించారు. సమీపంలోని కౌంటీలలో కనీసం ఎనిమిది మంది చనిపోయారు.విధ్వంసకరంగా కనిపిస్తున్న చెట్లు, బోల్తాపడి చెట్ల మీద, కల్వర్టుల మీదా కూర్చొన్న కార్లు, బురదతో నిండిన శిథిలాలతో సెంట్రల్ టెక్సాస్ భయానకంగా మారింది.కెర్ కౌంటీలోని నది వెంబడి ఉన్న క్రైస్తవ వేసవి శిబిరం అయిన క్యాంప్ మిస్టిక్ లో ఎంతో ఆనందంగా ఉల్లాసంగా అభ్యసిస్తున్న 27 మంది బాలికలు వరద నీటిలో కొట్టుకుపోయారు. వీరి ఆచూకీ ఇంకా తెలియకుండా ఉంది.శుక్రవారం తెల్లవారుజామున కేవలం 45 నిమిషాల్లోనే గ్వాడాలుపే నది విధ్వంసకరంగా మారిపోయింది. వేగంగా ప్రవహించుకుంటూ వచ్చిన వరదనీరు నిమిషాల్లోనే 26 అడుగులు (8 మీటర్లు) ఎత్తు పెరిగి ఇళ్ళు, వాహనాలను తుడిచిపెట్టాయి.అటు, శనివారం కూడా శాన్ ఆంటోనియో వెలుపల వర్షాలు కురుస్తూనే ఉండటంతో ప్రమాద హెచ్చరికలు జారీ అవుతూనే ఉన్నాయి. ఆకస్మిక వరద హెచ్చరికలు, నిఘాలు అమల్లో ఉన్నాయి.వరదల్లో కొట్టుకుపోయిన బాధితులను వెతకడానికి, చెట్లలో చిక్కుకున్న వారిని రక్షించడానికి హెలికాప్టర్లు, పడవలు, డ్రోన్‌ల సాయంతో గాలింపు, సహాయక చర్యలు చేపట్టారు.టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ ఈ ఆదివారాన్ని రాష్ట్రం కోసం ప్రార్థన దినంగా ఆయన ప్రకటించారు. ఇక, అధికారులు 24 గంటలూ పని చేస్తారని, నీరు తగ్గుముఖం పట్టడంతో సహాయక చర్యలు మరింత ముమ్మరంగా జరుగుతున్నాయిని చెప్పారు.రాష్ట్ర విపత్తు ప్రకటన జారీ చేసి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుండి అదనపు వనరులను అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు.బాధితుల కోసం తాను, తన భార్య మెలానియా ప్రార్థిస్తున్నామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. 'మా ధైర్యవంతులైన సిబ్బంది సైట్‌లో ఉన్నారు. వారు ఉత్తమంగా పని చేస్తున్నారు.' అని ఆయన సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు.

# ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్



ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు.మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు.కాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పొగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు.రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదని మండిపడ్డారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయ లేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..

మెదక్, కామారెడ్డి జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ఛాన్స్



ఉందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ విభాగం పేర్కొంది.బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచి 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, వికారాబాద్ సహా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# భారత్‌పై మరోమారు పాక్ ప్రధాని



కానీ అదే సమయంలో భారతదేశం ప్రాంతీయ శాంతిని అస్థిరపరుస్తోందని ఆరోపించారు. కానీ, పాకిస్థాన్ ఉగ్రవాదులను ఎలా పెంచి పోషిస్తోందో.. ఆ దేశ సైన్యం ఉగ్రమూకలను రక్షించేందుకు శక్తివంచన లేకుండా ఎలా కృషి చేస్తున్నాయో ప్రపంచానికంతా తెలిసిందే. నలుగురిలో నవ్వులపాలవుతామని తెలిసినా సిగ్గు విడిచి అంతర్జాతీయవేదికలపై భారతదేశంపై నీచమైన ఆరోపణలు చేస్తూనే ఉంది దాయాది దేశం. ఒక పక్క ఉగ్రవాదాన్ని భారతదేశంపైకి ఎగదోస్తూనే శాంతి మంత్రం పఠిస్తున్న పాక్ ప్రధాని షాబాజ్ ధైర్యం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.ఇజ్రాయెల్ దాడులను ఖండించిన షరీఫ్ఇరాన్‌పై ఇటీవల జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులను కూడా పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. దీనిని దురాక్రమణ చర్యగా అభివర్ణించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ జూన్‌లో ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణు కార్యక్రమం తమ ఉనికికి ముప్పుగా మారుతుందని ఇజ్రాయెల్ భావించడమే కారణం. 12 రోజుల వివాదం తర్వాత ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ పోరులో 600 మందికి పైగా ఇరానియన్లు మరణించారు.

# కేసీఆర్ పాలనలో వ్యవసాయం



భారీ నీటిపారుదల ప్రాజెక్టులు
4. యూరియా, నాణ్యమైన విత్తనాల సరఫరా
5. వ్యవసాయ యాంత్రీకరణ
6. ప్రతి ఐదు వేల ఎకరాలకు వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం
7. 2,500కు పైగా రైతు వేదికల నిర్మాణం
8. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ
9. భూగర్భ జలాల పెరుగుదల
10. వ్యవసాయానికి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్
11. ఆసరా పింఛను పథకం, ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ వంటి ఆర్థిక సాయం
12. ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ స్కాలర్‌షిప్
13. గ్రామీణ విద్యార్థుల కోసం వెయ్యికి పైగా గురుకులాలు
14. ఎస్సీ/ఎస్టీలకు లబ్ధి చేకూరేలా మహిళల డిగ్రీ కాలేజీలు
15. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కేసీఆర్ తీసుకొచ్చిన ఈ పథకాల వల్ల రైతు ఆత్మహత్యలు కనివినీ ఎరుగని స్థాయిలో తగ్గాయని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టాయని చెప్పారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించిన తెలంగాణ జాగృతి ఖతర్

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** తెలంగాణ జాగృతి ఖతర్ నూతన కార్యవర్గం అధ్యక్షురాలు ప్రవీణ లక్ష్మి మూకల నేతృత్వంలో, తొలి కార్యక్రమంగా ఖతర్‌లోని లయోలా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో విద్య, ఇతర కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు.కార్యక్రమ నిర్వాహక కమిటీ ఛైర్మన్ కృష్ణ కుమార్ బందకవి మాట్లాడుతూ, 2024 - 2025 విద్యాసంవత్సరానికి 10, 12వ తరగతుల్లో అద్భుత ఫలితాలు సాధించిన ఖతర్ తెలుగు విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా, ఇతర విద్యార్థులు సైతం లక్ష్యాలు ఏర్పరచుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని



తెలిపారు.ఈ వేడుకకు భారతీయ సాంస్కృతిక కేంద్రం (%×జజ%) ఉపాధ్యక్షుడు శంతను దేశ్‌పాండే, ఐసీసీ సలహా మండలి అధ్యక్షుడు పి.ఎన్. బాబురాజన్, ఐసీబీఎఫ్ సలహా మండలి అధ్యక్షుడు కె.ఎస్. ప్రసాద్, ఐసీసీ కార్యవర్గ సభ్యులు బిశ్వజిత్ బెనర్జీ, రవీంద్ర ప్రసాద్, నందిని అబ్బగౌని, సందీప్ రెడ్డి, రాకేష్ వాఘ్, ఐఎస్‌సీ కార్యవర్గ సభ్యుడు సోమరాజు, సైన్స్ ఇండియా ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ ఒరుగంటి, ఏపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహం జోస్యుల, టీకేఎస్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, తెలంగాణ జాగృతి ఖతర్ పూర్వ అధ్యక్షురాలు సుధా శ్రీరామోజు, టీజీఎస్ ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి మ్యాకల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.10వ తరగతి టాపర్స్ అనోకి పొద్దుటూరి, ప్రణవ రెడ్డి, భాను హర్ష, 12వ తరగతి టాపర్స్ వెంకట సిద్ధాంత్, అభిషేక్ వుల్లా, మణి శ్రీ అభినవ్, 10వ తరగతిలో గల్ఫ్ ప్రాంతీయ స్థాయి టాపర్ రితేశ్ వర్ధన్ రెడ్డి కంజుల, ఇతర సబ్జెక్ట్ టాపర్లను కూడా సత్కరించారు.అదనంగా, అద్భుత ప్రతిభ కనబర్చిన యువ రచయిత శ్రేష్ఠ కొడాటి, శాస్త్ర ప్రతిభ అవార్డు విజేత లోహితాక్షిత్ పతికి ప్రత్యేక అవార్డులను ప్రదానం చేశారు.అతిథులు తమ ప్రసంగాల్లో శ్రమ, నిబద్ధత, పట్టుదలతో విజయాలు సాధించవచ్చని పునరుద్ఘాటించారు.ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ జాగృతి ఖతర్‌కు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు ఖతర్‌లో తెలుగు ఉపాధ్యాయులు కూడా గర్వకారణమని వక్తలు ప్రశంసించారు.తెలంగాణ జాగృతి ఖతర్ కార్యవర్గ సభ్యులు ఆదర్శ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), నాగలక్ష్మి పులి (ఉపాధ్యక్షురాలు), రాజేశ్వరి రుద్ర, వాసవి పసుపులేటి, డా. కవితా పాటిల్, రాజ్యలక్ష్మి, ఉషా మదన్, రేవతి నారాయణస్వామి, నవ్య రాహుల్, మహ్మద్ హాఫీజ్ (నిర్వాహక కార్యదర్శి) తదితరులు హాజరై టాపర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ఇది వారి ప్రయాణంలో మొదటి మెట్టు అని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలోని విద్యార్థులకు భారీ శుభవార్త.. ఉచితంగా 20 వేల సైకిళ్ల పంపిణీ.. ఆ రోజు నుంచే..



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా 20 వేల సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 11న బండి సంజయ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. కరీంనగర్ జిల్లాలో టెన్త్ చదివే పిల్లలు 3,096 మంది ఉన్నారు.కరీంనగర్ తోపాటు రాజన్న సిరిసిల్లలో 3,841, జగిత్యాల జిల్లాలో 1,137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది.. మొత్తం కలిపి 9,348 మంది బాలబాలికలు పదో తరగతి చదువుతున్నారు. ఇక కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేయనున్నారు. అలాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50 మంది విద్యార్థులకు చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఇక ఒక్కో గ్రామ పంచాయతీలో 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. అయితే తొలి దశలో 5 వేల సైకిళ్లను ఈనెల 8 వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ టీమ్ సిద్ధమైనట్లు సమాచారం.

## మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 06 (తెలంగాణ పత్రిక) :గుడ్ మార్నింగ్ ఆలేరు మార్నింగ్ వాక్ లో ప్రజలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలిశారు.ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని పలు వార్డుల్లో కలిసి తిరిగారు.ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడుతూ..పనుల యొక్క పురోగతిని తెలుసుకున్నారు.ఆలేరు పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పనులను పరిశీలించారు.

## జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం విరమించుకోవాలి

■ ఆలేరు ఏడవ వార్డు ప్రజల డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 07 (తెలంగాణ పత్రిక) :ఆలేరు పట్టణంలోని ఏడవ వార్డులో సుభాష్ నగర్ లో, ఇండ్ల మధ్యలో "మొబైల్ సెల్ టవర్ నిర్మాణ" ఏర్పాటును వెంటనే విరమించుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.శనివారం ఆలేరు మున్సిపల్ కమిషనర్ కు వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ జనాలు నివసించే చోట సెల్ టవర్ నిర్మాణం జరిగితే ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని,ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలపై సెల్ టవర్ దుష్ప్రభావం ఎక్కువగా పడుతుందని వారన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు, సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు నిరాకరించాలని వారు కోరారు.మొబైల్ సెల్ టవర్ నిర్మాణాన్ని నివాస స్థలాలకు దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు.ఆలేరు మున్సిపల్ అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లకు కలిసి పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మహేష్. చాగంటి కృష్ణ ,యాట విజయలక్ష్మి, చాగంటి లావణ్య, ఎం.యాదగిరి,బొడ్డు కృష్ణహరి,రమాదేవి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎరువుల కోసం ఆందోళన వద్దు

■ జిల్లా అదనపు పాలనాధికారి ఎం. డేవిడ్ (రెవెన్యూ)



వాంకిడి జూలై 5 (తెలంగాణ పత్రిక) :- కుమురం భీం జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు ఉన్నాయని, ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు పాలనాధికారి ఎం.డేవిడ్ గారు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఎరువుల పంపిణీ ఏ విధంగా కొన సాగుతున్నదో ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎరువుల స్టాక్ రికార్డులను , సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించి ఎరువులు పంపిణీ విషయంలో అధికారులకు ఆయన పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. మండలం లోని రైతులందరికీ సకాలంలో ఎలాంటి షరతులు లేకుండా ఎరువులను ఇవ్వలని ఆయన మండల అధికారులను ఆదేశించారు. విత్తనాల, ఎరువుల దుకాణ దారులు రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయించ వద్దు అని, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆయనతో వ్యవసాయ సహాయక సంచాలకులు మిలింద్ గారు, వ్యవసాయ అధికారి గోపి కాంత్ గారు, తహశీల్దార్ డి.కవిత గారు, వ్యవసాయ విస్తరణ ఏఅధికారులు , ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి ఒమాజీ గారు ఉన్నారు.

## శ్రీ వరవర రంగనాయక దేవాలయానికి భజన బృందం మైక్ సెట్ బహుకరణ



కోదాడ : జూలై 06 ( తెలంగాణ పత్రిక ) :కోదాడ మండలం గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయానికి భజన బృందం దాతలు గా ముందుకు వచ్చి 15500-/ రూపాయలతో మైక్ సెట్ ను బహుకరించడం జరిగింది. దాతలైనటువంటి భజన బృందం అలవాలా రాము, దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, కూరపాటి కోటిరెడ్డి, సింగారెడ్డి వెంకట్రామిరెడ్డి, ఇర్ల కోటిరెడ్డి, సురగాని వీరయ్య, కంప సాటి వెంకటేశ్వర్లు, యాద నాగలక్ష్మి, కుంటి గోర్ల లక్ష్మయ్య, కొండప్ప రెడ్డి భూపతి రెడ్డి, పుట్టపాక లు దాతలుగా నిలిచారు.

## మొక్కులు చెల్లించుకున్న మున్నూరు కాపు యువజన సభ్యులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 6 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదర్శ మున్నూరు కాపు యువజన సంఘం సభ్యులు ఆదివారం రోజున గ్రామంలోని అన్ని ఆలయాలలో పూజలు నిర్వహించారు ముందుగా మున్నూరు కాపు కులదేవత నాయకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్ని దేవాలయాల్లో పూజలు నిర్వహించి తాళ్లల్ల ఎల్లమ్మ వద్ద ప్రత్యేక పూజలతో మొక్కు చెల్లించుకున్నారు అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ మా మున్నూరు కాపు కుటుంబాలు రైతు కుటుంబాలు సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంట బాగుండాలని రైతులందరికీ సరైన దిగుబడి రావాలని అందరి కుటుంబాలు ఆయురారోగ్యాలతో బాగుండాలని ప్రతి సంవత్సరం ఈ యొక్కకార్యక్రమాన్ని చేపడతామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు అక్కపెల్లి బాలయ్య, ఉపాధ్యక్షులు సిరిపురం రాజు, కార్యదర్శి దేశెట్టి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గడ్డం బాలు, కోశాధికారి చిట్టంపల్లి రాజు, ప్రచార కార్యదర్శి మెల్ల శ్రావణ్, సభ్యులు సిరిపురం అంజయ్య, పల్లె శ్రీనివాస్, పంతుల వారి సత్యనారాయణ, జిల్లెల్ల మహేందర్, గంధ్యడపు రాజు, ఎర్ర శ్రీనివాస్, పల్లె అంజయ్య, తోపాటు సభ్యులు పాల్గొన్నారు

# కోరుట్ల పట్టణంలో బాలిక అనుమానాస్పద మృతి

■ దర్యాప్తు చేస్తున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎస్పీ రాములు



కోరుట్ల జూలై 6(తెలంగాణ ప్రతిక):ఆ చిన్నారి అభం శుభమ్ తెలియనిది.అదిగో పులి అంటే ఉలిక్కిపడి బెంబేలెత్తే పసి వయసు.తెలంగాణ సంప్రదాయ పండుగలలో పీర్ల పండగ పెద్దపులుల వేషధారణకు చాలా ప్రాచుర్యం ఉంది.
వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో 5 ఏళ్ల చిన్నారి ఆకుల హితిక్ష అనుమానాస్పద మృతి పలువురి హృదయాల్ని కలిచి వేసింది.తండ్రి రాము వృత్తి రీత్యా విదేశాలకు వెళ్లి కుటుంబ పోషణ చేస్తుంటాడు.పీర్ల పండగ నేపథ్యం లో పెద్దపులుల వేషధారణతో వాడ వాడలో సందడి అంత ఇంత ఉండదు.ఆ కొలాహలమే అమ్మ నాన్నల బంగారు పట్టిని బలిగొన్నది.సాయంత్రం సమయం లో తమ పాప గంట నుండి కనిపించడం లేదు ఆచూకీ తెలిస్తే చెప్పండి అంటూ సోషల్ మీడియాలో మెసేజ్ చక్కర్లు కొట్టింది.ఆ తరువాత కొంత సమయం తర్వాతనే ఆ చిన్నారి చనిపోయిందంటు రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహం ఫొటోలు రావడం ఒక్కసారిగా కోరుట్ల పట్టణం ఉలిక్కిపడేలా చేసింది.ఆ పాప తమ ఇంటి దగ్గర లో ఉన్న బాత్రూమ్ లో మెడ భాగం తెగిపోయి రక్తపు మడుగులో పడి ఉండటం ప్రతి ఒక్కరిని కలిచివేసింది.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,మెటపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల మెటపల్లి సి ఐ లు సురేష్ బాబు,అనిల్ కుమార్ లు కోరుట్ల, కథలపూర్ ,మేడిపల్లి మెట్ పల్లి ఎస్ ఐ లు చిరంజీవి,నవీన్,శ్యామ్ రాజ్,కిరణ్ కుమార్ విచారణ ఒక ఛాలెంజింగ్ గా తీసుకున్నారు.ఈ అమానుష అమానవీయ ఘటన పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది.పాప తల్లిదండ్రుల బంధువుల రోదనలు మిన్నంటాయి.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.చిన్నారిని పాశవికంగా హత్యచేసిన మానవ మృగం ఎవరు,హత్యకు గల కారణాలు ఏంటి అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు డాగ్ స్క్వాడ్,ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉండగా ఇలాంటి అమానుష ఘటనలు హత్యలు పట్టణంలో తరుచూ జరుగుతుండటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

# మొదటి కాన్పు గర్భిణికి సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ టెక్నిషియన్



ఏటూరునాగారం(ములుగు) జులై6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:పురిటినొప్పులతో బాధపడుతూ దట్టమైన అడవిలో కనీసం రోడ్డు మార్గం కూడా లేని,వాగులు,దాటుకుని కారు చీకట్లో ఓపికతో వేసిన అడుగులు వారిని అంబులెన్స్ వచ్చి రక్షిస్తుంది అని.వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మండలం వీరాపురం గ్రామానికి సమీపంలోని దట్టమైన అడవిలో కోయగుంపు కు చెందిన సోలం భోజ్జె 26 సంవత్సరాల మొదటి కానుపు పురిటి నోప్పులు రావడంతో 108 కి కాల్ చేసి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న 108 ఏటూరునాగారం సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని రోడ్డు మార్గం వరకు తీసుకురావడానికి చేయూతనిచ్చారు.గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్తితిని పరిశీలించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో వీరాపురం ఊరి చివరిలో పురిటి నొప్పులు అధికం ఆవడం తో ఎంతో చాక చక్యంగా వ్యవరించిన ఈఎంటి శివలింగంప్రసాద్ సుఖ ప్రసవం చెయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆనంద భాష్పాలను రాల్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన మందులు అందించి,మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. బయట ప్రపంచానికి దూరంలో ఉన్న గొట్టికోయ కుటుంబానికి భారోసాగా నిలిచి సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాపులకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

■ కాపునాడు తెలంగాణ

అధ్యక్షుడు గంధం కరుణాకర్ నాయుడు

■ తెలంగాణలో కాపులు,మున్నూరు కాపులు ఆవేదన



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 06 తెలంగాణ పత్రిక : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటూ ఉంటున్న కాపు,మున్నూరు కాపు సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కాపునాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గంధం కరుణాకర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు..గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్న కాపు,ముస్నూరు కాపు సామాజిక వర్గానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో తీవ్ర అన్యాయం చేసిందని, కాపు సామాజిక వర్గం రాష్ట్రంలో 27% శాతం ఉన్న పీసీసీలో గాని,నామినేటెడ్ పదవులులో గాని మంత్రి పదవి కానీ ఏ ఒక్క మున్నూరు కాపు.కాపు సామాజిక వర్గానికి పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబెట్టలేదని కరుణాకర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర కుల సంఘాల సామాజిక వర్గాలకు న్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాపు సామాజిక వర్గంపై ఎందుకింత వివక్ష కట్టిందని ప్రభుత్వ పెద్దలను సూటిగా ప్రశ్నించారు. కాపు,మున్నూరు కాపులపై చిన్న సూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎలక్షన్లలో తమ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ వెంటే ఉండి గత ప్రభుత్వం కాపు కులస్తులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన వారు కాంగ్రెస్ పార్టీ జెండాను వదిలి పెట్టలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు అండగా ఉన్న కాపు,మున్నూరు కాపులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాపులను పక్కకు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎదవ చేశారు.. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కాపుల అండ తప్పనిసరి అనుకుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మున్నూరు కాపులను కాపులను గుర్తించి మా కాపులకు సరియైన న్యాయం చెయ్యకుంటే కాపు కులస్తుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.రాజీవ్ యువ వికాసం పథకం లో కాపులకు ఆప్షన్ ఇవ్వకుండా కాపు కులస్తులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని కాపు యువత ఆవేదన వ్యక్తం చేశారు. కాపు,మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం కనీసం 20 వేల మందికి అయిన విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కాపు, మున్నూరు కాపులు ఐఏఎస్, ఐపీఎస్,ఐఆర్ఎస్ ఇతర ప్రభుత్వం ఉన్నతి హొదాలో ఉన్న వారు ఏనాడు కూడా కాపు కులస్తుల ఉన్నతికి సహకరించటం లేదని కరుణాకర్ నాయుడు ఆవేదన వెలిబుచ్చారు. తోటి ఇతర కులస్తులు తమ కులాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అన్ని ఆత్మ విమర్శ చేసుకోవాలని,కానీ కాపు,మున్నూరు కాపులు ప్రభుత్వ ఉన్నత పదవులో ఉన్న అధికారులు కాపులు అభివృద్ధికి చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నామినేటెడ్ పోస్టుల్లోను కాపు, మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మా సామాజికవర్గానికి చెందిన మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని,మున్నూరు కాపులకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కరుణాకర్ నాయుడు కోరారు..

# నర్మాలలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

■ ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు కోడె రమేష్ హాజరు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 6 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో శనివారం రోజున భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను నూతనంగా ఎన్నికైన మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి భారతీయ జనతా పార్టీ బలోపేదానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ని బూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో మండల కోశాధికారి గుర్రం నాగరాజు గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ, దండవేణి నర్సింలు, శ్రీనివాస్ చారి, దేవ గౌడ్,ఒరగంటి ఎల్లం ఓరగంటి రాజు, చాత్రబోయిన రాజు,గొర్రె అనిల్ బత్తిని బాబు గుర్రం దేవరాజు, పొడల రాజేష్,బొంగు అనిల్ ,గెరిగంటి అరుణ్ అన్వేష్ గౌడ్ రచర్ల రమేష్, ఓరగంటి శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి

■ పూజలు : జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 06 తెలంగాణ పత్రిక :హిందువులు ఎంతో పవిత్రంగా ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో విష్ణుమూర్తిని పూజిస్తారని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్ అన్నారు. తొలి ఏకాదశి పురాష్కరించుకొని సికింద్రాబాద్ లోని పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ ఛైర్మెన్ గౌరీశంకర్ జంపన ప్రతాప్ ను శాలువతో సత్కారించి తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 79 వ వర్ధంతి వేడుకలు దళితుల అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. మాజీ ప్రధాని,సంఘ సంస్కార్త, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 79 వ వర్ధంతి సందర్భంగా చిన్నతోకట్ట లోని ఆయన విగ్రహానికి జంపన ప్రతాప్ ముప్పిడిమధుకర్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు ఆయన విగ్రహానికి పూలు మాలా వేసి నివాళులర్పించారు.. అనంతరం మొహరం సందర్భంగా బోయినపల్లి లోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు ముస్లిం సోదరులతో కలిసి మొహరం వేడుకల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుని సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, మక్కాల నర్సింగ్ రావు. నాయకులు ఇర్ఫాన్, బాలరాజ్ త దితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# నిజామాబాద్ లో సందడి చేసిన నటి అనసూయ భరద్వాజ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 06 :నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిల్వర్ జువెలరీ షోరూమ్ ను అర్బన్ ఎమ్మెల్యే దండుపాల్ సూర్యనారాయణ గుప్తా తో పాటు అనసూయ భరద్వాజ్ లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ కు రావడం చాలా ఆనందంగా ఉందని, నిజామాబాద్ లో తనకు ఇంతగా అభిమానులు ఉండడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు.నీటి జ్వరానికి నచ్చే విధంగా జువెలరీస్ ను గ్రామీణ,పట్టణ స్థాయి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా ఏకాదశి షోరూం వారు తొలి ఏకాదశి రోజు పర్వదినాన మహిళా మణుల కోసం ప్రారంభించడం శుభసూచికమన్నారు.ఈ జ్యువలరీ వ్యాపారం అభివృద్ధి చెంది రాష్ట్రంలో మరిన్ని బ్రాంచ్లు ఏర్పాటు చేయాలని ఆమె ఆకాంక్షించారు.ఏకాది షోరూమ్ లో విభిన్న రకాల జువెలరీ తనకు ఎంతగానో నచ్చాయని ఆమె అన్నారు.ఇప్పటికే మూడు బ్రాంచులు ఉన్న ఈ షో రూమ్ లో మరిన్ని బ్రాంచ్ లతో వజ్రా వ్యాపారంలో ముందుకు వెళ్లాలని ఆమె కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే మూడు బ్రాంచీలు ఉన్న ఈ జువెలరీ షోరూమ్ దేశవ్యాప్తంగా మరిన్ని రాష్ట్రాల్లో కూడా విస్తరించాలని ఆకాంక్షించారు.సిల్వర్ పై గోల్డ్ కోటెడ్ జ్యువెలరీ ఉన్న అభరణాలు సాధారణ మహిళలకు కూడా ఎంతగానో నచ్చుతాయని అన్నారు. అనంతరం షోరూం ఆవరణలో ఏర్పాటు చేసిన స్టేజిపై ఫోజులిస్తూ అభిమానులకు ఫోన్లో సెల్ఫీలు దిగారు. రంగస్థలం,పుష్ప2 నటించి తనకంటూ ప్రత్యేక అభిమానులను సొంతం చేసుకున్నానని పుష్ప3 కూడా నటిస్తున్నారా అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు దర్శకుడు సుకుమార్ అవకాశం కల్పిస్తే నటించడానికి తనకి అభ్యంతరం లేదని అన్నారు.అలాగే రంగస్థలం చిత్రంలో రామ్ చరణ్ తేజకు అత్త పాత్ర నటించారు. మళ్లీ అలాంటి పాత్రలు చేయబోతున్నారా అని ప్రశ్నించగా తన కెరీర్ లో ఒకసారి చేసిన పాత్ర మళ్లీ, మళ్లీ చేయడానికి అంతగా ఆసక్తి ఉండదని స్పష్టం చేశారు. ఎందుకంటే ప్రేక్షకులు బోర్ గా ఫీల్ అవుతారని అన్నారు. జబర్దస్త్ టీవీ ప్రోగ్రాం ద్వారా తెలుగు చిత్ర సీమలో అనసూయ మళ్లీ జబర్దస్త్ ద్వారా రీఎంట్రీ ఇవ్వబోతున్నారా అని అడగగా సర్ప్రైజ్ అని సమాధానం ఇచ్చారు.స్టేజ్ పై ఆమె వివిధ పాటలకు స్టెప్పులేసి ఇందూరు ప్రజలను ఉత్తేజపరిచారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన: నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 06 :నిజామాబాద్ జిల్లా మాక్లూర్ గ్రామంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మరియు మహేష్ బిగాల రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తొలి ఏకాదశి అత్యంత పవిత్రమైన రోజు .. 365 రోజుల్లో తొలి ఏకాదశి చాలా పవిత్రమైనది. తెలంగాణ రాష్ట్రంలో శ్రీరామనవమి భద్రాచలంలో రాములవారికి ముఖ్యమంత్రి ఎలా అయితే వెళ్లి పూజలు నిర్వహిస్తారో అదే విధంగా మహారాష్ట్రలోని పండరిపురి విఠలేశ్వర ఆలయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అంతటి పవిత్రత ఉంది.
అలాంటి దేవాలయం నిజామాబాదులో మా పూర్వీకులు స్థాపించడం జరిగింది.. మా నాన్న క్రీ.షె బిగాల కృష్ణమూర్తి ఈ ఆలయం కోసం ఎంతో కృషి చేశారు.
శిథిల వ్యవస్థలో ఉన్న ఈ గుడిని గత రెండు సంవత్సరాల క్రితం పునర్నిర్మాణం చేయడం జరిగింది. క్రమంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం వివిధ గ్రామాల నుంచి
ఈ ఆలయానికి రావడం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందనీ,ప్రతి ఒక్కరికి పేరుపేరునా తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఏ ఫలితాల్లో విజయం సాధించిన పూర్వ విద్యార్థి



మల్లాపూర్ జూలై 6 (తెలంగాణ పత్రిక) : మల్లాపూర్ మండలంలోని మారుమూల గ్రామానికి చెందిన వడ్లకొండ రమేష్–జమున కూతురు వడ్లకొండ వాహిని ఆదివారం విడుదల అయిన సీఏ (చార్టెడ్ అకౌంట్) లో ఉత్తీర్ణత సాధించిందని పూర్వ పాఠశాల కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి సీఏ లో ఉత్తీర్ణత అవ్వడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. మారుమూల గ్రామంలో మొదటి సిఏ అవ్వడం గ్రామానికే గర్వకారణం అన్నారు. ఇంతకాలం కష్టపడి చదివిన విద్యార్థినికి సీఏ ఫలితాల్లో విజయం ఒక గొప్ప గౌరవమనీ అన్నారు. ఇలానే ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురారు సికె షీనా, విద్యార్థి తల్లిదండ్రులు, సీఏ ఫలితాల్లో విజయం సాధించిన వాహిని ని గ్రామస్తులు అభినందించారు

## గంభీరావుపేట లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు
### బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 6 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124 జయంతి వేడుకలను మండల
అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముం దుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ దేశంలోనే తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించి ఎన్నో ఒడిదుడుకులను ఎదురొ ్కన్న మహోన్నత వ్యక్తి అంచలంచ ెలుగా ఎదిగి దేశ చరిత్రలో చెదరని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్. కోశాధికారి నాగరాజు గౌడ్, డాక్టర్ స ్త్యనారాయణ, దేవేందర్ యాదవ్, రాజేష్, శ్రీని వాస్ చారి, డి నర్సింలు, సం తో ష్, శ్రీని వాస్, నరేష్, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పల్లె ప్రకృతి వనంలో చెట్లను నరికిన వారిపై చట్టరీత్యా కేసులు పెట్టాలి

■ బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కోరిపల్లి కృష్ణారెడ్డి



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 6 తెలంగాణ పత్రిక : లక్ష్మణచందా మండలంలోని పలు గ్రామాలలో పల్లె పకృతి వనంలో చెట్లు నరికిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి అని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి అన్నారు మండలంలోని బోరిగం తాండ గ్రామంలోని పల్లె పకృతి వనంలోని చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఆయన బోరిగం తండా పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు పల్లె ప్రకృతి వనంలో నీ చెట్లను అధికారం పార్టీకి చెందిన వారే ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు అధికార పార్టీలో ఏ స్థాయి వారైనా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు అధికార పార్టీలో ఉండి అభివృద్ధి చేయలే తప్ప అభివృద్ధి నాశనం చేయడం కాదన్నారు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుంటే మండల వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు, ఎంపీడీవో రాధా గారి తోని ఎస్సై శ్రీనివాస్ గారితోని మరియు తాసిల్దార్ గారితో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని పేర్కొన్నారు ఆయన వెంట నాయకులు రాచాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మహేష్ గారు పిచర తాజా మాజీ సర్పంచ్ బుర్రి భూమేష్ గారు బోరిగం ఇంద్రకరణ్ రెడ్డి గారు చిన్నయ్య కంజర్ వాహిద్ గారు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# నివారణ తప్ప చికిత్స లేని ప్రమాదకరమైన ఈ వ్యాధికి ఒక టీకా రక్ష

■ పశువైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా వైద్యాధికారి దాచేపల్లి శ్రీనివాసరావు





కోదాడ :జూలై 06 (తెలంగాణ పత్రిక) :జూనోసిస్ డే సందర్భంగా ఆదివారం కోదాడ పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో నివారణ తప్ప చికిత్స లేని రేబిస్ వ్యాధిని అరికట్టడానికి ఏర్పాటు చేసినటువంటి ఉచిత టీకా క్యాంపుకు ముఖ్య అతిథులుగా జిల్లా పశువైద్య, మరియు పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొని ప్రారంభించి మాట్లాడారు సంపాదన రీత్యా ఉద్యోగాల కోసం సుదూరంగా వెళుతున్న పిల్లలకు కుటుంబాలకు ఈనాడు పెంపుడు కుక్కలే ఆసరాగా రక్షణగా ఉంటున్నాయి అంటే ఇప్పుడు జంతువుల ప్రాముఖ్యత ఎంతగానో బలపడిందో అర్థమవుతుంది ఇంతటి ప్రాధాన్యత కలిగిన పెంపుడు జంతువుల యజమాన్యం ఏమాత్రం ఆలస్యం చేసిన యాజమానుల అశ్రద్ధ వహించిన ప్రాణాలకు ప్రమాదమయ్యే సూచనలు ఉన్నాయి కాబట్టి ఈ వ్యాధులకు నివారణ తప్ప చికిత్స లేని అతి ప్రమాదకరమైన వ్యాధికి సంవత్సరానికి ఒక టీకా తో పక్కాగా మన ప్రాణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కల సమస్య అధిగమించడానికి జంతు సంక్షేమ బోర్డ్ ఆదేశానుసారం మున్సిపాలిటీ ద్వారా కుక్కలకు పునరావాసం ఏర్పాటు చేసి కుటుంబ నియంత్రణతో అన్నింటికి టీకాలు వేయించిన కుక్కల సమస్యతో పాటు పట్టణంలో రేబిస్ వ్యాధిని శాశ్వతంగా నివాళించవచ్చని తెలిపారు. ఈ క్యాంపులో 93 కుక్కలకి 16 పిల్లులకి ఉచిత వేబిస్ నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండలం పశువైద్యాధికారి డాక్టర్ మధు, కాపుగల్లు పశు వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, సంచార అంబులెన్స్ పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్, సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి లో బాబు జగ్జీవన్ రామ్39వ వర్ధంతి వేడుకలు

■ పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు
■ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్











సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 06 తెలంగాణ పత్రిక : భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఘనంగా జల్సా యాదే ఉసేని మొహరం వేడుకలు ఓల్డ్ బోయిన్ పల్లి లోని మొహరం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముస్లిం సోదరులతో కలిసి మొహరం వేడుకల్లో పాల్గొన్నారు..అనంతరం మార్కోజ్ ఆహే సున్నాథ్ బర్కతే రజా భూమి పూజ చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుని సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. లిబిఆర్ఎస్ కార్యకర్త షేక్ అహ్మద్ పరామర్శించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఓల్డ్ బోయిన్ పల్లి లోని సీనియర్ బిఆర్ఎస్ కార్యకర్త షేక్ అహ్మద్ తండ్రి స్వర్గస్తులైనారు, అన్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ నరసింహ యాదవ్ తో కలిసి పరామర్శించి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్,మక్కాల నర్సింగ్ రావు.ఇర్ఫాన్,బాలరాజ్,పోచయ్య, బుర్రి యాదగిరి ,హరినాథ్,రాజు గౌడ్,చందు యాదవ్ తదితరు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు జాతీయ పురస్కారానికి ఎంపిక

■ బొంగు మల్లేషం, చేపూరి సంతోష్ చారిలకు తెలుగు వెలుగు మహానంది పురస్కారం
■ ఈనెల 12న హైదరాబాద్ లో అవార్డుల ప్రధానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 6 :సేంద్రీయ వ్యవసాయ రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు, గత ఐదు సంవత్సరాలుగా ఆధునిక పద్ధతులతో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ రంగంలో రాణిస్తున్నందుకు, గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన వడ్రంగి శిల్పికలా సేవారంగంలో రానిస్తున్న చేపూరి సంతోష్ కుమార్ చారిలకు తెలుగు వెలుగు జాతీయ మహానంది పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రకటించింది. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్ త్యాగరాయ గాన సభ వేదికలో పురస్కారం ప్రధానం చేయనున్నారు.బొంగు మల్లేశం యాదవ్ గత ఐదు సంవత్సరాల నుండి సేంద్రీయ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు, హైడెన్ సిటీ పద్ధతిలో తైవాన్ జామ తోట సాగుచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వడ్రంగి శిల్పి చేపూరి సంతోష్ కుమార్ చారి తన కళ నైపుణ్యంతో మహనీయుల చిత్రాలు చెక్కడంలో దిట్ట. వారు మహానంది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## రుక్మిణి పాండురంగ స్వామిమందిర్ శివశక్తి టీం హనుమాన్



తెలంగాణ పత్రిక 06జహీరాబాద్: శ్రీ రుక్మిణి పాండురంగ స్వామిమందిర్ పాండురంగ వీధి మందిరంలో శివశక్తి టీం హనుమాన్ చాలీసా పారాయణం భజన చేయడం జరిగినది కార్యక్రమంలో శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు జహీరాబాద్ మండల శివశక్తి అధ్యక్షులు వై సంగమేశ్వర్ సలహాదారు నర్సింలు కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి కే సంగ్రామ్ బిలాల్పూర్ రాజు పాల్గొన్నారు

# ఆదివాసీల సంక్షేమం అభివృద్ధినే లక్ష్యం

■ ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు





పినపాక, జులై 06(తెలంగాణ పత్రిక) :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పినపాక మండల పరిధిలోని పిట్టతోగు గుత్తికోయ గ్రామాన్ని సీఐ వెంకటేశ్వరరావు, ఉమేష్ చంద్ర నగర్ గ్రామాన్ని ఎస్సై సురేష్ ఆదివారం సందర్శించారు. వలస ఆదివాసీ ప్రజలు నివసిస్తున్న గ్రామంలలో మలేరి యా, డెంగీలాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉండడంతో వారికి వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని సూచించారు. అనంతరం అక్కడ బడి ఈడు గల పిల్లలకు పలకలు నోటు పుస్తకాలు అందించారు. అనారోగ్య సమస్యలు ఉంటే పరీక్షల కోసం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ జయంతి వేడుకలు



వేములవాడ,జూలై,06, తెలంగాణ పత్రిక :భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ పట్టణ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకను నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరు అయ్యి శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మరియు సిద్ధాంతాలను పార్టీ శ్రేణులకు వివరించి రాబోయే కాలంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి వివేక్ కుమార్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి , కట్కం శ్రీనివాస్ , రేగుల శ్రీకాంత్ , నామాల శేఖర్ , గుడిసె మనోజ్ కుమార్ , బిల్ల కృష్ణ , పిన్నింటి హన్మండ్లు , నేరేళ్ల కిరణ్ , తదితరులు పాల్గొన్నారు

## విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 06 :పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నందేవాడలోని విఠలేశ్వర్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విఠల రుక్మిణీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి హారతులు సమర్పించారు.ఆలయ పూజారుల చేతుల మీదుగా ఆయనకు పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి ఆలయ కమిటీతో ఘన స్వాగతం పలకడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఆషాడ మాసంలో
వచ్చే తొలి ఏకాదశి ఈ మొదటి పండుగ హిందువులకు ప్రత్యేకమైందని అన్నారు. విష్ణు మూర్తి కృపతో ప్రజలందరు ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు తొలకరి వానలు కురిసే ఈ సమయంలో అనువైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుదీర్,ఆలయ కమిటీ సభ్యులు,పెద్దఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడ: 'రాజన్న దర్శనంతో సకల కోరికలు తీరుతాయి'



వేములవాడ జూలై 06 తెలంగాణ దినపత్రిక :తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటే సకల కోరికలు తీరుతాయని వేములవాడ రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకులు చంద్రగిరి శరత్ కుమార్ తెలిపారు. పర్వదినం సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజలు చేశారు. సాయంత్రం విఠలేశ్వర స్వామివారికి మహాపూజ, 24 గంటలు అఖండ భజన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా కొమ్మాల టెంపుల్ లో లక్ష పుష్పార్చన





**పరకాల నియోజకవర్గం జులై 06 తెలంగాణ పత్రిక :**తొలి ఏకాదశి సందర్భంగా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేదమంత్రాలతో బ్రహ్మాండంగా ఘనంగా వైభవ ంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం జరిగింది భక్తులు వందల సంఖ్యలో హాజరై లక్షల పూలతో పుష్పర్చిన జరుగుతుండగా లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి నారు కార్యక్రమంలో ఈవో వసంత నాగేశ్వరరావు దంపతులుబీసీ సెల్ రాష్ట్ర నాయకులు కొమ్మల మాజీ ఉపసర్పంచ్ సాయిలి. రమాదేవి ప్రభాకర్ దంపతులు అమూల్య పటేల్ కడారి కవిత రాజు వీరాటి. లింగారెడ్డి వీరాటి స్వర్ణ రవీందర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు పని విష్ణ వందలాది మంది భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## ముస్తాబాద్ లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 6(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో వివేకానంద విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్, బిజెపి మండల శాఖ ఆద్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపికృష్ణ,బుచ్చేల్లి మహేశ్వరి,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెర్గు అంజా గౌడ్,మీస సంజీవ్,చిట్టినేని శ్రీనివాస్ రావు,ఉపాధ్యక్షులు చికోటి మహేష్,ప్రశాంత్,యువమోర్చ అధ్యక్షులు జనార్ధన్,బాధ నరేష్,మెంగని మహేందర్,కోల కృష్ణ,జిల్లెల్ల మల్లేశం,వరి వెంకటేష్,మీస శంకర్,దీటి సత్యం,పప్పుల శ్రీకాంత్,ఒరగంటి సత్యం,అజయ్,కనకయ్య,రాయం రాజు,బుర్ర శ్రీను,విజయ్,రంజాన్ వెంకటేష్,కట్ల అజయ్,ఆకాష్,సురేష్ గౌడ్,శశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జన్మదిన వేడుకలు

- హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజాలు
- గాంధీ చౌక్ లో కేక్ కటింగ్ కార్యక్రమం
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి





**రాయికల్ జూలై 6(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి ఆయురాగ్యాలు ,అష్ట ఈశ్వరాలతో ప్రజా సేవలో విలసిల్లని ఆకాంక్షించారు అనంతరం గాంధీ చౌక్ వద్ద భారీగా చేరిన ఆయన అభిమానులు కేకు కట్ చేసి తినిపిం చుకున్నారు .అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేసెంట్స్ కు పండ్లు పంపిణి చేశారు .ఈ కార్యక్రమమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ,మాజీ పురపాలక వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, సీనియర్ నాయకులు కొండపల్లి రవీంధర్ రావు,కోల శ్రీనివాస్,బెజ్జంకి మోహన్ రవిందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు బత్తిని రాజేశం ,జక్కుల చంద్రశేఖర్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ ,ముత్తన్న , సుదర్శన్ ,నాయకులు నర్సయ్య ,జనగోపి , వేణు ఇర్ఫాన్ , వేణు,తిరుపతి గౌడ్, మహేందర్ బాబు , శ్రీనివాస్ ,అచ్చుత్య రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేష్ గుప్తా



**శివంపేట/తెలంగాణ పత్రిక 06 :**శివంపేట మండలం బిజిలి పూర్ గ్రామంలో పదవ మొహరం వేడుకల్లో పాల్గొని పీర్లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరియు మొహరం వేడుకలకి విరాళం 10.000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాజల్ అజీజ్ పొచ్య కిషోర్ యాదవ్ ఆంజనేయులు యాదవ్ సాటర్ ఆరిఫ్ ఊసన్ మహమ్మద్ గ్రామ యువకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ,సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్

- బీఎస్పీ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీకమిటీ అధ్యక్షులు
- పట్నం రమేష్,ఉపాధ్యక్షులు లపంగి రాజు




**తుర్క యంజాల్ మున్సిపాలిటి జులై 06 (తెలంగాణ పత్రిక):-**బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ కోశాధికారి చెక్క రంజిత్ కుమార్ అధ్యక్షతన తుర్కయాంజాల్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ,ఉపాధ్యక్షులు లపంగి రాజు లు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూ మరొక వైపు సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ,సామాజిక విప్లవ యోధుడు,సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.యడవల్లి శ్యామ్,మాజీ కార్యదర్శి జంతుక సైదులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ విద్యాలయాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- సకల సౌకర్యాలతో ప్రత్యేకతను చాటే విధంగా కేజీబీవీల మౌలిక వసతులు మెరుగు
- నాణ్యమైన మెనూ, గుణాత్మక విద్య ప్రమాణాలు మెరుగుకై కృషిలి
- బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి మరే ఇతర వ్యవసాయ పనులకు పంపవద్దు తల్లిదండ్రులకు కలెక్టర్ విజ్ఞప్తి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్











**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,06 (తెలంగాణ పత్రిక):**జిల్లాలో కస్తూరిబా గాంధీ విద్యాలయాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో విస్తృతంగా పర్యటించి కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నూతన హంగులతో తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. యూనిఫామ్, టెస్ట్ బుక్స్ ,నోట్ బుక్స్ రివైజ్ డైట్ మెనూ, ఈ సౌకర్యాలు అన్ని విద్యార్థులకు అందిస్తున్నామని నాణ్యమైన మెనూ, గుణాత్మక విద్య ప్రమాణాలు మెరుగుకై కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, విద్యార్థులు కూడా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభావంతులైన వారు ఉన్నారని , రానున్న రోజుల్లో వారి విజయాలను కాంక్షిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోప్రభుత్వం సకల సౌకర్యాలను మెరుగుపరుస్తుందని తెలిపారు గుణాత్మక విద్య కై 7, 8, 9 తరగతుల వారికి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేసి చదవడం రాయడం, గణితంలో ఉన్న సమస్యలను నివృత్తి చేయడం, చర్యలు చేపట్టామన్నారు. బడి ఈడు పిల్లలందరూ వ్యవసాయ పనులు గాని, మరే ఇతర పనులకు పిల్లలు పంపవద్దని ప్రతి ఒక్క విద్యార్థిని బడికి పంపించి విద్యాబుద్ధులు చెప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ దిండి నగర ప్రదక్షణ శోభయాత్ర లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 06 :-**తొలి ఏకాదశి (ఆషాడ ఏకాదశి) పార్వదినాన్ని పురస్కరించుకొని గుడిహత్నూర్ మండల పిఎసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే కుటుంభం ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్దాలతో నిర్వహించే శ్రీ పాండురంగ దీండి నగర ప్రదక్షణ శోభయంత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ లి ఈ సందర్భంగా అత్యంత ప్రశస్థమైన తొలి ఏకాదశి పండగను గుడిహత్నూర్ మండల ప్రజలు నూతన ఉత్సాహంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తొలి ఏకాదశి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 06) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి, వర్ధవెల్లి, వెంకట్రావుపల్లి, గ్రామాలలో వరి నాట్లు మొదలైనందున నీళ్లు లేకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారని చొప్పదండి శాసనసభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి నీటిని విడుదల చేయించినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి

**రాయికోడ్ జులై 6 (తెలంగాణ పత్రిక) :**చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నా రాయికోడ్ మండల విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మాటూర్ గ్రామ వ్యవసాయ పొలంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లకు మరమ్మతు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాల మధ్య దూరం ఎక్కువ ఉంది. దీంతో వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. ఆ రైతు పొలం సాగుకు వైర్లు ఇబ్బందిగా ఉండడంతో కర్రల సహాయంతో వైర్లను ఎత్తు లేపి ఉంచాడు. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో ఆ కర్రలు ఊడిపోతే అటుగా ఎవరైనా వెళ్ళినా పెద్ద ప్రమాదం పొంచి ఉంది.గాలులు వీచినప్పుడు రెండు వైర్లు ఒకదానికొకటి తగులుకొని షార్ట్ సర్క్యూట్ సంభవిస్తుందంటున్నారు. తరచూ వైర్లు తెగి పడుతున్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. వైర్లు పొలంలో పడి రైతులు చస్తేనే స్పందిస్తారా ? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



విద్యుత్ అధికారులు వెంటనే పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని, అవసరం ఉన్నచోట్ల అదనంగా స్తంభాలను పాతాలని రైతులు కోరుతున్నారు. కాగా ఇలానే గ్రామంలో చాలాచోట్ల వైర్లు కిందికి ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కొన్నిచోట్ల హైటెన్షన్ వైర్లు కూడా తక్కువ ఎత్తులో ఉన్నాయని, గడ్డి ట్రాక్టర్లు, ఇతర ఎత్తైన వాహనాలు వెళ్లే సమయంలో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.




# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**ధర్మసాగర్ జులై 6 (తెలంగాణ పత్రిక):** ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలతో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి విచ్చేసి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే విద్యార్థి దశలోనే కులవివక్షతను కుల రక్కసిని ఎదుర్కోవడం జరిగిందని అనంతరం అంచలంచలుగా భారత రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర రాజకీయాలలో అనేకమార్లు మంత్రి పదవులు అనుభవించి మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకోవడం జరిగిందని ఉప ప్రధాని అవ్వడం జరిగింది అని దేశ ప్రధానమంత్రి కి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎస్సీ సామాజిక వర్గం అనే పదం అడ్డు రావడం వల్ల ప్రధానమంత్రి కాలేకపోయారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డుప్రణయ్ కుమార్ మాదిగ బొడ్డు కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు కూనూర్ రాజు మాజీ సర్పంచ్ మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక రమేష్ మాజీ సర్పంచ్ పుట్ట ప్రణయ్ నక్క సుమన్ బొడ్డు కిరణ్ కొట్టె భాస్కర్ నక్క పవన్ మాచెర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బోయినిపల్లి మోడల్ స్కూల్ నుంచి ఐఐటి కి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

- ప్రిన్సిపాల్ అరవ రఘునాథ్

**బోయినిపల్లి( తెలంగాణ పత్రిక, జులై, 06) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఇటీవల వెలువడిన ఐఐటి అర్ జి యూ కే టి, లో బోయినిపల్లి మోడల్ స్కూల్ నుంచి కె. అక్షిత, పి.రిత్విక్, వర్షిని , అక్షయ్ కుమార్, అంజలి, అనే విద్యార్థులు ఐఐటీ లో సీట్లు సాధించడం జరిగింది. ఇందుకుగాను పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ 2024 -25, విద్యా సంవత్సరం ఎస్-ఎస్ సి, ఫలితాల లో 100% ఉత్తీర్ణత సాధించి, 83 మంది విద్యార్థులు ఎస్ఎస్ సి పరీక్ష రాస్తే 64 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించి రాష్ట్రస్థాయిలో సరికొత్త రికార్డు సృష్టించడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం గాను ఇదే ఒరవడి కొనసాగిస్తూ ఐఐటి, బాసరలో ఇంతకంటే ఎక్కువ మార్కులను విద్యార్థులు సాధిస్తారని ప్రిన్సిపాల్, తెలిపారు



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


# చతుర్వేద స్మార్త పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 157 మంది వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ




**జూలై 6 (తెలంగాణ పత్రిక) వేములవాడ:**శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు..విద్వత్ సదస్సు లో భాగంగా వేద పండితులకు నిర్వహించిన చతుర్వేద స్మార్త పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 157 మంది వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ..ముఖ్యఅతిథిగా హాజరై వేద పండిత విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

పరీక్ష నిర్వహించిన వేద పండితులకు ఘన సన్మానం చేసి, ప్రశంస పత్రాలు అందజేసిన విప్...తొలి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ కామెంట్స్దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ లో ఏర్పాటు చేయడం అభినందనీయం....భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోనే ఇతర దేశాలు ఆచరిస్తున్నాయి..అనేక ఆశ్రమాల్లో దేవాలయాల్లో భక్తుల సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోంది..రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తుంది..రానున్న రోజుల్లో పరీక్ష రాసే వేద విద్యార్థుల సంఖ్య పెరగాలి..రాష్ట్ర ప్రభుత్వం వేద పండితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది..మన పూర్వీకులు తలపత్ర గ్రంథాల ద్వారా వేదాలను మనకు అందించారు..గతంలో రాజన్న దేవస్థాన ఛైర్మెన్ గా చేసిన సందర్భంగా ఆలయంలో అనేక అభివృద్ధి పనులు చేశాను..

రాజన్న ఆలయ విస్తరణ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నా..నాలుగు సార్లు శృంగేరి వెళ్లి ఆలయ అభివృద్ధి విస్తరణ పై పీఠాధిపతులతో చర్చించి ముందుకు వెళ్తున్నాం..

47 కోట్లతో రోడ్డు వెడల్పు,35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం చేస్తున్నాం..150 కొట్లు రాజన్న ఆలయ అభివృద్ధికి కేటాయించడం జరిగింది..వేలాదిగా వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం ముందుకు పోతున్నాం..

76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు టెండర్లు పిలుస్తున్నాం. త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది..

రాజన్న ఆలయ విస్తరణ ఏ ఒక్కరి స్వంత ఎజెండా కాదు..ఇది రాజన్న భక్తుల ఎజెండ..ప్రతీ ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతాం..రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణకు అందరూ కలిసి రావాలి..రోడ్డు వెడల్పులో భూ నిర్వాసితుల త్యాగం మరవలేనిది..వారికి ప్రభుత్వం తరుపున ప్రత్యేక ఆలోచలు చేస్తుంది..పట్టాలు పొందుతున్న వేద పండిత విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని

■ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 06 (తెలంగాణ పత్రిక):**ఆదివారం వెల్దుర్తి మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు. ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



**బోయినిపల్లి( తెలంగాణ పత్రిక,జులై ,06) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు భారతదేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన, దృఢమైన జాతీయవాద ఆలోచనాపరుడు, గొప్ప విద్యావేత్త, జనసంఘ్ వ్యవస్థాపకుడు మరియు నాలాంటి కోట్ల మంది కార్యకర్తలకు నిరంతర మార్గదర్శకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మహనీయుని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. స్వతంత్ర భారత రాజకీయా అకాశంలో సిద్ధాంతరహిత రాజకీయాలు,స్వార్ధ ,పదవీ వ్యామోహ వాదాల , కారు మబ్బులు కమ్ముకున్న ఆ తొలి దినాలలో ఒక మెరుపు మెరిసి మాయమైంది. కళ్ళు మిరిమిట్లు గొలిపే ఆ మెరుపు వెలుగు క్షణకాలమే కావచ్చు. కానీ , గాఢాంధకార భవిష్యత్తులో మునిగివున్న భారత ప్రజానీకానికి ఆమాత్రం వెలుగు చాలు.

'భారతీయ జనసంఘం' అనే వాస్తవమైన సైద్ధాంతిక రాజకీయ పథాన్ని కనుగొనడానికి స్వతంత్ర భారత రాజకీయాలకు ఒక నూతన దిశను,నూతన లక్ష్యాన్ని ప్రసాదించిన ఆ మెరుపే "డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ" అని కొనియడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, స్వామికుమార్, చిలుముల రమేష్ బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, రాచర్ల రాజేశం, కళ్యాణ అనిల్ రజనీకాంత్, రామనుజం, సావన్ పెల్లి అనిల్, నాయిని నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**పినపాక,, జులై 06(తెలంగాణ పత్రిక) :** మణుగూరు మండల పరిధిలో ని చిక్కుడుగుంట గ్రామానికి చెందిన గుండారపు రాంబాబు, మీనాక్షి దంపతుల కుమారుడు నరసింహ వయసు 3 సంవత్సరాలు గుండెకు రంధ్రం పడి అనారోగ్యంతో బాధపడుతూన్న బాబు కి ఇప్పటికే చాలా ఖర్చు పెట్టి హాస్పిటల్ కి తిప్పుతున్నారు బాబు కి ఆపరేషన్ చేయాలి అని చెప్పారు నిరుపేద కుటుంబం చెందిన వాళ్ళు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన "జనం కోసం మనం" స్వచ్ఛంద సంస్థ 15 వేల రూపాయలను సహాయంగా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బండారు సురేష్, తంతరపల్లి శోభన్, కొండేరు మహేందర్, గుంటక శ్రీనివాసరెడ్డి పాల్గున్నారు

# మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

■ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

■ కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించిన మహేశ్వరి కాలనీవాసులు



**హయత్ నగర్ జులై 06 ( తెలంగాణ పత్రిక):-** హయత్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరి కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గత నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ లో ఉన్నటువంటి అన్ని కాలనీలో భూగర్భ డ్రైనేజ్,సీసీ రోడ్ నిర్మాణం,మంచి నిట్టి పైప్ లైన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మహేశ్వరి కాలనీలో కూడా దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేయడం జరిగిందని,వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజ్,మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన చోట్ల పటిష్టమైన ప్రణాళికతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని మహేశ్వరి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు తెలపడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరి కాలనీ అధ్యక్షులు పాండవ్ రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శంకర్ గౌడ్, చం ద్ర బాబు,శ్రీధర్ రెడ్డి,నర్సిం హులు, మల్లారెడ్డి, రామచంద్ర రెడ్డి,నరేందర్ రెడ్డి కాలనీవాసులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**సంగారెడ్డి జూలై 6(తెలంగాణ పత్రిక) :**న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యంసంగారెడ్డి సిఐటియు ఆధ్వర్యంలో పనిగంటలు 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడానికి నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ముందు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జీవో నెంబర్ 282 ను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు చేస్తున్నటువంటి పై దినాలకి సరిగా పైసలు ఇవ్వని ప్రభుత్వాలు మరి రెండు గంటలు పెంచి ఆ రెండు గంటలకు కూడా పని పైసలు ఇవ్వకుండా ఫ్రీగా చేయించుకుని లేనిపోని జీవోలను తేవడం దురదృష్టమని ఎవరు ఏమి చేసినా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎనిమిది గంటలు మంచిగా పని చేసుకుని 25 వేలకు తగ్గకుండా ప్రతి కంపెనీలో ప్రతి కార్మికునికి ఇవ్వాలని ఇలాంటి ఆలోచనలు మానుకొని లేనిపోని జీవోలు తీసుకురావడం కార్మికులతో ఆడుకోవడం అని ఆయన మండిపడ్డారు.

ఇలాంటి తప్పుడు జీవోలు తెచ్చి కార్మికుల జీవితాలను నాశనం చేయొద్దని ఇలాంటి దురాలోచనను మానుకొని వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రతీక టిజి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి



**సంగారెడ్డి జూలై సిక్స్ (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డిలో పీర్ల పండుగ మత సామరస్యానికిప్రతికగా నిలుస్తాయని టీజీఐసి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో శనివారం సాయంత్రం అసిర్ కానాలను సందర్శించి పీర్లకు నిర్మలా జగ్గారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని ఐదు ఆసీర్ కానాలకు అవసరాల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు నిర్వాహకులు నిర్మల జగ్గారెడ్డిని శాలువతో సన్మానించారు. ఆమె మాట్లాడుతూ పీర్ల పండుగ కులమత సామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తాయని అందరూ కలిసి చేసుకునే ఈ యొక్క పండుగ చుట్టూ గ్రామాల్లో కూడా కులమతాలకు అతీతంగా దప్పు చప్పుళ్ల మధ్య మత సారస్యంతో చేసుకుంటారని ఆమె తెలిపారు. ఈ యొక్క పండుగను ప్రత్యేక పూజలు చేసి అందరూ కుల మతాలకు అతీతంగా నిర్వహించి వేడుకల్లో పాల్గొని అసైదుల ఆరతి అంటూ పాటలు పాడుతూ ఆనందంగా గడుపుతారని ఆమె తెలిపారు.

# మల్లాపూర్ లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



**మల్లాపూర్ జూలై 6 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఆదివారం రోజున ఘనంగా తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ లో శ్రీ కనకసోమేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాల్గొండ గ్రామం ఒడ్డున గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయం వేంపల్లి వెంకటరావుపేట్ రామలింగేశ్వర ఆలయం పురాతన ఆలయాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు ముందుగా గోదావరి గోదావరి స్నానం ఆచరించి స్వామివారికి చతుర్మాస వ్రతం ఆరంభించడం జరిగింది అనంతరం వాల్గొండ మాస జ్యోతిని వెలిగించి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని చిలువేరి లక్ష్మి ప్రారంభించారు. అలాగే శివ కేశవులకు ప్రీతిపారకంగా పూజా కార్యక్రమాలు అభిషేకాలు శివముష్టి అభిషేకం హెూమములు నిర్వహించారు. పురోహితులు బల్లెపెల్లి ప్రభాకర్ శర్మ రమేష్ బొమ్మని రాజశేఖర్ శాస్త్రి సతీషు చిలువేరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

■ ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి




**మంచాల జులై 06( తెలంగాణ పత్రిక):-** యువత స్వయం కృషితో ఎదగాలి అని టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం మంచాల మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్,బిర్యాని సెంటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు.పరిశుభ్రత పాటించి నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి,సదానందం,ప్రదీప్ రెడ్డి,మూర్తి,ఐలేష్ యాదవ్,మహేష్ గౌడ్,శ్రీనివాస్,బాలరాజ్,ధనరాజ్,చరణ్,భరత్,మధు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 6 (తెలంగాణ పత్రిక) :**జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు బొడికే సాయన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను నాయకులు కొనియాడారు. ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించిన వారిలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ మొదటి వారన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మెండే శ్రీధర్,చిన్నారావ్ ,రవిందర్ రావ్, సంటెన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్ ,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్,మండల ప్రదాన కార్యదర్శులు ఒడ్నాల మురళీ, కొందాపురం రాజశేఖర్,ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్,సంజీవ్ రెడ్డి,కార్యదర్శులు తేలువిలాస్, సరస్వతి,జాదవ్ సునీల్, నాయకులు సాయెందర్,భూమేష్,మేకల రమేష్,వెంకట్ రెడ్డి,మహేష్ గౌడ్,నల్ల సురేష్,సుధీర్ రెడ్డి ,భూమేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న గుడిలో తొలి ఏకాదశి



**వేములవాడ జులై 06 తెలంగాణ దినపత్రిక :**ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాజన్న గుడిలో సాధారణ భక్తుల రద్దీ కన్పిస్తోంది. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించారు. తర్వాత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. అందరినీ చల్లగా చూడు రాజన్న స్వామి అంటూ భక్తజనం వేడుకున్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా కొడిమ్యాల వెంకటేశ్వర గుడిలో పూజలు



**కొడిమ్యాల జూలై 07.తెలంగాణ పత్రిక :**కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదమంత్రాలతో బ్రహ్మాండంగా ఆదివారం శయన తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహి ంచారు. భక్తులు వందల సంఖ్యలో హాజరై పూలతో పుష్పార్చన పంచామృతాభిషేకం జరుగుతుండగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకుని అర్చనలు,హారతి, తీసుకొని.తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.భక్తులకు ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు శ్రీ మహావిష్ణువు పాలసముద్రంపై యోగనిద్రలోకి వెళ్లే సందర్భంగా ఈ రోజును శయన ఏకాదశిగా పరిగణిస్తారు.మహావిష్ణువు ఈ నాడు నిద్రలోకి వెళ్లి,నాలుగు నెలల తరువాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడు.ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చ కులు నాగరాజు రమేష్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఘనంగా మొహరం పండుగ వేడుకలు




**శివంపేట/తెలంగాణ పత్రిక 06 :**శివంపేట మండల కేంద్రమైన శివంపేటలో మొహరం పీర్ల పండుగ సందర్భంగా శివంపేట్ లో ఘనంగా మొహరం పండుగ వేడుకలను నిర్వహించారు గూడూరు శివంపేట గ్రామాల్లోనూ గ్రామాల్లోనూ ఊరేగించారు. కులమతాలకతీతంగా హిందూ ముస్లిం మహిళలు మొహరం పండుగ సందర్భంగా పీర్లకు దటీలు కూడకలు ఊదు బెల్లం సమర్పించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. అలాగ చుట్టూ అలా అలా చుట్టూ అలా ఈ బలై ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. 9వ రోజు సందర్భంగా మండల వ్యాప్తంగా మొహరం పీర్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తెలంగాణ సాంస్కృతికి సంబంధించిన జానపద గేయాలు పాడుతూ ఆడుతూ హిందూ ముస్లిం అనే భేదం లేకుండా కుల మతాలకతీతంగా మొహరం పీర్ల పండుగ వేడుకలను నిర్వహించారు. 10వ రోజు ఆదివారం సాయంత్రం ఘనంగా మొహరం పీర్ల పండుగ వేడుకలు ముగిస్తాయని స్థానిక పెద్ద చెరువులో సాయంత్రం పీర్ల నిమజ్జనం షేక్ అబ్దుల్ అజీజ్. హమీతు. గోరేమియా. ఎండి పాషా. ఎండి మోయిన్. షేక్ సల్మాన్. ఎండి ఖదీర్. సద్దాం షబ్బీర్ షైక్ కరీం అన్సర్ అలీ సమీర్ గుడు సాబ్. ఆ గ్రామాల్లో కూడా మొహరం పండుగ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

## బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

### బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి



**నర్సంపేట జులై 06 తెలంగాణ పత్రిక :**భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొని సంస్థాగత నిర్మాణంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న బూత్ కమిటీలను ఏర్పాటు చేసి,త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలనీ బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు

## తొలిఏకాదశి పర్వదినాన వైష్ణవ ఆలయాల్లో అభిషేకం లక్ష పుష్పార్చన ఘనంగా



**నర్సంపేట జులై 06 తెలంగాణ పత్రిక :**నర్సంపేటలో ఆదివారం రోజున తొలి ఏకాదశి శయన ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం రోజున నర్సంపేట లోని పలు వైష్ణవ ఆలయాల్లో ఘనంగా పూజాధికాలు జరిగాయి శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానములో మూల విరాట్ కు పంచామృత అభిషేక మహోత్సవము ముడుంబై రామానూజా చార్య, ద్వారకాపేట లోని ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామివార్లకు పంచామృత అభిషేకం లక్ష పుష్పార్చన ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య, కొమ్మాల శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చనలు అర్చకులు చక్రవర్థుల రామాచార్య, వంశీ, ఫణి ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర రావు, గుంటూరు పల్లె శ్రీరామాలయంలో అర్చకులు రంగనాధ స్వామి పంచామృత అభిషేకం పూర్తి చేసి భక్తుల మధ్య పూజాదికలు ఘనంగా నిర్వహించారు, ఇట్టి కార్యక్రమం లో నర్సంపేట నుండి సమస్త వికాస తరంగిణి శాఖలు బృందలుగా ఏర్పడి పలు ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు ఈ పర్వదిన వేడుకల్లో ఆలయ కమిటీ పెద్దల బృందం భక్తులు దాతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## తొలి ఏకాదశి సందర్బంగా ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు




**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 06 (తెలంగాణ పత్రిక):** ఆషాడ మాసం తొలి ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని ఆలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో కిటకిటలాడాయి. బాగాపూర్ శివారులో గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామికి ఆలయ అర్చకులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం చేసి, సహస్ర తులసి దళాల చేత అర్చన గావించి, అష్టోత్తర పూజ అనంతరం మహా హారతి నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చకులు నరసింహస్వామి ఏకాదశి యొక్క ప్రత్యేకతను ఇలా వివరించారు.. ఈ తొలి ఏకాదశితో హిందువుల పండుగలన్నీ మొదలవుతాయని ఈ 24 ఏకాదశులలో మొదటిది ఆషాడ శుద్ధ ఏకాదశి కావున ఈ ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. ప్రతి నెలలో రెండు ఏకాదశిలు వస్తాయని సంవత్సరంలో 24 ఏకాదశిలు వస్తాయని తెలియజేశాడు. దేవతలకు సంవత్సరానికి ఒక రోజు అని ఉత్తరయానం అనగా దేవతలకు ఉదయమని, దక్షిణ యానం అనగా దేవతలకు రాత్రి అని ఈ తొలి ఏకాదశి నుంచి దేవతలకు రాత్రి సమయం మొదలవుతుందని ఈరోజు నుండి శ్రీమహావిష్ణువు
4 నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్లి నిద్రిస్తాడని ఈ తొలి ఏకాదశి రోజు స్వామివారు పాలకడలిపైన శేషతల్పం పైన యోగ నిద్ర లోకి ఉపక్రమిస్తాడు. కావున ఈరోజుని శయ్యనా ఏకాదశి అని కూడా అంటారని భక్తులకు తెలి యజేసారు. బాగాపూర్, రాజురా,మన్మద్, ఎడ్డూర్,పొట్పెల్లి, లోకేశ్వరం, పిప్రీ గ్రామస్తులు ఆల యానికి వచ్చి లక్ష్మీనారాయణ స్వామిని దర్శించి తమ తమ మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా వార్తపై దిగొచ్చిన ఆర్టీసీ

- ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు 50 ఉన్న టికెట్ ను తగ్గిస్తూ 40 చేసిన వైనం ప్రయాణికులకు తగ్గిన భారం
- ప్రశ్నించిన సోషల్ మీడియా నాయకుడు మజర్ కి అభినందనలు తెలిసిన ప్రయాణికులు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జులై 06 :-** ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ఆర్టీసీ ఏకంగా రూ. 20 పెంచి ప్రయాణికుల వద్ద రూ. 50 వసూలు చేయడాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ ఖండిస్తూ ఈనెల 3వ తేదీ గురువారం మీడియా ముందు మహాలక్ష్మి టికెట్ మగవారి దగ్గర వసూలు అనే శీర్షికతో ప్రశ్నించగా అనేక మంది ప్రయాణికులు ప్రశ్నించడాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మీడియా నాయకులు మజర్ చేసిన ప్రకటనకు దిగొచ్చిన ఆర్టీసీ నేడు 50 ఉన్న టికెట్లను రూ. 10 తగ్గించి 40 కి చేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం ఎల్లప్పుడూ ప్రశ్నిస్తామని ప్రజలను ఇబ్బందులు పెడితే సహించమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసేంత వరకు వదిలిపెట్టబోమని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇష్టం వచ్చిన రీతిలో చార్జీలు పెంచడం అమయకులపై భారాన్ని మోపడం మానుకోవలన్నారు.

# కేంద్రం నుంచి ఏకాణా తేలేని మీరు మాకు లేఖలు రాయడం విడ్డూరం

- మోడి సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేంది రామచందర్ రావు
- బీజేపీ చీఫ్ లేఖపై బహిరంగ లేఖ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**హుస్నాబాద్, జులై 06 (తెలంగాణ పత్రిక) :**11 ఏండ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ ప్రజలను అడుగడునా వంచించింది. గత మూడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను విస్మరించి ప్రజల ఆశలపై నీల్లు చల్లారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ఆవిష్కరించడం, తప్ప మీరు చేసిందేమి లేదని. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటి..ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామయణమంత, వింటే భారతమంత. అలాంటిది మీరు సీఎం కు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తుందని. ఒక వేళు ఇతరుల వైపు చూపితే..నాలుగు వేళ్లు మీ పైపే చూపుతాయన్న సంగతిని మరిచిన మీకు మీ హామీల ఉల్లంఘనను గుర్తు చేస్తున్నామని,60 ఏండ్లు దాటిన సన్న చిన్నకారు రైతులకు నెలకు పించన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల ప్రణాళికలో పేజీ నెం. 13 లో ప్రామిస్ చేశారు? అమలు చేశారా? ఎంత మంది రైతన్నలకు పించన్లు ఇచ్చారు?పంట పెట్టుబడి సహాయం కోసం రైతులకు ఏడాది ఇచ్చే రూ.6 వేల కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామని ప్రగల్బాలు పలికారు? రెచిన పాపన పోయారా? తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు బలిదానం తీసుకుంటే తెలంగాణ ఇవ్వడాన్ని పార్లమెంట్ లో ప్రధాన మంత్రి మోడీ తప్పు పట్టడం పై మీ స్టాండ్ ఏంటి..? దానిని తప్పు అంటారా..? సమర్థిస్తారా..? అని ప్రశ్నించారు.
తెలంగాణకు 11 సంవత్సరాల్లో ఏం చేశారు..? తెలంగాణ కు ఒక్క రూపాయి రాకపోతే మీరు కానీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేశారని,కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి చేస్తామని పదేండ్ల కింద ప్రామిస్ చేశారు? ఇప్పటికే 10 లక్షల ఉద్యోగ ఖాలీలు అట్లనే ఉండటం వాస్తవం కాదా?పదకొండేండ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వని దుస్థితి మీది కాదా? పైగా దేశంలో ఒక కోటి 31 లక్షల మందికి రేషన్ బియ్యం ఎగ్గోట్టిన పాపం మీది కాదా? అని బిజెపి నాయకులపై ధ్వజమెత్తారు.లీటర్ పెట్రోల్ ధరను రూ.70 నుంచి రూ. 110 కి పెంచింది మీరు కాదా? లీటర్ డిజిల్ రూ. 50 నుంచి రూ. 100 కి పెంచిది మీరు కాదా? గ్యాస్ బండ ధరను రూ.400 నుంచి రూ.1100 చేసింది మీరు కాదా?2014 ఎన్నికల ప్రచారంలో ధరల పెరుగుదలపై మొసలి కన్నీరు కార్చిన మీరు అధికారంలో కి వచ్చి ధరలను అమాంతం ఎందుకు పెంచారో తెలపాలని ఆయన అన్నారు.
పీఎం ఫసల్ బీమా పథకంలో కేంద్ర వాటా తగ్గించి రైతులకు భారంగా మార్చింది మీరు కాదా?తప్పుడు జీఎస్టీ, తప్పుడు ఆర్థిక విధానాలతో రాష్ట్రలకు నష్టం చేస్తున్నది మీరు కాదా? రూ. 130 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రతి ఏటా వడ్డీలకే రూ. 12 లక్షల కోట్లు చెల్లిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుంది మీరు కాదా?విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు, రాజకీయ నియంత్రుత్వం, ఆర్థిక వ్యవస్థలో కార్పోరేట్ల పెత్తనం, మత ఆదిపత్యం, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, అధికార కర్కషత్వం తప్ప మోడి హాయంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డయా? మీ తీరు వల్ల తెలంగాణ రెండు రకాలుగా నష్టపోతుంది. ఒక వైపు మీ విధానాల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోతుంటే..విభజన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను దగా చేస్తున్నది మీరు కాదా?పాలమూరు – రంగా రెడ్డి ఎత్తిపోతల కి జాతీయ హోదా ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తుంది మీరు కాదా?పోలవరం ముంపు తో సంబంధం లేని అయిదు పంచాయతీలను ఏపీ లో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కదా?ఇలా అడుగడునా తెలంగాణ ప్రజలను వంచించి..వట్టి లేఖలు రాస్తే ప్రయోజనం లేదు. చేతనైతే మోడికి లేఖ రాసి..ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చండి. అంతే గాని ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం అప్పుడే అన్ని చేసేయాలని మీరు లేఖలు రాయడం మీ గుడ్డి ద్వేషానికి అద్దం పడుతోందని తీవ్రస్థాయిలో మంత్రి బిజెపిని విమర్శించారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం




**హుస్నాబాద్, జులై 06 (తెలంగాణ పత్రిక) :**గొప్ప జాతీయవాది, రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన చూపిన బాటలో యువత నడవాలని , ఆ మహానేత ఆశయ సాధనలో భారత్ వైభవంగా విరాజిల్లుతుందనిహుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు అన్నారుఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, వారి చిత్రానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నాగులమ్మ గుడి వద్ద, పాఠశాల వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ కాశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక జెండా, ప్రధానమంత్రి ఉండటాన్ని తీవ్రంగా నిరసించాడు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమని పేర్కొన్నాడు. తమ దేశంలో నివసించడానికి ఒక రాష్ట్రంలో అర్హత లేకపోవడానికి, గుర్తింపు చూపవలసి రావడం తదితర కారణాల వల్ల 1953లో కాశ్మీర్ వెళ్ళి నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించి సరిహద్దు వద్ద మే 11 న అరెస్టు అయ్యాడని, 370 ఆర్టికల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారని,జీవిత కాలం జాతీయ ఐక్యతకు, హిందూ మతాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేయడానికి అనేక రకాలుగా కృషి చేసాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ ,పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, పోలోజు రవీందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఉపాధ్యక్షులు కాంసాని లక్ష్మణ్, బొప్పిశెట్టి సాయికుమార్, బూత్ అధ్యక్షులు బుర్ర రాజు, బొనగిరి రాజేష్, బీజేపీ నాయకులు ఒగ్గోజు రాంనారాయణ, అబ్బిడి లింగారెడ్డి, బీసా శ్రీకాంత్, సిరికొండ రమేష్, దాసారి బాలకృష్ణ, చీకట్ల మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం సిగాచీతో సహా అన్ని పారిశ్రామిక ప్రమాదాలపై విచారణ జరపాలి

- ప్రజావ్యతిరేక అభివృద్ధి నమూనాను ఎదిరించాలి

**వరంగల్ జిల్లా జులై 06 తెలంగాణ పత్రిక :**తెలంగాణ రాష్ట్రం , సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి ఫార్మా కంపెనీ లో 30, జూన్, 2025 తేదీన రియాక్టర్ పేలి పోయింది. అక్కడ పనిచేస్తోన్న కార్మికులు, ఉద్యోగులు,మేనేజర్లు మృతి చెందారు. టీవీలలో, మరుసటిరోజు వార్తలలో 19 మంది ప్రమాదపు తక్షణమే మరణించారని, 40 మంది గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ,రోజు రోజుకూ మరణాల సంఖ్య, గాయపడ్డవారి సంఖ్య పెరుగుతూనే వుంది. ప్రమాద సమయంలో ఎంతమంది పనిచేస్తున్నారనే సంఖ్య ఖచ్చితంగా తేలక గందరగోళం నెలకొంది. యాజమాన్యం 60 మంది అని చెబుతుంటే, ప్రభుత్వం 143 మంది అంటోంది. ఇప్పటివరకు 39 మరణాలను ప్రకటించారు. కంపెనీ దగ్గర ప్రాథమిక వైద్య సౌకర్యం, అంబులెన్సు లేకపోవడంతో గాయపడ్డ కార్మికులను బస్సుల్లో సమీపంలోని ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో కార్మికుల మృతదేహాలు మాంసఖండాలుగా ఎగిరిపడి పోవడంతో, వాళ్ళను గుర్తించడానికి డి ఎన్ ఏ టెస్ట్ నిర్వహించాల్సి వస్తోంది. పదుల సంఖ్యలో కార్మికులు కనిపించకుండా పోయారని ఆధార్ కార్డులు, వారి ఫోటోలు పట్టుకుని బంధువులు రోదిస్తూ అన్ని చోట్లా తిరుగుతున్న దృశ్యాలు మీడియాలో కనిపించాయి. మరణించిన,గాయపడిన వారంతా తెలంగాణ తోపాటు బీహార్,ఒరిస్సా , బెంగాల్,ఆంధ్రప్రదేశ్ ,కర్నాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచి పొట్టచేతపట్టుకుని వచ్చిన వలస కూలీలే. యాజమాన్యం లోపల ఉన్న కార్మికుల సంఖ్యను కావాలనే దాచిపెడుతున్నది. కానీ క్లోక్ రూములో అదనంగా ఉన్న సెల్ ఫోన్లు అసలు నిజం చెపుతున్నాయి. గతంలో జరిగిన పారిశ్రామిక ప్రమాదాలలో
ఉద్యోగులు మరణించినా తెలంగాణ రాష్ట్రంలో ఇదే పెద్ద సంఘటన. దేశం అభివృద్ధి చెందాలంటే పెట్టుబడిదారులు అభివృద్ధి చెందడానికి అన్ని వెసులుబాట్లు కల్పించాలనే నినాదాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకుని చాలాకాలం అయింది. అందులోనూ భారతీయ జనతా పార్టీ ' సంపద సృష్టికర్తలు పెట్టుబడిదారులు' అని తేల్చిపడేసింది. ఇటువంటి భావజాలం, విధానాలు కలిగిన రాజకీయ పార్టీలకు అంబానీ, అదానీ వంటి బడా పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు పెట్టుబడి పెడుతూ వాళ్ళను అధికారంలోకి తెస్తున్నారు. దాని ఫలితంగా ప్రభుత్వం తెచ్చే చట్టాలు పూర్తిగా పెట్టుబడిదారులకు అనుకూలంగా , వాళ్ళు అపరిమితంగా లాభాలు దండుకునేలా వున్నాయి. ఉదాహరణకు 2017 వ సంవత్సరంలో తెలంగాణాలో అధికారంలో వున్న అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన జి ఓ కు ఇప్పుడు పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడుకు సంబంధం ఉందని మనం గమనించ వచ్చు.
ఈ జి ఓ నం.9/2017 ద్వారా యజమానులకు ఇష్టమొచ్చినట్టుగా కంపెనీలు నడుపుకునే ఎన్నో వెసులుబాట్లు కల్పించింది. ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ తనిఖీలనుండి పలు మినహాయింపులిచ్చింది.కార్మికుల సంఖ్య ఆధారంగా పరిశ్రమలను విభజించి, తనిఖీల విధానాన్ని నిర్ణయించింది. 30 మంది లోపు కార్మికులున్నచో ' లో రిస్క్' గా గుర్తించి 5 సంవత్సరాలకోసారి తనిఖీ చేయాలి. 31 నుండి 100 వరకు పనిచేస్తుంటే ' మిడిల్ రిస్క్' గా గుర్తించి, 3 సంవత్సరాలకోసారి తనిఖీ చేయాలి. 101 పైన కార్మికులున్న కంపెనీలను ' హై రిస్క్' గా గుర్తించి 2 సంవత్సరాలకోసారి తనిఖీ చేయాలని నిర్దేశించింది. కొత్త కంపెనీలకు తనిఖీలు లేవు.ఆన్ లైన్ తనిఖీలు, సెల్ఫ్ సర్టిఫికేషన్ లు అమలులోకి వచ్చాయి. గతంలో ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్, కార్మిక శాఖ, పర్యావరణ శాఖలు 3 నెలలకోసారి ఆకస్మిక తనిఖీలు చేసే అధికారం ఉండేది. కార్మికుల సంక్షేమం అమలవుతోందా, యంత్రాల పనితీరు భద్రత ప్రమాణాలకు లోబడి ఉన్నాయా, గాలి, వెలుతురు ,
పని ప్రదేశాల పరిస్థితిని పరిశీలించేవారు. ఆయా విభాగాలనుండి పరిశ్రమలు తప్పనిసరిగా క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉండేది. వాటి పనితీరు గురించి ఎన్ని ఆరోపణలు, ఆక్షేపణలు ఉన్నా, ప్రభుత్వం నుండి పరిశ్రమల మీద నిఘా వేసే ఒక వ్యవస్థ ఉండేది. "ఈజ్ అఫ్ డూయింగ్ బిసినెస్" పేరిట ఈ ప్రభుత్వ విభాగాల తనిఖీలను ఎత్తేసారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పెట్టుబడిదారులు ఇష్టారాజ్యంగా తక్కువ జీతాలకు అసంఘటిత కార్మికులను నియమించుకుంటూ వాళ్ళ ప్రాణాలను బలిపెడుతూ అపరిమిత లాభాలు సంపా దిస్తున్నారు. సామ్రాజ్యవాద దేశాలు, తమ భూభాగాలనుండి బయటకు పంపుతున్న ప్రాణాంతక,రసాయ నిక,విషపూరిత పరిశ్రమలను మనదేశంలో ఏర్పాటు చేయడం దేశం కోసం కాదు. వారి లాభాల గ్యారంటీ కోసం. సిగాచీ పరిశ్రమలో పేలుడుకు కారణమైన రియాక్టర్ కాలం చెల్లిందని, దానిపై పనిచేసే కార్మికులకు తగిన వృత్తి నైపుణ్యం లేదని వార్తలు వస్తున్నాయి. అయితే అటువంటి కార్మికులే ఎందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పరిశ్రమల ఉత్పత్తి కోసం రాత్రింబవళ్లు చాకిరీ చేయాల్సి వస్తోంది!?.సిగాచి పరిశ్రమలో కార్మికుల ప్రాణాలు పోయి వాళ్ళ కుటుంబ సభ్యులు తల్లడిల్లుతుంటే ఆ కంపెనీ యాజమాన్యం స్టాక్ మార్కెట్ లో తన కంపెనీ షేర్లు పడిపోతున్నందుకు ఆందోళన చెందుతోంది. ఇప్పటికే వున్న శ్రమ దోపిడీ, అభద్రతా చాలదన్నట్టు, యాజమాన్యాలకు వంతపాడుతూ కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక లేబర్ కోడ్ లను అమలులోకి తెస్తోంది. ఇప్పటివరకు కంటితుడుపుగా వున్న కార్మిక చట్టాల రక్షణకూడా కోల్పోయి కార్మికులు యాజమాన్యాల దురాశకు, దారుణ శ్రమ దోపిడీకి మరింత గురవుతారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు,
పాలక పార్టీలు పూర్తిగా పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసమే పనిచేస్తున్నాయని గమనించాలి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారినందరిని 'అభివృద్ధి నిరోధకులని' ముద్రవేసి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వాలు అమలుచేస్తోన్న అభివృద్ధి నమూనా పూర్తిగా పెట్టుబడిదారులకు,
భూస్వామ్య శక్తులకు, సామ్రాజ్యవాదులకు అనుకూలమైనది, ప్రజావ్యతిరేకమైనదని ప్రజలందరూ గుర్తించాలి.
పారిశ్రామిక ప్రమాదాలన్నీ నేరపూరిత నిర్లక్ష్యంలో భాగంగా జరిగేవే. పరిశ్రమలకు చేయాల్సిన మరమ్మత్తులకు సొంత డబ్బును ఖర్చుచేయాల్సి వస్తుందనే కావాలనే నిర్లక్ష్యం వహిస్తున్నారు. కార్మికుల ప్రాణాలకు
తమ కంపెనీలకున్న ఇన్సూరెన్స్ తో ఖరీదు కట్టవచ్చనే ధనిక వాదపు దురహంకార పథక రచనలో భాగంగా జరిగేవే ఈ ప్రమాదాలన్నీ. అటువంటి ప్రజావ్యతిరేక అభివృద్ధి నమూనాను ఎదిరించడమే నిజమైన దేశభక్తియుత కార్యాచారణగా గుర్తించి ఉద్యమించాలి. ఏఐఎఫ్టీయూ న్యూ ఏ ఐ కె ఎం కె ఎస్

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నేత బాబు జగ్జీవన్ రాం



**హుస్నాబాద్, జులై 06 (తెలంగాణ పత్రిక) :**అన్నగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత దళిత వర్గాల ఆశా బాంధవుడు బాబు జగ్జీవన్ రామని హుస్నాబాద్ నియోజకవర్గ వీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్రెడ్డి అన్నారు ఆదివారంహుస్నాబాద్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
భారతదేశ స్వాతంత్ర్య పోరాట యోధుడిగా,సమ సమాజ స్థాపనకు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అని,దేశ తొలి దళిత ఉప ప్రధానిగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప పార్లమెంటేరియన్ గా ఎనలేని ఖ్యాతిని సంపాదించుకున్న మహా నాయకుడు, అసలు ఈ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన అతన్ని కొన్ని అగ్రవర్ణ శక్తులు అడ్డుకొన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బాబు జగ్జీవన్ రాం ఆశయ సాధనకోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఐలేని మల్లికార్జున్ రెడ్డి, ఎడబాయిన తిరుపతి రెడ్డి, కన్నోజు రామకృష్ణ, వాల నవీన్, బత్తుల జగ్జీవన్, అఫ్రోజ్, మేకల వికాస్, రాజు నాయక్, వెంకటస్వామి, రాజేందర్, తిరుపతి నాయక్, అరవింద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక



# సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం

- విశ్వగురువు భారత్ ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం
- శ్రీ గురుపూజ ఉత్సవాలలో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన





**రాయికల్ జూలై 6(తెలంగాణ ప్రతిక):** సనాతన ధర్మంలో గురువుకు మహోన్నత స్థానం ఉన్నదని రాయికల్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరీనగర్ విభాగ్ సహకార్యవాహ్ రంగస్వామి జీ, రామాజీపేట్, భూపతిపూర్ లో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ వేముల రాంరెడ్డి జీ, మహితాపూర్ లో జిల్లా సహకార్యవాహ్ సాయి మధుకర్ జీ, చెర్లకొండాపూర్, మూటపెల్లి లో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్ లు ఉద్ఘాటించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గురుపూజ ఉత్సవాలలో వారు మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడము ఆర్.ఎస్.ఎస్ లక్ష్యమని, నిత్య శాఖల ద్వారా సంఘం జాతీయ భావాలు కలిగి ఉన్నతమైన వ్యక్తుల నిర్మాణం చేస్తుందని అన్నారు. సంఘం ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, అనాదిగా వస్తున్న గురుపరంపర విశిష్టతలను తెలియజేశారు. హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సంఘం పని చేస్తుందని అన్నారు. సంఘం శతజయంతి ఉత్సవాల సందర్భంగా పంచపరివర్తన్ లో కులాలను, రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజం సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ కలిగివుండాలని, ఆదర్శవంతమైన జీవితంతో సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ఆచరింపజేయాలని, అంతర్గత దేశ ద్రోహుల ద్వారా పెను ప్రమాదం సంభవించవచ్చని, స్వయం సేవకుల, హిందూ సమాజం సంఘటిత శక్తి ద్వారా హైందవ ధర్మం నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తురగ రాజిరెడ్డి, బొమ్మ కంటి రాంగోపాల్, తిరుపతి రావు, వేణు రావు, బోడ్గం మోహన్ జీ, ఎద్దండి జితేందర్ రెడ్డి, తోపారపు రవీందర్, వీరబత్తిని శంకర్, మామిడాల లక్ష్మీనారాయణ, గన్నవరం గంగాధర్, గాజంగి అశోక్ జీ, పందిరి లక్ష్మీనర్సయ్య, కుర్ర శ్రీనివాస్, అంబల్ల శివ, సంకోజి మహేష్ బాబు, ముత్యం రెడ్డి, జక్కుల చంద్రశేఖర్, మర్యాద సత్యనారాయణ, దేవుని నారాయణ, చింత రాజేశ్, మహిపాల్ రెడ్డి, కోల శంకర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- భైంసాలో యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం
- హాజరైన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా యువతకు దిశా నిర్దేశం




**నిర్మల్ జిల్లా భైంసా జూన్ 6 (తెలంగాణ పత్రిక):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున యువత పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సూచించారు. ఇందుకోసం ఇప్పటినుంచే కార్యచరణ మొదలు పెట్టాలని ఇందులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా పేద ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజా పాలన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా యువజన కాంగ్రెస్ నాయకులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నుమాన్, భైంసా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ, సీనియర్ నాయకులు బెజ్జంకి ముత్యం రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడి కుటుంబానికి మాయని మచ్చ రమేష్ బాబు

- అధికార బలంతో నాపై అక్రమ కేసులు పెట్టాడు మా పాపం తగిలి పౌరసత్వం కోల్పోయాడు
- దొరనే దొంగ అన్న చందంగా అయన వ్యవహారం
- భారతదేశ అత్యున్నత చట్టాలను మోసగించిన చరిత్ర ఆయనది
- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఒక్క కార్యకర్తను సంపాదించుకోలేకపోయాడు
- ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలి
- వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ ఫైర్



**వేములవాడ రూరల్,06, తెలంగాణ పత్రిక :** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదంటూ ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన న్యాయపోరాటం గత కొద్ది రోజుల క్రితం ఫలించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రెవెన్యూ అధికారులు రమేశ్ బాబు ఓటుహక్కును తొలగిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేయడాన్ని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక గొప్ప భారత స్వాతంత్ర సమరయోధుడి కుటుంబంలో జన్మించి చెన్నమనేని కుటుంబానికి ఒక మాయని మచ్చగా రమేష్ బాబు చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. గతంలో తాను ప్రజల పక్షాన పోరాడితే అధికార బలంతో తప్పుడు రిజర్వేషన్ ఎస్సీ తీసుకువస్తే హైకోర్టు ద్వారా జనరల్ రిజర్వేషన్ తీసుకువచ్చి వట్టెంలా ఎంపిటిసిగా పోటీ చేసి గెలిచానని, తనకున్న అధికార బలంతో ప్రజల పక్షాన పోరాడితే అక్రమ కేసు పెట్టి 41 రోజులు జైల్లో వేశాడని ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి తనను అనేక ఇబ్బందులకు గురి చేశారని అయినా కూడా ప్రజల పక్షాన పోరాడమని, తన పాపమే పౌరసత్వ రూపంలో ఆయనను వెంటాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పౌరసత్వం ఉండి భారతదేశ అత్యున్నతమైనటువంటి చట్టాలను మోసం చేసిన ప్రొఫెసర్ గా ఆయన చరిత్ర ఎప్పుడు మర్చిపోదని వ్యాఖ్యానించారు. నీతి నిజాయితీగల చెప్పుకునే వ్యక్తి కి ఓటు హక్కు తొలగిస్తే కనీసం ఒక్క కార్యకర్త అయిన ఆయన గురించి మాట్లాడకపోవడం విడ్డూరమని, 15 ఏళ్లు వేములవాడ ఎమ్మెల్యేగా ఉండి కేవలం ఒక్కరంటే ఒక్క కార్యకర్తను కూడా తన వెంట సంపాదించుకోలేకపోయారని అన్నారు. దొరనే దొంగ అన్న చందంగా రమేష్ బాబు వ్యవహారం ఉందన్నారు. ఆయన ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారా రమేష్ బాబు పై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.

# ఇచ్చోడ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

- బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికే విగ్రహానికి కాదు ఎంపీడీఓ కార్యాలయం ముందు కుడివైపు డాక్టర్
- బాబాసాహెబ్ అంబేద్కర్ వెడమవైపు భాగంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం అందని గౌరవం
- స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత....డాక్టర్ బీఆర్అంబేద్కర్
- బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలను శ్లాఘించారు






**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 06 :-** ఆదిలాబాద్ జిల్ల ఇచ్చోడ మండల కేంద్రం లోని స్థానిక సిరికొండ బస్టాండ్ సమీపంలో బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చోడ మండల అధ్యక్షులు మచ్చ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజునా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.
ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకొని బాబు జగ్జీవన్ రామ్ యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ కమిటీ సభ్యులు నగేష్ సాయి రాం అజయ్ నందు లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**సంగారెడ్డి జూలై 6 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దోమల విజయకుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బిజెపి జిల్లా కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. దోమల విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ శాంప్రసాద్ ముఖర్జీ జన సంగ్ స్థాపించి ఒక హిందుత్వవాద రాజకీయ పార్టీని దేశంలో మొట్టమొదటిసారిగా స్థాపించి హిందువుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కాంగ్రెస్ పాలన నుంచి దేశ ప్రజలను కాపాడాలని సదుద్దేశంతో పార్టీని ప్రారంభించడం జరిగిందని ఆయన బిజెపి కార్యకర్తలకు ఆదర్శనీయుడు స్ఫూర్తి ప్రదాత ఆయన ఆలోచనలను నేటి ప్రధాని నరేంద్ర మోడీ గారు అమలు చేస్తున్నారని ఆనాటి ఒక మొక్క ఈరోజు ఒక పెద్ద వృక్షంగా భారతీయ జనతా పార్టీగా అవతరించిందని ఆయన సేవలను మర్చిపోదని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీని మర్చిపోరాదని బిజెపి అనే పార్టీ ప్రారంభించిన ఆయన చిన్నగా మొలకై పెద్ద వృక్షం లాగా మారిందని తెలిపారు. పెద్ద పార్టీ అయినటువంటి కాంగ్రెస్కు రీటుగా భారతీయ జనతా పార్టీ గా అవతరించి ఎప్పుడు మర్చిపోలేని ప్రజలకు నరేంద్ర మోడీని పరిచయం చేస్తూ బిజెపి అనే జాతీయ పార్టీ పెద్దగా ఆవిర్భవించిందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ అభ్యర్థులు కార్యకర్తలు ఉన్నారు.

# గాంధీనగర్, భూపాలపల్లిలో వైభవంగా బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు



- ముఖ్య అతిథిగా హాజరై బోనం ఎత్తుకొని, డోలు వాయించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 6 (తెలంగాణ పత్రిక):** తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం గణపురం మండలం గాంధీనగర్, భూపాలపల్లి పట్టణంలో జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు, కురుమలు శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డోలు వాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలు అని అన్నారు. ఈ బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.

## 36 అడుగుల హనుమాన్ విగ్రహ స్థాపనకు భూమి పూజ









**శేర్లింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ పత్రిక జులై 6 :** శేర్లింగంపల్లిలోని బిహెచ్ఎల్ ఓల్డ్ ఎం.ఐ.జి లోని రామాలయం టెంపుల్ తొలి ఏకాదశి సందర్భంగా, గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే టెంపుల్ లో 36 అడుగుల హనుమాన్ విగ్రహం ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు, అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి దాతలు ఎవరైనా ఉంటే కమిటీ వారి సంప్రదించి విరాళాలు అందించవలసిందిగా ఆలయ కమిటీ కోరినారు, ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు పోతురాజు సురేందర్ 51116/-రూ విరాళంగా స్వామివారికి సమర్పించారు, అలాగే ప్రసాద్
50వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ వారికి అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ భీమిరెడ్డి, టీవీ రావు, సత్య నారాయణ, వెల్డింగ్ శ్రీనివాస్,శిఖండి శ్రీనివాస్, టి శ్రీనివాస్, తదితరువి కార్యక్రమంలో పాల్గొన్నారు,

# పూర్వ విద్యార్థుల ఆర్ధిక సహాయం



**యాచారం జులై 06 (తెలంగాణ పత్రిక ):-** యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న 1998-99 పదవ తరగతి కి చెందిన పూర్వ విద్యార్థులు అశోక్ కుటుంబానికి రూ.1లక్ష,50 కిలోల బియ్యం అందజేశారు.అనంతరం అశోక్ కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అశోక్ పిల్లలు చదువుకోవడం కోసం భవిష్యత్తులో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.బాధపడొద్దు,ధైర్యంగా ఉండాలని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సరిత రంగారెడ్డి,లిక్కి నర్సింహారెడ్డి,సింగారం వెంకటయ్య,ఇబ్రహీం,స్నేహితులు శ్రీనివాస్ చారి,కొండ్రు శివ,ఎన్ నరేష్,పి శ్రీనివాస్, పురుషోత్తం,జీకే వెంకటేష్,రెడ్డి యాదగిరి,పి రమేష్,సుధాకర్,అలివేలు,సరిత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం




**తెలంగాణ పత్రిక జూలై 6 ధర్మారం :** ఈరోజు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక (963/2024) కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రేషవేణి మహేష్ వారు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ, (1901, జూలై 6) ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేశారు అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షులు సోము మరియు పర్ల లక్ష్మణ్ వినాయక యూత్ అధ్యక్షులు పొలం రాజు సుంకరి రాము యువ శక్తి యూత్ ప్రచార కార్యదర్శి నితిన్ రాకేష్ చిరు అభిషేక్ సలహాదారుడు బైరి మహేష్ తదితరులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# స్పెషల్ డ్రైవ్ చేపట్టిన మందమర్రి ఎస్సై



**మందమర్రి టౌన్ జూలై 0 6 తెలంగాణ పత్రిక :** మందమర్రి పట్టణంలో సి ఆర్ క్లబ్ ప్రాంతం సమీపంలో ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, మరియు వారి సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది, రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనంలకు సరైన పత్రములు లేని వాటికి ఫైన్ వేయడం, జరిగినది. ఎస్సై రాజశేఖర్ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, మరియు మద్యం సేవించకూడదు బండి పేపర్లు అన్ని జిరాక్స్ తీసుకొని బండ్ల లలో అ మార్చుకోవాలి డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా నడిపి గమ్యాన్ని చేరాలని ఎస్ఐ, సూచనలు ఇవ్వడం జరిగింది తన సిబ్బంది బ్లూ కోర్ట్ విశ్వనాథ్ రాజేందర్ హెడ్ కానిస్టేబుల్ మోయిన్ హెూంగార్డు శ్రావణ్. ఉన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారుల సహకరించాలి

- లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 6 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని జగదంబ తండాలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్ నాయక్ పర్యటించారు. అనంతరం నరేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అజ్మీర రాజి లావణ్యలు గత 30 సంవత్సరాలుగా గుడిసె వేసుకొని జీవిస్తున్నారని వాళ్ళ కూతుర్ల వివాహాలు కూడా అదే గుడిసె ముందు చేశారని గుర్తు చేశారు నిరుపేదలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మంజూరు చేయడంతో వారు అదే గుడిసె ముందు ముగ్గు పోస్తున్నారు కానీ దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడినట్లు అటవీ శాఖ అధికారులు గత 20 రోజుల నుండి అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని అభ్యం తరాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తాండాలన్నీ కూడా అడవులను అనుకొనే ఉన్నాయని, అలాంటి వారికి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను కట్టుకునేందుకు అధికారులు అనుమతించాలని కోరారుఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**రాయికల్ జూలై 6 (తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని ఇటిక్యాల గ్రామంలో నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం, ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, గౌరవ సలహాదారులు పిప్పోజి మహేందర్ బాబు, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి అనిల్, కాయితి సంజీవ్, జంగిలి నరేష్ ,ఎదురుగట్ల రవి, వట్టిమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**కల్లూరు జూలై 6 (తెలంగాణ పత్రిక) :** కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి మంగపతి కి ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని వారి యొక్క ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి , త్వరగా కోలుకోవాలని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని అన్నారు. అనంతరం దేవరపల్లి శ్రీను అమ్మ కంటి ఆపరేషన్ చేయించుకున్న భారతీని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వేపూరి మంజూరయ్య ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు. ఈ మధ్యకాలంలో కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న బీరవల్లి ప్రభాకర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకున్న దేవరపల్లి పరమేశ్వరరావును పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సి డి సి చైర్మన్ నరేంద్ర,ఏఎంసీ డైరెక్టర్ దేవరపల్లి నాగమణి శ్రీను,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, పోట్రు అర్జున్ రావు, కె.వి.ఆర్, మట్టా రామ కృష్ణ, హనివి రెడ్డి, ఎనుముల రాము యాదవ్, బానోత్ పంతులు,నల్లగట్ల పుల్లయ్య, మద్దినేని గోపయ్య, తాళ్ళ వెంకటేశ్వరరావు, వేము దినాకర్, పొన్నూరు వెంకటేశ్వరరావు, మట్టూరి రామారావు, తాళ్లూరి రామారావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సేన ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

- వేములవాడ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి- జింక శ్రీధర్



**వేములవాడ, జూలై ,06, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని అయిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వతంత్ర పోరాటంలో అణగారిన వర్గాల నుండి ప్రాతినిథ్యం వహిస్తూ స్వరాజ్య స్వతంత్రంలో అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తుచేశారు, అణగారిన వర్గంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ మాజీ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటి యువతకు ఆదర్శమని, ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలని వర్ధంతి సందర్భంగా కోరారు, సమ సమాజ నిర్మాణం కొరకు నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, లక్కే దినాకర్, మల్లారం హరీష్, అలువాల రాము, మల్లారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి, జులై 06 (తెలంగాణ పత్రిక) :** భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్వ ర్ధంతి సందర్బంగా ఆదివారం .రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్ రావు, ఉడతనేని అప్పారావు, సత్తుపల్లి మండల, పట్టణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బయ్యన్నగూడెంలో చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



**పెనుబల్లి, జులై 06 (తెలంగాణ పత్రిక) :** పెనుబల్లి మండలం, బయ్యన్నగూడెం గ్రామం లో ఆదివారం జరిగిన చింత వెంకటేశ్వరరావు కుమార్తె చి.ఉదయ మహాలక్ష్మి పుష్పలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు దొంతు మాధవ్, పెనుబల్లి మండలం,బయ్యన్నగూడెం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి త్యాగానికి గుర్తు పీర్ల పండుగ



**వాంకిడి జూలై 6 (తెలంగాణ పత్రిక) :** వాంకిడి గ్రామంలో హిందువులు, ముస్లిం లు తేడా లేకుండా మత సామరస్యం తో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగను నిర్వ హించిరు.డప్పు వాయిద్యాల నడుమ గ్రామం లోని ప్రతి ఇంటి గడప గడపకు పీర్లను ఊరే గించారు. అనంతరం గ్రామ ప్రజలు పీర్ల కు మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించారు. ఈసారి వర్షాలు సంవృద్ధగా కురిసి పాడి పంటలతో , సుఖ సంతోషాలతో అన్ని మతాలు కలిసి మెలిసి ఉండేటట్లు దీవించలని గ్రామస్తులు కోరుకున్నారు.మొహరం పండుగ మహమ్మద్ ప్రవక్త మనవళ్ళు అయినా హసన్ మరియు హుస్సేన్ లు కర్బల యుద్ధం లో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారని వారి యొక్క త్యాగాన్ని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం మొహరం పండుగను జరుపుకుంటారు. ఆఖరి రోజైన ఆదివారం మొహర్రం
పండుగ రోజున రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు రెండు పీర్ల బంగ్లాల ముందు యువకులు ,పెద్దలు గుండం చుట్టూ తిరుగుతూ,నిప్పుల మీద నడుస్తూ చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టు కున్నాయి.

# వేములవాడలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

- ఎన్ టి ఎఫ్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నిమ్మ శెట్టి రాజు ఆధ్వర్యంలో



**వేములవాడ, జూలై,06, తెలంగాణ పత్రిక :** ఈరోజు వేములవాడ పట్టణంలోని పెద్దమ్మ చౌరస్తాలో ఏకలవ్యుని జయంతి సందర్భంగా వేములవాడ కుర్రు సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ టి ఎఫ్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నిమ్మశెట్టి రాజు మాట్లాడుతూ. కురు జాతి ఏకలవుని వారసత్వం కొనసాగిస్తూ నాటి దాపరయుగ నుండి నేటి కలియుగం వరకు ఏకలవిని వారసత్వం కొనసాగుతూనే ఉంది కుర్రు జాతి మొత్తం ఏకలవ్యుని అడుగుజాడలో నడుస్తూ ఆయన యొక్క స్ఫూర్తిని కొనసాగిస్తున్నాం గురువు లేని శిష్యునిగా కొనసాగిన ఏకలవ్యుడు అలాగే ఈరోజు చూసుకుంటే ఎరుకల కుర్రు జాతి మొత్తం ఎలాంటి విద్యలోనైనా గురువులు చెప్పింది కాకుండా కొంచెం ముందే ఆలోచన శక్తితో విద్యను అభ్యసిస్తారు అని చరిత్ర చెబుతుంది అది మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది మనకు ఒక చరిత్ర ఉంది చరిత్రను సృష్టించినటువంటి మన కులం మన వారసత్వం మన మూల స్తంభాలు ఉన్నాయి అలాంటప్పుడు మనము దేనిలో తక్కువ కాదు కాబట్టి మన గ్రూప్ జాతి మొత్తం అన్ని రంగాల్లో రాణించాలి ప్రతి రంగంలో ముందు ఉండాలి అని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది సమాజంలో మనకు గురుజాతికి గొప్ప చరిత్ర ఉంది ఆ చరిత్రను తెలుసుకొని ముందుకు కొనసాగాలని నేటి మన కురు జాతి నీ యువకులకు ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ సందర్భంగా వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మానుపాటి పరశు రామ్, కుతాడి మల్లేశం, కూతాడి రాజేష్, సార్ల చారి, శ్రీరాములు, నవీన్, రాజేష్, దేవయ్య, బాలరాజ్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్లో ఎస్సీ, ఎస్టీ చైర్మన్ ఆకస్మికత తనిఖీ



**కామారెడ్డి, జూలై 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ కామారెడ్డి జిల్లా బిక్నూర్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు. అతను ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడు చైర్మన్ గారి వెంట యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి అంజయ్య డాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు సంతోష్ గౌడ్ సత్యం రమేష్ రత్నాకర్ విద్యార్థులు ఉన్నారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడం జరిగింది. వారి ముఖాముఖిలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నాతో విన్నవించాలని అడగగా తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు మా యూనివర్సిటీ కి ఒక ఆడిటోరియం లైబ్రరీ బిల్డింగ్ కావాలని అన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు పోటీ పరీక్షల నిమిత్తం శిక్షణ తరగతులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ రమేష్ డాక్టర్ పివి సత్యం రత్నాకర్ వినతిపత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు 33 జిల్లాలలో వెలువెంటనే నోటిఫికేషన్ రిలీజ్ చేసి రిక్రూమెంట్ చేయాలని వారు కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ గురుకులాలలో కౌన్సిలర్గా సోషల్ వర్క్ పూర్తయిన వారిని. తీసుకోవాలని అదేవిధంగా వాడనుగా మాస్టర్ సోషల్ వర్క్ వారికి అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు తదితరులు అందరు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం కమిషన్ చైర్మన్ విద్యార్థులతో భోజనం చేశాడు. మంచి నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

# 282 జీవోను వెంటనే రద్దు చేయాలి

- జిల్ ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**రెబ్బెన తెలంగాణ పత్రిక జులై 6:** పని గంటలు పెంచుతూ రాష్ట్రప్రభుత్వ కార్మిక శాఖ కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార సముదాయాల్లో పనిగంటలను ఎనిమిది గంటలనుండి 10 గంటలకు పెంచుతూ జీవో 282 తీసుకొచ్చినదని దాని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. రెబ్బెన లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆందోళనకు వెనక్కి తగ్గి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి భయపడుతున్న సందర్భంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పనిగంటలను రోజుకు10 గంటలకు పెంచడం అంటే ఈ ప్రభుత్వం కూడా బిజెపి బాటలో నడుస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు. కార్మిక సంఘాలుగా జేఏసీ ని ఏర్పాటు చేసి పోరాడుతున్న జేఏసీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సంఘం ఉండి కూడా పని గంటలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షాన పనిచేస్తున్నామని ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రగల్భాలు పలుకుతూ ఆచరణలో యాజమాన్యాలకి అనుకూలంగా చట్టాలు చేయడం సిగ్గుచేటని అన్నారు.నిన్న దొడ్డిదారిన తెచ్చిన ఈ జీవోను రద్దు చేయకుంటే రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో శంకర్, రవి, గురుప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## పని గంటలను 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జీవో కాఫీ దగ్ధం
- జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



**సదాశివపేట, జూలై 6,(తెలంగాణ పత్రిక ) :** ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జిఓ కాపీలని దగ్ధం చేశారు
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్ట్ టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని మల్లేశం డిమాండ్ చేశారు.. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మల్లేశం
కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమే ష్ గౌడ్ యాదవ రెడ్డి మల్లేశం ఎండి హాజీ దశరథ్ చౌదరి మన్నేష్, శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సోనాల మండల కేంద్రంలో దలైలామా 90వ జన్మదిన వేడుకలు

**బోథ్, జులై 06,తెలంగాణ పత్రిక :** బౌద్ధ గురువు శాంతి దూత శాంతి నోబెల్ గ్రహీత 14వ దలైలామా అయినటువంటి టెంజిన్ గాట్సో యొక్క జన్మదినం సందర్భంగా సోనాల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదినాన్ని పురస్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 13వ శతాబ్దం నుండి దలైలామాలు బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చేస్తూ శాంతి మార్గమే ప్రపంచానికి మేలు చేస్తుందని, కోరికలు దుఃఖానికి కారణమని అలాంటి కోరికల్ని త్యజించి అందరూ శాంతి మార్గంలో నడవాలని దలైలామాలు ప్రచారం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మెరుగు మహేష్, బౌద్ధ మహా సంఘం మండల అధ్యక్షులు అమృత్ రావు పాటిల్ , భీమార్మి అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ మాజీ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బత్తుల రమేష్ , మద్దెల మహేష్, ప్రభాకర్, షేక్ మొహమ్మద్, ఆసిఫ్ , ప్రధాన కార్యదర్శి సొలొమాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## కొట్టాల పోచమ్మ బోనాల జాతర పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**బోథ్, జులై 6,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రంలో ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే శ్రీ కొట్టాల పోచమ్మ బోనాల జాతర పోస్టర్లను ఆదివారం నెరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొట్టాల బోనాల జాతరకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఆహ్వానించిన కొట్టాల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు బోథ్ పట్టణ ప్రజలు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నియోజకవర్గంలో కూడా కొట్టాల పోచమ్మ బోనాల జాతర ప్రారంభించడం మంచి ఆలోచన అని అన్నారు.

## కొడిమ్యాల మండల ఎం.ఆర్.పి.ఎస్.ఉపాధ్యక్షుడిగా చిర్ర సుధాకర్ నియామకం



**కోడిమ్యాల జులై 06.తెలంగాణ పత్రిక :**ఎం ఆర్ పి ఎస్.వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, నూతన నిర్మాణంలో భాగంగా ఎం ఎస్ పి- ఎం ఆర్ పి ఎస్.జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో కొడిమ్యాల మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షునిగా నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర సుధాకర్ మాదిగ నియమిస్తూ అధికారి కంగా నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్.జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ,ఎం.ఎస్ పి.జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ,మండల అధ్యక్షులు బండారి నరేష్,మండల ప్రధాన కార్యదర్శి వరుణ్ మాదిగ,తాండ్రల భీమన్నా తదితర నాయకులు పాల్గొన్నారు.నూతనంగా నియమితుడైన చిర్ర సుధాకర్ మాట్లాడుతూ, "ఎం ఆర్ పి ఎస్.ఉద్యమ పథాన్ని కొనసాగిస్తూ మాదిగ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తాను"అని తెలిపారు.నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి సహకారాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు





**గంగాధర (తెలంగాణ పత్రిక జులై 6) :**గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఆదివారం రోజున ఘనంగా పీరిల్ల పండగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహ రం పండుగను జరుపుకుం టున్నాము. 10రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు దప్పుమోతలతో అసైదులా అసైదులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా సాదిక్ పీరీలను అమితంగా ఆరాధిస్తారన్నారు. అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. గుండంలో దొరికిన ఆ తరువాత గుండం చుట్టూ దూల ఆటలు ఆడి గ్రామాలలోకి పులి విషాద ధారణ తో గ్రామం మొత్తం తిప్పుతారు. నజీర్ తెలిపారు

## మొహర్రం సందర్భంగా పీరీలను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మారం జూలై 6(తెలంగాణ ప్రతిక):**ధర్మారం పట్టణ కేంద్రంలో మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పీరీలను దర్శించుకుని మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మొహర్రం పర్వదినం త్యాగానికి, సహనానికి,సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, రాష్ట్రంలో మతసామరస్యం,ఐక్యత బలపడేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి త్యాగానికి ప్రతీక మొహర్రం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**మంచాల జులై 06 ( తెలంగాణ పత్రిక):-**మత సామరస్యానికి త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున ఆరుట్ల గ్రామంలో జరిగిన మొహర్రం వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్,ఎన్నిదుల సురేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,పాండాల శ్రీనివాస్,ఎండి గాలేబ్,రావుల నాగరాజు,ఎండి అజీమ్,ఎండి జిలానీ,ఎండి ఇమ్రాన్,ఎండి గఫార్,ఎండి జాఫర్,ఎండి అర్షద్,కుకుడాల నరేందర్ రెడ్డి,పాండాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాములు నాయక్ ను సన్మానించిన చిరంజీవి నాయక్



**రాయికల్ జూలై 6 (తెలంగాణ ప్రతిక):**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ రాములు నాయక్ ను కలిసిన జగిత్యాల జిల్లా రాయికల్ మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన గుగులావత్ చిరంజీవి నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బంజారా నాయకులు రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వారాహి ఏజెన్సీ ఎన్ రిచ్ వాటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన - రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జులై 06 తెలంగాణ పత్రిక :** బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్ నర్సంపేట పట్టణం మహబుబాబాద్ రోడ్ కి ఏర్పాటు చేసిన నూతన వారాహి ఏజెన్సీ ఎన్ రిచ్ వాటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు శ్రీరామ్ కిరణ్ ,చిలువేరు గౌతమ్ ,కొంకిస యశ్వంత్ ,కొంకిస ముఖేష్ ,గోస్కల సందీప్ ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ ,వరంగంటి రాజ్ కుమార్ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**వెల్గటూర్ జూలై 06(తెలంగాణ పత్రిక) :** వెల్గటూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మొకేనపెల్లి సతీష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధానిగా దేశనికి ఎన్నో సేవలు అందించారు సమాజంలో అంటరానితనాన్ని, రూపుమాపడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. భారత దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేవని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎనగందుల నరేష్ మండల సోషల్ కన్వీనర్ బచ్చల వినయ్ మీడియా గ్రామశాఖ అధ్యక్షులు కుశనపెల్లి అశోక్ సీనియర్ నాయకులు గజ్జెల రాజేష్, అరెల్లి మల్లేష్, కొత్తూరు భూమన్న, మేకల లక్ష్మణ్,కుశనపెల్లి రాజేందర్,యాకుబ్, పోగుల ప్రశాంత్, కుశనపెల్లి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల ఈపీఎఫ్ పెన్షన్ 10 వేల కు పెంచాలి

- నూతన బీడీ కార్మికుల సంఘం కార్యదర్శి సత్య

**కామారెడ్డి ,జూలై 6 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**తెలంగాణ రాష్ట్రంలో గల 7 లక్షల పైగా గల బీడీ కార్మికులు బిబి కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈపీఎఫ్ పెన్షన్ను కేంద్ర ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలుగా నిర్ణయించి వెంటనే చెల్లించాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సిబ్బంది సత్యం డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ 30 40 సంవత్సరాలు పొద్దు హస్తనమానం కష్టపడ్డ బీడీ కార్మికులకు రాజీనామా చేస్తే వెయ్యి రూపాయలకు నుంచి పే న్షన్ రావడంలేదని కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని వెంటనే పదివేల పెన్షన్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు బీడీ కార్మికులు ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు బీడీలు చెబుతూ తమ జీవితాలు అన్నింటిని అందులోనే పూర్తి చేసుకొని తమ పిల్లలను చదివిస్తూ కుటుంబం పోషించుకుంటూ కుటుంబాన్ని ఎల్లదిస్తున్నారని అటువంటి కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి రూపాయల నుంచి ఇవ్వకపోవడం చాలా దారుణమని ఈ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే నెలకు పదివేలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు కలెక్టర్ తాసిల్దార్లకు ఆర్డిఓ లకు తమ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించడం జరిగి ని ఆయ ాన వివరించారు త్వరలోనే తాము ఆడియో కార్యాలయం ముందు కార్మికుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన సూచించారు సమావేశంలో ఐరన్ రాజేందర్ బాలమని తదితరులు పాల్గొన్నారు

## సేవాభావంతో ఆర్య ఆసుపత్రి లో నాణ్యమైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే టి.పద్మ రావు

- ఆర్య వైద్య సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మ రావు, జంపన ప్రతాప్




**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 06 తెలంగాణ పత్రిక :** వైద్యులు సేవాభావంతో వైద్య సేవలు నిర్వహించినపుడే వైద్య వృత్తిలో రాణించ గలుగుతారని అన్ని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ అన్నారు.న్యూ బోయిన్ పల్లి ఆరోవ వార్డ్ దుబాయ్ గేట్ వద్ద నూతనంగా ఆర్య ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ డి.విహారి శశాంక్,డాక్టర్ బి.విపంచి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి పద్మారావు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై నూతన ఆర్య ఆసుపత్రి ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇక్కడ అందేచే వైద్య సేవల నుపరిశీలించి ఆర్థోపెడిక్,గైనకాలజి లకు సంబంధించిన వైద్యంకు సంబంధించి విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విహారి శశాంక్ మాట్లాడుతూ బోయిన్ పల్లి చుట్టుపక్కల ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు ఎంతో మంది డబ్బులు లేక వైద్యం అందక అనేక అవస్థలు పడుతున్నారనే సంకల్పం తో పేదలకు ఈ సేవలు అందుబాటులకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. మా ఆర్య ఆసుపత్రి లో అల్ట్రా సౌండ్ స్కానింగ్,ఎక్సరే,రక్త మూత్ర పరీక్షలు, గర్భిణీలకు ప్రత్యక గా ఏర్పాట్ల తో అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు తో పాటు అన్నిరకాల వైద్య సేవలు ఆర్య ఆసుపత్రిలో అందిస్తున్నామని డాక్టర్ డి.విహారి శశాంక్ తెలిపారు. ఈకార్యక్రమ ంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, డాక్టర్ జగదీశ్ బాబ ు,మహిఎ ాల్, శ్రీనివాస్ ,రాజు ,బంధు మిత్రులు,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట జూలై 06 (తెలంగాణ పత్రిక) :**కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మిత్రుల సమక్షంలో కాలేజ్ రోడ్డులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుంకరి రమేష్ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, వడ్లకొండ రమేష్, పాతకాల అనిల్, బొమ్మినేని అజయ్, మునిగంటి రాకేష్, వడ్లూరి కిషోర్, మహేశ్ ప్రణయ్, పాతకాల సదానందం, ఎండి అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డులు అందుకున్న ఐటిఐ విద్యార్థులు

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్
- విద్యార్థులను అభినందించిన మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్




**మణుగూరు జులై6/ తెలంగాణ పత్రిక న్యూస్ :**మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని, స్థానిక సింగరేణిలో ఉద్యోగాలు సంపాదించి, బాధ్యతలు చేపట్టిన ఇద్దరు విద్యార్థులకు తెలంగాణ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ హైదరాబాద్ వారు శనివారం నిర్వహించిన ఎక్స్లెంట్ (ప్రతిభ) అవార్డుల ప్రధ్ధాన ఉత్సవంలో ఎక్సలెంట్ ప్రతిభ అవార్డులను అందుకున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఐటిఐ ల్లో చదువుకుని ఉన్నత ప్రభుత్వ రంగా సంస్థ ల్లో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శాలువాతో ప్రశంస పత్రాలు చేతికి అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని, ఉన్నత స్థాయిలో నిలవడం అభినందనీయమని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ నుంచి అవార్డులు పొందిన ఎలక్ట్రిషన్ విద్యార్థి ఎస్ డి సమీర్, జె. ద్వారకామై లను ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి లను అభినందించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

- టి జే ఎస్ నాయకులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి



**మణుగూరు జులై 6/ తెలంగాణ పత్రిక న్యూస్ :**పినపాక మండలంలోని అర్హులందరికీ తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, తెలంగాణ జనసమితి పినపాక మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి నేటి వరకు అర్హులైన పేదలకు రేషన్ కార్డులు లేక ఎంతోమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అర్హులైన వారు రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదనా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలోను రేషన్ కార్డుల కోసం ప్రజలు రోజు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రజలు నిత్యం ప్రదక్షిణ చేస్తున్నారని అన్నారు. నిరుపేదలు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని బత్తుల విజ్ఞప్తి చేసారు..

## కుక్కలు కోతుల బెడద నుండి రక్షించండి





**గుండాల,తెలంగాణ పత్రిక:**మండల వ్యాప్తంగా గ్రామాలల్లో ఏ వీధి తిరిగిన కుక్కలు,కోతుల బెడదలతో ప్రజలు బెంబలెత్తిపోతున్నారు. వాహనదారులకు,పాదాచారులకు కుక్కలు కోతులు వెంట పడడంతో ప్రమాదాలు జరిగిన సందర్భాలు కోకొల్లలు,ఏ చిన్న పని కోసం బయటకు వెళ్లలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసి వస్తుందని చిన్న పిల్లలు వృద్దులకు రక్షణ లేకుండా పోతుందని కుక్కల కోతుల బెడద నుండి కాపాడాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమస్యలు వచ్చినప్పుడే స్పందించే అధికారులు సమస్యలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం



**తెలంగాణ పత్రిక జూలై 6 అక్కన్నపేట :**ఈరోజు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ . భారతీయ జన సంపలిభారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ మహానేత చిత్రానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి, అనంతరం పట్టణంలోని నాగులమ్మ గుడి, పాఠశాల వద్ద మొక్కలు నాటడం జరిగింది.లిప

## ప్రసిద్ధిగాంచిన రుయ్యాడి హుస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- హుస్సేన్ హుస్సేన్ ఆశీర్వాదంతో కేసీఆర్ ఆరోగ్యం
- లని మొక్కుకున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్
- కసీఆర్ హయంలో అన్ని మతాలకు సమాన అభివృద్ధి



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 06 :-**రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన రుయ్యాడి హుస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని మొహారం పండుగ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం హుస్సేన్ హుస్సేన్ ల ఆశీర్వదాలతో బాగుండాలని కోరుకున్నారు. కేసీఆర్ మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రజలకు నమ్మకం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం



**కొడిమ్యాల జూలై 06.తెలంగాణ పత్రిక :**కొడిమ్యాల మండలంలోని కొనాపూర్ గ్రామం పరిసర గ్రామాల రైతులు, ప్రజలు విద్యుత్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, గ్రామాల ప్రజల కోరిక మేరకు 33/11 కె వి ఏ. విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరి చేయడంలో చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యపాత్ర పోషించారు. ఈ సందర్భంగా, కొనాపూర్ గ్రామ ప్రజలు మరియు రైతులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి,ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో రోజులుగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమ గ్రామాలకు సబ్‌స్టేషన్ మంజూరైనందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు, కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు తోకల శ్రవణ్,అవురగొండ విజయ్, దుమల నర్సయ్య,పులి అంజయ్య, సంతోష్ అడ్వకేట్,కలిమి తిరుపతి,దుర్గయ్య,పులి శ్రీనివాస్,గండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**కొడిమ్యాల జులై 06. (తెలంగాణ పత్రిక) :**కొడిమ్యాల మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలతో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే విద్యార్థి దశలోనే కులవివక్షతను కుల రక్కసిని ఎదుర్కోవడం జరిగిందని అనంతరం అంచలంచలుగా భారత రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర రాజకీయాలలో అనేకమార్లు మంత్రి పదవులు అనుభవించి మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకోవడం జరిగిందని ఉప ప్రధాని అవ్వడం జరిగింది అని దేశ ప్రధానమంత్రి కి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎస్సీ సామాజిక వర్గం అనే పదం అడ్డు రావడం వల్ల ప్రధానమంత్రి కాలేకపోయారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం నాయకులు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి ఎమ్మెల్యే రాక

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 6 (తెలంగాణ పత్రిక):**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం మండల కేంద్రానికి రానున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మధ్యాహ్నం లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.



## పేలుడు పదార్థాల కేసులో పిసిసి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్



**కామారెడ్డి , జులై 6 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నీ శనివారం రాత్రి 11 గంటల సమయంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో తన నివాసంలో అరెస్ట్ అయ్యారు. ఆయనను అరెస్ట్ చేసిన అనంతరం నిజామాబాద్ జైలుకు పోలీసులు తరలించారు. ఈ కేసులో చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు గడ్డం సూర్య పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. గత రెండు రోజుల క్రితం కామా రెడ్డి పట్టణంలోని కేపీఆర్ కాలనీలో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు జిలిటిన్ స్టిక్స్ మరియు ఇతర సన్నాహక సామగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికీ ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు ఈ పేలుడు పదా ర్థాలను టీపీసీసీ నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వద్ద నుంచి తెచ్చుకున్నట్టు విచారణలో వెల్లడిం చిన ట్టు సమాచారం. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ రెడ్డిని నేరుగా అరెస్ట్ చేసిన పోలీసులు, ప్రస్తు తం ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన జిల్లా రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.

## టు వీలర్ ఆటో కన్సల్టెంట్ యూనియన్ సభ్యుడు గడ్డం శ్రీనివాస్ కి ఆర్థిక సహాయం

- పదివేల రూపాయలు అందజేసిన యూనియన్ అధ్యక్షులు మరియు కార్యవర్గం



**వేములవాడ, జూలై, 06, తెలంగాణ పత్రిక :**వేములవాడ టు వీలర్ ఆటో కన్సల్టెంట్ సభ్యుడైన గడ్డం శ్రీనివాస్ కు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు యూనియన్ అధ్యక్షులు ఆడెపు మల్లేశం, యూనియన్ సభ్యులు అందరూ కలిసి పరామర్శించి. అతనికి ఆర్థిక సాయంగా 10,000 రూపాయలు అందజేశారు తొందరగా ఆయన ఆరోగ్యం బాగుపడాలని మనస్ఫూర్తిగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకోవడం జరిగినది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కన్సల్టెంట్ అధ్యక్షుడు ఆడెపు మల్లేశం మాజీ అధ్యక్షులు కోడం శ్రీనివాస్ , క్యాషియర్ గూడూరి నరేష్ ప్రధాన కార్యదర్శి కోడం కనకయ్య కార్యవర్గ సభ్యులు జిందం భగవాను, కొత్త అనిల్, భైరవ గణేష్, అల్లాడి మారుతి, బొమ్మకంటి మహేష్,తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ ఇకముందు మన యూనియన్ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే ఆర్థిక సాయం చేయడంలో కన్సల్టెంట్ యూనియన్ ఎప్పటికీ ముందు ఉంటదని తెలియజేస్తున్నా%శీ% అన్నాడు.

## ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- బోలగాని జయరాములు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు



**యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి జూలై 06 (తెలంగాణ పత్రిక) :** ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున రౌండ్టేబుల్ సమావేశం ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గారు మాట్లాడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశ కార్మికుల హక్కులను తాకట్టుపెట్టే విధంగా చట్టాలు చేస్తుందని అన్నారు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా చేయాలని చూస్తుందని కార్మికులను బ్రిటిష్ కాలం నాటి బానిస లుగా మార్చాలని చూస్తుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాల ద్వారా కార్మికులు తను పనిచేసే కంపెనీలో తమ హక్కుల సాధన కోసం సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం కూడా కష్టతరం చేయాలని చూస్తున్నారని కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేయకుండా కార్మిక శక్తిని దోపిడీ చేయడం కోసం కార్పొరేట్ శక్తులు అందరూ కుడి నరేంద్ర మోడీ ద్వారా కార్మిక వ్యతిరేక చట్టాలు చేయిస్తున్నారని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడి కార్మికుల పనిగంటలు పెంచుతున్నారని దీన్ని కార్మిక వర్గం నిశ్శబ్దంగా చూస్తున్నప్పటికీ కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు కదిలినప్పుడు ప్రపంచంలో ఎంతోమంది నియంతలు సైతం అంతమైపోయారని అన్నారు దేశంలోని కార్మికులు ఉద్యోగులు అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న హమాలీ వ్యవసాయ కార్మికులు గ్రామాలలో పనిచేస్తున్న అనేకమంది చేతి వృత్తిదారులు గీతా కార్మికులు సైతం ఈ సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించే విధంగా కలిసి తమ కార్మిక శక్తిని చాటి ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రద చేయాలని ఆయన సబ్బండ వర్గ కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోరీగాడి రమేష్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు దూపటి వెంకటేష్ ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు ఆలేటి అనిల్ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కెమిడి ఉప్పలయ్య ఐ ఎఫ్ టి యు (న్యూ) జిల్లా నాయకులు పంగ రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు రైతు సంఘం మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య పిక్క గణేష్ ప్రీమియం కంపెనీ సీఐటీయూ అధ్యక్షులు చెక్క రమేష్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వడ్డేమాన్ బాలరాజు గీత సంగం నాయకులు నల్ల మాస తులసయ్య సిఐటియు నాయకులు చెక్క పరశురాములు డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్ గొడుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాల నిల్వ కేసులో తన భర్త చంద్రశేఖర్ కు ఎలాంటి సంబంధం లేదు

- అర్ధరాత్రి 12 గంటలకు అరెస్టు చేసి జైలుకు తరలించారు
- శ్రీవారి వెంచర్ ను విబుస్ వెంచర్స్ వారికి అప్పజెప్పాము మా భర్త పేరిట ఒక్క గుంట భూమి లేదు
- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ కేసులు
- మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి ,జూలై 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**మా భర్త కామారెడ్డి వాసి టీ.పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్ట్ చేశారని కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. కామారెడ్డి లో పత్రిక సమావేశం లో మాట్లాడారు. రాజకీయ కక్ష కారణంగా తమపై ఆరోపణలు చేస్తు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. మా భర్త ఎలాంటి తప్పు చేయలేదు, కాంగ్రెస్ పార్టీ పటిష్టకు కృషి చేస్తామన్నారు. పేలుడు పదార్థాల నిల్వ కేసులో తన భర్త చంద్రశేఖర్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారన్నారు. మా కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అండగా ఉన్నారని పేర్కొన్నారు. శ్రీవారి వెంచర్ ను విబుస్ వెంచర్స్ వారికి అప్పజెప్పామన్నారు. మా భర్త కు ఆ వెంచర్ తో ప్రస్తుతం ఎలాంటి సంబంధం లేదని, ఒక్క గుంట భూమి తన భర్త పేరు మీద లేదన్నారు. మా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ కేసులు పెట్టారని, ప్రజలే త్వరలో నిర్ణయిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి గారి కోసం తీవ్రంగా కృషి చేశామని తెలిపారు. తమ కృషి ని గుర్తించి చంద్రశేఖర్ రెడ్డికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవిని కట్ట బెట్టరన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం లక్ష్యంగా పనీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కు కృషి చేస్తామన్నారు. సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి

## పని గంటలను 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన

- జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**శివంపేట/తెలంగాణ పత్రిక 06 :**ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. శివ్వంపేట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏ. మహేందర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు..

## ఇందిరా నగర్ లో ఐమాక్స్ లైట్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన బిజెపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 6 :** ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాన్యశ్రీ బాబు జగజీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు అభివృద్ధిలో భాగంగా ఇందిరానగర్ కాలనీలో ఐమాక్స్ లైట్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటూ ఆర్థికంగా విరాళాలు ఇస్తున్నామని నాకు రైతుబంధుగా వచ్చిన మూడు లక్షల రూపాయలను ఎప్పటికప్పుడు నియోజకవర్గంలో ఖర్చు పెడుతున్నానని వారు మొన్న ప్రకటించిన జూరాల బ్రిడ్జి గద్వాల్ నుండి కొత్తపల్లి ఆత్మకూరు మీదుగా తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ఉపాధ్యక్షులు దండు రవి పోలే రాజు మండల కార్యదర్శి సాయికుమార్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు తమ్ముళి




విజయ్ గోవర్ధన్ రెడ్డి తమ్ముళి వెంకటేశు బోరెల్లి రాము బాలస్వామి బాలవీరు శ్రీనివాసులు వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

## పని గంటలను 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్
- విగ్రహం దగ్గర జీవో కాఫీ దగ్ధం
- జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జులై 6 :**ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జిఓ కాపీలని దగ్ధం చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు



టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని మల్లేశం డిమాండ్ చేశారు.. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ యాదవ రెడ్డి మల్లేశం ఎండి హాజీ దశరథ్ చౌదరి మన్నేష్, శ్రీకాంత్ి%ఎటఎఱ% జిల్లా కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పశు వైద్య కేంద్రం

- పశువులు కూడా తలదించుకునేలా మనుషుల ప్రవర్తన
- అధ్వానంగా ఆసుపత్రి ప్రాంగణం
- పట్టించుకోని వైద్యులు చోద్యం చూస్తున్న అధికారులు





జమ్మికుంట జూలై 06 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట పశువుల ఆసుపత్రిని కూడా కొంతమంది మనుషులు వదలడం లేదు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా పశువుల ఆసుపత్రిని వాడుకుంటూ ఆస్పత్రి ప్రాంగణాన్ని అధ్వానంగా తయారు చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పశు వైద్య కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. రోజు రాత్రి అయితే తాగుబోతులకు అడ్డగా ఈ ఆసుపత్రి ప్రాంగణం ఉంటుంది. విశాలమైన వాతావరణం లో ప్రశాంతంగా ఉన్న ఈ ఆసుపత్రి పశువుల వైద్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేయగా మనుషుల రూపంలో కొంతమంది పశువులు ఈ అడ్డను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుకుంటున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్కు ఎదురుగా ఉన్న ఈ ఆసుపత్రిలో ప్రతిరోజు రాత్రి సమయంలో గుంపులు గుంపులుగా మనుషులు చేరి విచ్చలవిడిగా మద్యం సేవించి బీరు బాటిల్లను సైతం పగలగొట్టి ఆ ప్రాంగణాన్ని నాశనం చేస్తున్నారు. ఒకవైపు గేటు మూసి ఉన్నప్పటికీ లోపలికి మాత్రం పశువుల లాగా మనుషులు వెళ్లి ఆసుపత్రిని తాగుబోతులకు అడ్డంగా మార్చారు. ప్రతిరోజు ఉదయం ఒక పేపర్ బాయ్ తన పేపర్ను ఆసుపత్రి లోపల వేయాలంటే గేటు వేసి ఉంది లోపలికి వెళ్లే ఏమైనా అంటారేమో అని ఆ పేపర్ కు ఒక రబ్బర్ వేసి గేటు లోపల విసిరేస్తున్నారు. అలా విసిరేసిన పేపర్లు గత వారం రోజులుగా దానిని తీసిన వారు లేరు. కానీ కొంతమంది తాగుబోతులకు మాత్రం ఇది అడ్డ గా మారింది. వాళ్లు మాత్రం యదేచ్ఛగా ఆసుపత్రి లోపలికి వెళ్లి లోపల మద్యం సేవిస్తూ బర్త్ పార్టీలు చేస్తూ తెల్లవారులు అక్కడ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. అనంతరం వారు తిన్న ప్లేట్లు తాగిన గ్లాసులు మొత్తం ఆసుపత్రి ప్రాంగణంలో వదిలేసి వెళుతున్నారు. పశువుల ఆసుపత్రిని ఆనుకొని ఒక దేవాలయం ఉంది కనీస విలువలు లేకుండా పశువుల వైద్యశాలను నాశనం చేస్తున్న వారిపై అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎదురుగా ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా పవిత్రమైనటువంటి పశు వైద్యశాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చిన వారిని గుర్తించి పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# "మహనీయుల స్ఫూర్తితో అసమానతలను రూపుమాపాలి"

- "దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి"ఆర్డీఓ కృష్ణారెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 06 (తెలంగాణ పత్రిక) :సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు అందరు మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు.మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ముప్పై తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆర్డీఓ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్ సభ్యునిగా,కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా అనేక సేవలందించారని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు అందరికి అందేవిధంగా కృషి చేసిన మహనీయుడని అన్నారు.విద్య పట్ల ప్రతీఒక్కరు శ్రద్ధ పెట్టాలని, విద్య ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు పోయేందుకు అవకాశం ఎక్కువ ఉన్నదని,ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థాయికి అందరు ఎదగాలని,తద్వారా సమాజంలోని అంతరాలు దూరం అవుతాయని అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ లు ఆనాడే ఎంతో మేధో సంపత్తితో సామాజిక మార్పు కోసం బాటలు వేశారని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉన్నదని అన్నారు.భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ కృషి వల్ల ఈదేశంలో అనేక సంస్కరణలు వచ్చాయని,ఆయన కేంద్ర మంత్రిగా చేసిన సేవలు,తీసుకున్న నిర్ణయాలు దేశానికి ఎంతో మేలు చేశాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్ ఎంఆర్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బీరు మహేంద్రర్ మాదిగ నాగారం అంజయ్య బర్రె సుదర్శన్ బండారు రవి వర్ధన్ సిర్పంగ శివలింగం దుబ్బ రామకృష్ణ మాదిగ కడ్తాల శ్రీనివాస్ ఏవి కిరణ్ కుమార్ బానోత్ భాస్కర్ నాయక్ పల్లార్ల వెంకటేశం బట్టు మురళి బొడ్డు కృష్ణయ్య మీడి కొటేష్ పోట్ట శ్రీనివాస్ నాగరం శంకర్ కారుపటి రాజు బర్రె నాగేష్ చిలువేరు రమేష్ కనుకుంట్ల కోటి రమేష్ అందేసాయి తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం



భీమదేవరపల్లి మండల ప్రతినిధి జులై 6 ( తెలంగాణ పత్రిక) :ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల ఇన్చార్జి రేనుకుట్ల బిక్షపతి మాదిగ మరియు నాగిళ్ల చందర్ భీమదేవరపల్లి మండల కో ఇన్చార్జి అధ్యక్షతన మల్లారం గ్రామంలో మాదిగల సమావేశం ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ హాజరైనారుమల్లారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్ద నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది అనంతరం మల్లారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో రేనుకుంట్ల బిక్షపతి మరియు మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ భీమదేరుపల్లి మండలంలో ఉన్న అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మీ తమ తమ ఊర్లలో ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించుకొని 31 వ ఆవిర్భావన దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా గత 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులను ఎమ్మార్పీఎస్ సహకరించిన శ్రేయోభిలాషులకు సన్మానం చేయాలని తమ తమ గ్రామాల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ సహకరించిన ప్రతి నాయకునికి సన్మానం చేయాలని పిలుపునిస్తున్నాం. అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగ మాదిగ ఉపకులాలే కాకుండా అన్ని వర్గాలకు సేవలందించిన మందకృష్ణ మాదిగ పద్మశ్రీ రావడం చాలా గర్వకారణం మన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని జన్మదిన వేడుకలు చేయాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల సారయ్య నాగిళ్ల ప్రశాంత్ నాగిళ్ల రాజమౌళి నాగిళ్ల రజినీకాంత్ నాగిళ్ల తరుణ్ నాగిళ్ల విక్రం నాగిళ్ల లింగస్వామి నాగిళ్ల రాజయ్య నాగిళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి : అఖిలపక్ష రాజకీయ పార్టీలు



మునగాల - ప్రతినిధి, జూలై 6, (తెలంగాణ పత్రిక) : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరంకుశత్వంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయస్థాయిలో జులై 9న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మునగాల అఖిలపక్ష రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాల ఐక్యవేదిక అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో సిపిఎం పార్టీ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష రాజకీయ పార్టీలు మరియు ప్రజాసంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రిశ్రీరాములు, మాట్లాడుతూ వందేళ్లు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు మేలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు. కార్మిక వర్గానికి నష్టదాయకమైనటువంటి కార్మికుల శ్రమ శక్తిని కారుచౌకగా పెట్టుబడిదారులకు దోచిపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అలాగే కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని తెలిపారు. జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండల వ్యాప్తంగాకార్మిక వర్గం, అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చరకూరి స్వరాజ్యం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే సైదా, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జానయ్య, రామకృష్ణారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, వెంకటేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము ఈదరావు, చింతకాయల నాగరాజు, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు పచ్చిపాల శ్రీనివాస్, నాగార్జున చారి, ఏఐటీయూసీ ఎలక్ట్రిసిటీ యూనియన్ మహేష్, కరుణాకర్, హమాలి వర్కర్స్ యూనియన్ అనంతు మైసయ్య గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అల్లినాగరాజు, ఆర్ఎంపీ డాక్టర్స్ యూనియన్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తొలిఏకాదశి పర్వదినాన లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకం లక్ష పుష్పార్చనలో

- కుటుంబ సమేతంగా పాల్గొన్న దేవాదాయ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి స్వర్ణలత



పరకాల నియోజకవర్గం జులై 06 తెలంగాణ పత్రిక :గీసుకొండ మండలం కొమ్మల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం రోజున తొలి ఏకాదశి శయన ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో స్వామివారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష పుష్పర్చిన లో పాల్గొన్న దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి స్వర్ణలత. కొమ్మల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో ఘనంగా స్వామివార్లకు పంచామృత అభిషేకం లక్ష పుష్పార్చన ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య, కొమ్మాల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చనలు అర్చకులు చక్రవర్థుల రామాచార్య, వంశీ, ఫణి ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర రావు, గుంటూరు పల్లె శ్రీరావ్ాలయంలో అర్చకులు రంగనాథ స్వామి పంచామృత అభిషేకం పూర్తి చేసి భక్తుల మధ్య పూజాదికలు ఘనంగా

# నిరవధిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించిన నిజామాబాద్ జిల్లా విద్యుత్ టీవీ ఏసి జెఎసి నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 06 :నిజామాబాద్ జిల్లా టీవీ ఏసి జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ తలపెట్టిన నిరవధిక సమ్మె పోస్టర్ను నిజామాబాద్ జిల్లా లో టీవీఎసి జేఏసీ జిల్లా చైర్మన్ సుజాయత్ అలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 20,000 మంది ఆర్టిజన్ కార్మికులను వారి యొక్క విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, ఒకే సంస్థలో ఒకే రూల్ అమలు పరచాలనీ,టీవీ ఏసి జెఎసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు ప్రతి ఆర్టిజన్ వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొని,మన యొక్క హక్కులని సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమానికి టీవీ ఏసి జేఏసీ కన్వీనర్ బట్టు గంగాధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లూరి నరేష్, ట్రెజరర్ పాకాల మహేష్, కో కన్వీనర్ రాములు, డిచ్పల్లి డివిజన్ చైర్మన్ కన్వీనర్ రవీందర్, రాంప్రసాద్ జిల్లా నాయకులు జాదవ్ మురళి కుమార్,సాయిబాబా, ప్రసాద్,రాజు ,రాము, వేణుగో పాల్,శివ, సాయిబాబా, మోహన్,శ్రీనివాస్,శశి, మనోహర్,నాయకులు, కార్మికులు,త ిదితరులు పాల్గొన్నారు.

# కాలవలో పేరుకుపోయిన చెట్లను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 6 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు కింది ఆయకట్టు రైతులు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఆలుమొగల చెరువు లోకి ముస్తఫానగర్ శివారు నుండి నీరు వచ్చే ప్రధాన కాలువ (బోధర్) చెట్లతో కొరుక్కుపోయింది మరమత్తుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయాలని సంబంధిత అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగింది కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని వేల ఏకరాలకు సాగునీటిని ఈ ప్రధాన కాలువ అందిస్తోంది చింతలచెరువు నుండి ఆలుమగలు చెరువులోకి నీరు వచ్చే ప్రధాన కాలువకు అడ్డుగా ఉన్నటువంటి పైపులను తొలగించాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని రైతులు తెలిపారు కానీ ఇంతవరకు ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కాలువలో పేరుకుపోయిన చెట్లను తొలగించి చెరువులోకి నీళ్లు వచ్చేలా అధికారులు చూడాలని తక్షణమే మరమత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు

# ఈ నెల 13వ తేదీన ఊర పండుగ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 06 :ఊరపండుగా ఆషాఢమాసంలో భాగంగా ఇందూరులో ఈ నెల 13వ తేదీన (ఆదివారం) ఊరపండుగ నిర్వహించనున్నట్లు సర్వ సమాజ కమిటీ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ తెలిపారు.నిజామాబాద్ నగరంలోని సిర్నాపల్లి గడిలో పండుగ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఊర పండుగను పురస్కరించుకొని నగరంలోని ఖిల్లా చౌరస్తా నుంచి పెద్దబజార్,ఆర్య సమాజ్ గోల్ హనుమాన్ మీదుగా వినాయక్ నగర్ వరకు గ్రామదేవతల ఊరేగింపు ఉంటుందన్నారు.మరో గ్రామ దేవత దుబ్బ వైపు తరలి వెళ్తుందని పేర్కొన్నారు. నిజామాబాద్?లోని అన్ని కుల సంఘాల సభ్యులు పండుగలో పాలు పంచుకుంటారని.. గురువారం బండారు వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సర్వ సమాజ్? కమిటీ ప్రతినిధులు బంటు రాము, ఆదె ప్రవీణ్, కమిటీలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దిండి పాదయాత్రలో బలరాం జాదవ్

- విఠల్ రుక్మిణి భక్తులు భక్తి కీర్తనలతో దేవుని నామం జపిస్తూ రెండు కిలోమీటర్ల వరకు పాదయాత్ర నిర్వహించారు





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 06 :- ఆషాడ మాషం తొలి ఏకాదశి సందర్భంగా ఇచ్చోడ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన విఠల్ రుక్మిణి భక్తులు మండల కేంద్రం లోని విఠల్ రుక్మిణి మందిరానికి దిండి పాదయాత్ర గా దర్శనానికి వెళ్తున్న భక్తులతో కలిసి భక్తుల కోరిక మేరకు 2 కిలోమీటర్లు భక్తులతో కలిసి పాదయాత్ర లో చేసిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ తోపాటు పలు గ్రామా భక్త జనాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్శకుర్తి అఖండ భగవన్నామ సంకీర్తనలు పోటా పోటీగా భక్తి పాటలు



గంగాధర (తెలంగాణ పత్రిక జులై 6) :
గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అఖండ భజన సంకీర్తనలు కార్యక్రమం24 గంటలు 55 సంవత్సరంలు గాప్రతి ఏటా అఖండ భజన సంకీర్తనలు ఎంతో పోటా పోటీగా భక్తి పాటలతో భక్తులు ఉత్సాహంగా పాటలు పాడుతారు గ్రామ భజన మండలిల భజన పరులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన కళాకారులు వైభవంగా పాటలు పాడి భక్తుల మెప్పు పొందుతారు ఈ భజన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు, గర్శకుర్తి గ్రామ శివరామకృష్ణ భజన మండలి, గ్రామ భక్తులు వారి ఆధ్వర్యంలో జరుగుతాయి

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# ఆశన్న ఉష అన్న అన్నదమ్ము లే పీర్ల పండుగ ఒక మరువరాని సంబరం

- కులాలేవి మతాలేవీ తెలియని సమయంలో కల్మషం లేకుండా అందరూ కలిసికట్టుగా జరుపుకున్న పండుగ
- ఇప్పుడు మొహరం అంటున్నారు
- కానీ: పీర్ల పండగ అంటేనే తెలుసు అప్పుడు









**సంగారెడ్డి జూలై 6(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కెరూర్ గ్రామంలో పీర్ల పండుగ అంటేనే ఒక్కో మరపురాని ఆత్మీయత అనుబంధంగా జరుపుకుంటున్నారు. సుమారు 75 ,80 సంవత్సరాల నుంచి ఆ యొక్క ఊరు విశిష్టత కుల మతాలకు అతీతంగా అందరు కలిసి పీర్లను కట్టించి అర్ధరాత్రి పూట లేపి, ఊరందరు కలిసి సమక్షంలో పీర్ల పండుగను జరుపుకుంటారు. అసైదుల ఆరతి అంటూ అలావుచుట్టు దూల దుంకుతూ వీళ్లను ఆడుతూ ఆడిస్తూ వేషాధారణలతో ఉంటూ, అలాగే ఒక ఊరికి ఇంకొక ఊరికి ఉన్నటువంటి సంబంధం అందరికీ ప్రతిగా నిలుస్తున్న పండగ పీర్ల పండగ. లికెరూరు మరియు. బిజిలి పూర్. రెండు విలేజిలో పీర్లను కడతారు కట్టిన తర్వాత రాత్రి లేపి వాటిని ఆడిస్తూ పాటలు పాడుతూ దూల దూకుతూ కొంగులాటపాటలు వేస్తూ సంబరాలు చేసుకుంటా రూ.

ఇలాంటి చరిత్ర ఉన్న ఊర్లు రెండే రెండు కీరూర్ ఒకటి. బిజిలి పూర్ ఒకటి. పీర్ల పండుగ వచ్చిన వెంటనే ఈ ఊర్లలో కొత్త చుట్టాల సందడి అలాగే చిన్న చిన్న పిల్లల ఎల్లాటలు దుంకులాటలు కోలాటాలు డబ్బు సప్పులతో వాయిద్యాలతో సంబరాలు చేసుకొని విషయాలు అన్ని తెలుసుకున్న ఆశన్న ఉష అన్న అన్నదమ్ములే అని పాటలు పాడుతూ సంబరాలు చేసుకుంటారు. రెండు ఊర్ల మధ్య సంబంధాలు.

ఆశనూశన్న అన్నదమ్ముల అంటూ పాటలు పాడుతూ ఇరువురు సంబంధాలను పెంచుకొని ఊరు ఈ ఊరు శివారు ఆ ఊరు శివారు మధ్యలో పేర్లను కల్పిస్తూ ప్రజలు ఆనందిస్తారు. అంటే సుమారు 75 80 సంవత్సరాల నుంచి తెలిసిన సమస్య. ఇప్పుడున్న ప్రజలకు మొహరం అంటేనే ఏమిటో అనుకుంటారు కానీ పీర్ల పండుగ అంటేనే అందరికీ అదరగొట్టే పండగని తెలుస్తుంది. ఎంత పని ఉన్నా పండుగకు వచ్చి పేర్లను ఆదరిస్తారు అలాగే బీర్లు ఉన్నచోటికి వెళ్లి పీర్ల మొక్కలు చెల్లించుకుంటారు. కొంతమంది కొడుకబియ్యం పీర్ల పేరిట పోయిస్తుంటారు. ఇలాంటి అలవాట్లలో ఈ రెండు ఊర్ల మధ్యనే పెరిగిపోయింది. కాబట్టి ఈ ఊర్లో ఏమున్న గాని ఈ రెండు ఊర్ల మధ్య పీర్ల పండుగ అంటేనే ఒక మహా సంబరంగా జరుపుకుంటున్నారు. ఈ పొద్దు రేపు అన్నదమ్ములే ఒక దగ్గర ఉండని ఈ రోజుల్లో. ఒక ఊరికి ఒక ఊరికి సంబంధం పెంచుకున్నటువంటి ఈ పీర్ల పండుగను అందరూ ఆదరిస్తారు. ప్రతి కుటుంబం నుంచి నీళ్ల బిందెలు పోస్తూ పేర్లను ఆహ్వానిస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. మరి జిల్లాలో చూసినట్టువుంటే మరో జిల్లాకు చూసినట్టువుంటే ఎక్కడ లేనటువంటి ఈ యొక్క పీర్ల పండుగ సంబరాలను ఈ రెండు ఊర్లలోని చూస్తున్నాము. రెండు ఊర్ల మధ్య పి ర్లు కలుసుకుంటున్న సంబంధాన్ని చూసుకుంటే ఆ ఊరు ప్రజల ఈ ఊరు ప్రజల మధ్య కలుస్తున్నప్పుడు అందరూ ఏడుస్తుంటారు. అప్పుడు నుంచి ఆశన్న ఉష అన్నదమ్ములే అంటూ మరియు పీర్లకు పెట్టిన పేర్లు గాని అప్పట్లో ఉన్నటువంటి మత ఆచారాలు ప్రకారం మరియు ఆ యొక్క పిల్లలను కడుతున్నారు. మౌలాలి, మరియు దూది పీరు, బీబీ పద్మ, ఆశన్న ఉష అన్న అంటూ పేర్లను పిలుస్తుంటారు. కానీ ప్రతివారు పండగలా చేసుకుని ఆ యొక్క పండుగను చూడవలసిన సందర్భం ఈ పీర్ల పండుగకు ఒక్కటే వర్తిస్తుంది. ఈ యొక్క పండుగ ఊరు పెద్దల సమక్షంలో మరియు రెండు ఊర్ల మధ్య ఉన్నటువంటి సంబంధాలు ఆ ఊరి పెద్దలు ఈ ఊరు పెద్దలు కలిసి మెలిసి చేసుకుంటున్నారు. ఎలాంటి సంబంధాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ఆత్మీయ అనురాగాలకు మారుపేరుగా ఈ చరిత్ర గల పండుగను పీర్ల పండుగ అని పిలుచుకుంటారు.

# సోషల్ మీడియా రీల్స్ మైకంలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్ట్

- పరారీలో ఇద్దరి నిందితులు
- నిందితుల వద్ద 20 లక్షల విలువగల సొత్తు స్వాధీనం
- మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకరించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్






**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 6:**సోషల్ మీడియాలో రీల్స్ కి అలవాటు పడి, అక్రమంగా గంజాయి విక్రయిస్తూ, గంజాయి తాగుటకు బానిసలై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనాలకి పాల్పడుతున్న ఇద్దరు మైనర్ బాలురు, ఒక నిందితుడు వారికి సహకరిస్తున్న ఒక మహిళని అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం:వీరి వద్ద నుండి 17 తులాల బంగారం, 79 తులాల వెండి, 50 వేల విలువ గల 02 కిలోల గంజాయి , పల్సర్ బైక్ స్వాధీనం (మొత్తం విలువ 20,00,000/-)పలు సెక్షన్ లపై కేసు నమోదు.నిందితుల వివరాలు:9వ తరగతి చెందిన ఇద్దరు మైనర్ బాలురు,బాజపల్లి జోసెఫ్(20)గాంధీ నగర్, నాగోల్,హైదరాబాద్,ఎరిక్ విల్సన్ మెరీనా(25)నాగోల్, హైదరాబాద్.పరారీలో ఉన్న నిందితులు:బోస్ నాగోల్,హైదరాబాద్.మాలిక్, ఒరిస్సా.తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఆస్తి సంబందిత నేరాలను అరికట్టుటలో చేధించుటలో భాగంగా 2025 జూన్ 30 తేదీన నాడు తన ఇంటిలో దొంగతనం జరిగింది అని గాలి యాదయ్య, వృత్తి: రిటైర్డ్ ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్ తన ఇంటిలో 22 తులాల బంగారం, 80 తులాల వెండి దొంగతనం జరిగింది అని ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు.. నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నార్కెట్ పల్లి సి.ఐ, ఎస్.ఐ ఆద్వర్యం లో పోలీస్ సిబ్బంది పలు బృంధాలు గా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తుండగా 2025 జూలై 6 తేదీన ఉదయం 5:00 గంటలకి నమ్మదగిన సమాచారం మేరకు నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల రెడ్డయ్య ఫ్యాక్టరీ ప్రక్కన వెంచర్ లో నలుగురు వ్యక్తులు నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయి అమ్మడం కొరకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం మేరకు నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్, వారి సిబ్బందితో యుక్తముగా నార్కెట్ పల్లి గ్రామ శివారు లో రెడ్డయ్య ఫ్యాక్టరీ ప్రక్కన వెంచర్ దగ్గరలో వెళ్ళి అనుమానాస్పదంగా కనిపించిన పైన తెలిపిన నలుగురు వ్యక్తులను అంధులో ఒక ఆడ మనిషి లని పట్టుబడి చేసి వారిని విచారించగా అట్టి నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం 2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని గంజాయి తాగే వారికి నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని అమ్మాలని ప్రయత్నిస్తుండగా నార్కెట్పల్లి గ్రామ శివారులో రెడ్డయ్య ఫ్యాక్టరీ ప్రక్కన వెంచర్ లో నార్కెట్ పల్లి పోలీసు వారు పట్టుబడి చేసి నిందితుల వద్ద నుండి 2 కేజిల గంజాయి, బంగారు గాజులు, బంగారు పుస్తెలతాడు, బంగారు నక్లెస్, సిల్వర్ కుంకుమ బారనిలు, బంగారు చెవి రింగ్స్, బంగారు సదా రింగ్, బంగారు మాటీలు, గోల్డ్ కాయిన్స్, వెండి పట్టాగొలుసులు, వెండి కాయిన్స్, వెండి విగ్రహాలను మొత్తం 17.1 తులాల బంగారం, 79 తులాల వెండి 1 ద్విచక్ర వాహనన్ని స్వాధీనం చేసుకోనైనది.నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరిచారు.వీరు గంజాయికు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ ఉండటంతో జవహర్ నగర్, నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినాయి. అయిన వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాక, చెడు వ్యసనాలకు అలవాటు పడి, సోషల్ మీడియాలో రీల్స్ కి అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ఒక మైనర్ బాలుడు యొక్క దగ్గరి బందువులు నార్కెట్ పల్లి మండలం లో వుండటం వలన తన కి ఇట్టి ప్రాంతం పై అవగాహన వుండడం వలన నార్కెట్ పల్లి మండలం లో దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తాము అనుకున్న పథకం ప్రకారముగా గంజాయి విక్రయించడంతో పాటు రాత్రి సమయంలో తాళం వేసి వున్న ఇండ్లను లక్షంగా చేసుకొని తాళం పగులగొట్టి దొంగతనాలకి పాల్పడుతున్నారు. ఎరిక్ విల్సన్ మెరీనా అను మహిళ వారికి సహకరిస్తుంది. ఇట్టి నేరస్తులు మారణాయ్ధుదాలని తమ వద్ద వుంచుకొని దొంగతనాలకి పాల్పడుతూ అడ్డు వస్తే చంపడానికి కూడా వెనకాడని గ్యాంగ్. వీరు ఉపయోగించిన మారణాయ్ధుదాలు అయిన కత్తి ,బల్లెం కూడా స్వాదినం చేసుకోనైనది.నేరస్తుల పైన నార్కెట్ పల్లి పోలీసు స్టేషన్ లో ఐదు కేసులు నమోదు,జవహర్ నగర్ పీఎస్ పరిధిలో ఒక హౌస్ బ్రేక్ కేసు నమోదు చేయడం జరిగింది.అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, ఎవరైనా వినియోగించినా/వాడినా ఉపేక్షించేది లేదని జిల్లా యస్పి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి, సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు, రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహిస్తూ, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడా మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో, షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఇట్టి కేసును నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్పల్లి సీఐ నాగరాజు ఆద్వర్యంలో నార్కెట్పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ వారి సిబ్బంది ఆంజనేయులు,రాము,సత్యనారాయన, హరిప్రసాద్, శివశంకర్, తిరుమల్, శ్రీ క్రిష్ణ, మహేశ్, లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఘనంగా జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు జన్మదిన వేడుకలు





**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్భంగా. ఆదివారం పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు దంపతులు శివుడికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తిమ్మనగర్ రోడ్ దగ్గర నుండి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘన స్వాగతం పలికి అక్కడి నుండి సాయి గార్డెన్ వరకు భారీ ర్యాలీగా నిర్వహించి. అనంతరం పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్యగజ మాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ఘనంగా సత్కరించారు.తోట లక్ష్మీ కాంతారావు గారి జన్మదినం సందర్భంగా..పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో చిల్లర్గి గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు.. రక్తదానం చేసిన వారిని అభినందించారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.

తన జన్మదినం జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

జుక్కల్ ప్రజలకు సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేస్తున్నాని అన్నారు.. నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులు,ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు చేరవేస్తానని, ప్రతీ గ్రామానికి బీ.టీ రోడ్లు వేస్తానని భరోసా ఇచ్చారు.

# బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 6 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్లి అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్, వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలోలి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,జగ్జీవన్ రామ్,చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు.,జగ్జీవన్ రామ్, ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని,కొత్వాల, పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలవనున్న సిసిఆర్ సభ్యులు



**కామారెడ్డి టౌన్ ,జులై 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిసిఆర్ సభ్యులు సోమవారం రోజున కలెక్టర్ని కలవనున్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని నాగులుగా గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ సమాచార హక్కు చట్టంలో భాగంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న లోటుపాట్లను సాక్ష్యదారాలతో సహా కలెక్టర్ కి జిల్లా పంచాయితీ అధికారికి ఇచ్చి దాదాపు ఆరు నెలలు కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇట్టి విషయంలో ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేయడం పలు అంశాల పైన చర్చించడానికి కలెక్టర్ని జిల్లా పంచాయతీ అధికారి ని జిల్లా ఆడిట్ అధికారిని కలవడానికి కామారెడ్డి జిల్లా సిసిఆర్ బృందం సిద్ధమైంది. నాగుల్ గావ్ గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 55 లక్షల రూపాయలు లోటుపాట్లు ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిసెంబర్ నెలలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఇట్టి విచారణలో ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం జరుగుతుందని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ నార్త్ జోన్ ఇన్చార్జ్ కరీముద్దీన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ని కలిసి ఇట్టి విషయంలో త్వరగా విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కొరతాం అన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

- మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి



**కొత్తగూడెం ఆర్ సి జూలై 6 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ :-** ఇటీవల మరణించిన పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు, కుటుంబ సభ్యులను,రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి,లు పరామర్శించారు. ఆదివారం,గట్టాయిగూడెం,లోని,మనోహర్, నివాసంలో చిత్రపటానికి పొంగులేటి,రఘురాం రెడ్డి, లు నివాళులర్పించారు. ఆయన సతీమణి జయలక్ష్మి,,కుమారుడు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి నాగ సీతారాములు, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, తూము చౌదరి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వర్లు, పులి సత్యనారాయణ,కాపర్తి వెంకటాచారి, ఎస్.కె.చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, డాక్టర్ పృధ్వి, జగన్నాథం అజిత్, రమేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు లైసెన్సులు తీసుకోవాలి

- జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ ఆకారం ముత్తయ్య



**దుబ్బాక, జూలై06 (తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఆదివారం జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ ఆకారం ముత్తయ్య మల్లన్న సాగర్ లో చేపలు పట్టే లైసెన్స్ లను మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి మత్స్యకారుడు, లైసెన్స్ దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు సాయి, మత్స్యకార గ్రామ సొసైటీ అధ్యక్షుడు చిక్కుడు స్వామి, ఉపాధ్యక్షుడు బోయిని బాలరాజ్, మాస్టి యాదయ్య, బ్యారెంకల స్వామి, డైరెక్టర్లు కరుణాకర్, కంచం స్వామి, గొడుగు శ్రీశైలం, స్వామి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 6) :**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం నూకమళ్ల రాజు,లలిత దంపతుల పిల్లలు జ్యోత్స్న,దిలీప్ ల నూతన వస్త్రలంకరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు,డాక్టర్ వీరస్వామి, జమ్మి వీరబాబు,గుండమాల ఆంజనేయులు, కామా ప్రభాకర్ చిన్నారులను ఆశీర్వదించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


## బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జులై 06 తెలంగాణ పత్రిక :** ఖానాపూర్ మండలం ధర్మరావు పేట గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవమైన బీరన్న స్వామికి నిర్వహించే ముఖ్యమైన పండుగ మహంకాళి బీరన్న బోనాల పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని బోనం ఎత్తి బీరన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్లనుపట్టించుకునే నాధుడే లేడా



**కామారెడ్డి టౌన్ ,జూలై 6 , ( తెలంగాణ పత్రిక) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి రైల్వే గేట్ కలెక్టరేట్ ఎస్పీ ఆఫీస్ వెళ్లేదారిలో గత రెండు రోజులుగా పడ్డ వర్షానికి. వర్షం వెలిసిన కానీ. రోడ్డు మధ్యలో నీరు నిలిచిపోవడం వల్ల. రోడ్డు ప్రమాద స్థితిలో మారింది. మొత్తం నీరుతో నిండిన. రోడ్డులో ఎక్కడ గుంతలు ఉన్నాయో ఏక్కడ రోడ్డు ఉందో అర్థం కాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలా రోజులుగా ప్రభుత్వానికి. ప్రజా ప్రతినిధులకు కాలనీవాసులు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకునే నాధుడు లేడని. కొద్ది రోజుల క్రితం అశోక్ నగర్ కాలనీవాసులు అడిషనల్ కలెక్టర్కు కూడా విన్నపం పెట్టుకున్నామని అయినా కానీ ఎవరు స్పందించడం లేదని. ఓట్లు అడిగినంత శ్రద్ధ రోడ్డు మరమ్మత్తు చేయడంలో చూపీయడం లేదని. చాలామంది గుంతలో పడిపోతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు. రోడ్డు బాగు చేయవలసిందిగా విన్నపం చేసుకుంటున్నారు.

## ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలి
## హుస్నాబాద్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలి



**హుస్నాబాద్ జులై 6 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి క్రీడాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, మరియు ఐలేని మల్లికార్జున్ రెడ్డిలు అన్నారు .ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియాన్ని పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం లో అనేక మంది క్రీడ విద్యార్థులు క్రీడల్లో రానిస్తున్నారని, కానీ వారికి ఆర్థిక స్తోమత లేక ప్రతిభ కనబరచలేక పోతున్నారని, హుస్నాబాద్ ప్రాంతం నుడి కొంతమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన క్రీడల్లో కుడా గుర్తింపు తెచ్చుకున్నారని,అలాంటి వారిని గుర్తిస్తే మరింత క్రీడలలో రాణిస్తారని,ఇక్కడ సరియైన సదుపాయం లేక దూర ప్రాంతం లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో కీ పోవడం జరుగుతుందని తెలిపారు. అందుకోసమే హుస్నాబాద్ నియోజకవర్గం నాలుగు జిల్లాల పరిధి కలిగి ఉంది కాబట్టి స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతం లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలనీ కోరుతున్నామని వారు తెలపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వికాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఇంద్రాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీగాచీ పరిశ్రమ ప్రమాదం 41కి చేరిన మృతుల సంఖ్య



**పఠాన్ చెరు జులై 6(తెలంగాణ పత్రిక ) :** పాశమైలారం లోని సీగాచీ ఫార్మా ఇండస్ట్రీ పేలిన ఘటనలో తాజాగా ఆదివారం మృతుల సంఖ్య41 కి చేరిందని అధికారులు తెలియజేశారు జితేందర్ రెడ్డి అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు జూన్ 30న జరిగిన పేలుడులో కాలిన గాయాలతో బాధపడుతున్న వ్యక్తి ఆదివారం ఆసుపత్రిలో మరణించాడని సీనియర్ పోలీసు అధికారి ఒకరు పిటిఐ కి తెలిపారు దీనితో మొత్తం మృతుల సంఖ్య 41 కి చేరింది దీనితో ఆదివారం నాటికి 18 మంది చికిత్స పొందుతూ ఉండగా గాయపడిన 14 మంది ముందుగానే డిశ్చార్జ్ అయ్యారు 40 మంది మృతుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు అధికారులు తెలిపారు ఇంకా మరి కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది మరో 9 మంది ఆచూకీ తెలియవలసి ఉంది వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ ఆచూకీ లేని తమ వాళ్ల గురించి తెలపాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రమాదం జరిగిన సమయంలో ప్లాంటులో 143 మంది పనిచేస్తున్నారని వారిలో 61 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు తప్పిపోయిన 9 మందిని వెతకడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు

## ఘనంగా బీరప్ప బోనాలు



**జమ్మికుంట జూలై 06 (తెలంగాణ పత్రిక) :** అంగరంగ వైభవంగా ఘనంగా బీరప్ప బోనాలు డబ్బు సప్పులతో బోనాలు అర్పించి నైవేద్యం సమర్పించడం జరిగింది. జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో బీరప్ప కులస్తులు కురుమ గొల్లలు బీరప్ప బోనాలను పురవీధుల గుండా డప్పు సప్పులతో బీరప్ప దేవాలయం చేరుకుని చలోజి చేతుల మీదగా మొక్కులు అర్పించి గొర్రె పొడేళ్ళను కోసి బోనాలను అర్పించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ బీరప్ప దేవుని కుల దైవంగా పూజిస్తూ ఏకాదశి రోజున బీరప్పకు మొదట పండగల బోనాలు అర్పిస్తాము. సకా లంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండేలా మమ్మల్ని చల్లగా చూడాలని ఆ దేవుని వేడు కుటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల స్తులు పెద్దలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుని ఇంటిని కూల్చి వేయించిన ఎమ్మెల్యే అనుచరుల



**కామారెడ్డి, జిల్లా 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బీజేపీ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు గృహాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యే హంస వర్గం మదంతో కూల్చేయడం చాలా బాధాకరం.
రాజకీయంగా ఎదుర్కోలేక ఈ దిగజారుడు, గూండాగిరి రాజకీయాలు చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకె చెల్లుతుంది. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి , జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు , మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో కలిసి సందర్శించిన మాజీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావ్ , జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ , అసెంబ్లీ కన్వీనర్ లింగారావు , బీజేపీ సీనియర్ నాయకులు దేవేందర్ ,మర్రి బాలకిషన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు హెూటల్ శ్రీను , వెంకట్రావు , ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆశన్న ఉష అన్న అన్నదమ్ము లే పీర్ల పండుగ ఒక మర్చిపోని సంబరం

- కులాలేవి మతాలేవీ తెలియని సమయంలో కల్మషం లేకుండా అందరూ కలిసికట్టుగా జరుపుకున్న పండుగ
- ఇప్పుడు మొహరం అంటున్నారు
- కానీ: పీర్ల పండగ అంటేనే తెలుసు అప్పుడు



**రాయికోడ్ జూలై06(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:** బాబురావు రాయికోడ్ మండల పరిధిలోని సిరూర్ గ్రామంలో పీర్ల పండుగ అంటేనే ఒక్కో మరపురాని ఆత్మీయత అనుబంధంగా జరుపుకుంటున్నారు. సుమారు 75 ,80 సంవత్సరాల నుంచి ఆ యొక్క ఊరు విశిష్టత కుల మతాలకు అతీతంగా అందరు కలిసి పీర్లను కట్టించి అర్ధరాత్రి పూట లేపి, ఊరందరు కలిసి సమక్షంలో పీర్ల పండుగను జరుపుకుంటారు. అసైదుల ఆరతి అంటూ అలావుచుట్టు దూల దుంకుతూ వీళ్లను ఆడుతూ ఆడిస్తూ వేషాధారణలతో ఉంటూ, అలాగే ఒక ఊరికి ఇంకొక ఊరికి ఉన్నటువంటి సంబంధం అందరికీ ప్రతిగా నిలుస్తున్న పండగ పీర్ల పండగ. రాయికోడ్ మండల పరిధిలోని సిరూర్ పీర్లను కడతారు కట్టిన తర్వాత రాత్రి లేపి వాటిని ఆడిస్తూ పాటలు పాడుతూ దూల దూకుతూ కొంగులాటపాటలు వేస్తూ సంబరాలు చేసుకుంటా సిరూర్ గ్రామంలో పీర్ల పండుగ వచ్చిన వెంటనే ఈ ఊర్లలో కొత్త చుట్టాల సందడి అలాగే చిన్న చిన్న పిల్లల ఎల్లాటలు దుంకులాటలు కోలాటాలు డబ్బు సప్పులతో వాయిద్యాలతో సంబరాలు చేసుకొని విషయాలు అన్ని తెలుసుకున్న ఆశన్న ఉష అన్న అన్నదమ్ములే అని పాటలు పాడుతూ సంబరాలు చేసుకుంటారు. రెండు ఊర్ల మధ్య సంబంధాలు. ఆశనూశన్న అన్నదమ్ముల అంటూ పాటలు పాడుతూ ఇరువురు సంబంధాలను పెంచుకొని ఊరు ఈ ఊరు శివారు ఆ ఊరు శివారు మధ్యలో పేర్లను కల్పిస్తూ ప్రజలు ఆనందిస్తారు. అంటే సుమారు 75 80 సంవత్సరాల నుంచి తెలిసిన సమస్య. ఇప్పుడున్న ప్రజలకు మొహరం అంటేనే ఏమిటో అనుకుంటారు కానీ పీర్ల పండుగ అంటేనే అందరికీ అదరగొట్టే పండగని తెలుస్తుంది. ఎంత పని ఉన్నా పండుగకు వచ్చి పేర్లను ఆదరిస్తారు అలాగే బీర్లు ఉన్నచోటికి వెళ్లి పీర్ల మొక్కలు చెల్లించుకుంటారు. కొంతమంది కొడుకబియ్యం పీర్ల పేరిట పోయిస్తుంటారు. ఇలాంటి అలవాట్లలో ఈ రెండు ఊర్ల మధ్యనే పెరిగిపోయింది. కాబట్టి ఈ ఊర్లో ఏమున్న గాని ఈ రెండు ఊర్ల మధ్య పీర్ల పండుగ అంటేనే ఒక మహా సంబరంగా జరుపుకుంటున్నారు. ఈ పొద్దు రేపు అన్నదమ్ములే ఒక దగ్గర ఉండని ఈ రోజుల్లో. ఒక ఊరికి ఒక ఊరికి సంబంధం పెంచుకున్నటువంటి ఈ పీర్ల పండుగను అందరూ ఆదరిస్తారు. ప్రతి కుటుంబం నుంచి నీళ్ల బిందెలు పోస్తూ పేర్లను ఆహ్వానిస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. మరి జిల్లాలో చూసినట్టువుంటే మరో జిల్లాకు చూసినట్టువుంటే ఎక్కడ లేనటువంటి ఈ యొక్క పీర్ల పండుగ సంబరాలను ఈ రెండు ఊర్లలోని చూస్తున్నాము. రెండు ఊర్ల మధ్య పి ర్లు కలుసుకుంటున్న సంబంధాన్ని చూసుకుంటే ఆ ఊరు ప్రజల ఈ ఊరు ప్రజల మధ్య కలుస్తున్నప్పుడు అందరూ ఏడుస్తుంటారు. అప్పుడు నుంచి ఆశన్న ఉష అన్నదమ్ములే అంటూ మరియు పీర్లకు పెట్టిన పేర్లు గాని అప్పట్లో ఉన్నటువంటి మత ఆచారాలు ప్రకారం మరియు ఆ యొక్క పిల్లలను కదుతున్నారు. మౌలాలి, మరియు దూది పీరు, బీబీ పద్మ, ఆశన్న ఉష అన్న అంటూ పేర్లను పిలుస్తుంటారు. కానీ ప్రతివారు పండగలా చేసుకుని ఆ యొక్క పండుగను చూడవలసిన సందర్భం ఈ పీర్ల పండుగకు ఒక్కటే వర్తిస్తుంది. ఈ యొక్క పండుగ ఊరు పెద్దల సమక్షంలో మరియు రెండు ఊర్ల మధ్య ఉన్నటువంటి సంబంధాలు ఆ ఊరి పెద్దలు ఈ ఊరు పెద్దలు కలిసి మెలిసి చేసుకుంటున్నారు. ఎలాంటి సంబంధాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ఆత్మీయ అనురాగాలకు మారుపేరుగా ఈ చరిత్ర గల పండుగను పీర్ల పండుగ అని పిలుచుకుంటారు

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయలేరు

- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్



**కొత్తగూడెం ఆర్ సి జూలై ఆరు (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 45 లక్షల పైచిలుకు ఉన్న లంబాడి బిడ్డలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా లంబాడి బిడ్డలను అణిచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారిని అడ్డుకుంటామని హెచ్చరించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులను ముందస్తుగా జిల్లా కేంద్రంలో చుంచుపల్లి మండల పోలీసులు పోస్ట్ ఆఫీస్ సెంటర్ యందు అరెస్ట్ చేయడం జరిగింది అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న సేవాలాల్ సేన నాయకులను అన్ని పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్టు చేయడం జరిగింది, అక్రమంగా అరెస్టు చేసిన సేవాలాల్ సేన సైనికులను వెంటనే విడుదల చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బంజారాలను కేవలం ఓట్ల గానే వాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు ఈ తెలంగాణ రాష్ట్రంలో బంజారాలకు మంత్రి పదవి వెంటనే ఇవ్వకపోతే దశలవారీగా ఉద్యమాలు చేస్తమనీ హెచ్చరించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారాలను గుర్తించి వెంటనే మంత్రి పదవిని కేటాయించాలని లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాన్ని లో ముఖ్యమంత్రివర్యులు
శ్రీ రేవంత్ రెడ్డి గారిని ముట్టడిస్తామని హెచ్చరించారు జిల్లాలో అక్రమంగా అరెస్టు అయిన వారిలో భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బా నోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపలా లా లూ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి లావుడియా ప్రసాద్ నాయక్ లను అక్రమ అరెస్టు చేశారు.

## ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కు 1833 మంది హాజరు

- రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ముగిసిన ధ్రువపత్రాల పరిశీలన
- నేటితో ముగియనున్న ఆన్లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
- నిర్ణయించిన హెల్ప్ లైన్ కేంద్రాల్లో ఈ నెల 8 వ తేదీ వరకు ధ్రువ పత్రాల పరిశీలన
- ప్రారంభం వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ
- ఈ నెల 10 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు
- ఈ నెల 13 వ తేదీన మాక్ సీట్ల కేటాయింపు
- ఈ నెల 14, 15 తేదీలలో వెబ్ ఆప్షన్ల మార్పుకు అవకాశం
- 18 వ తేదీ లోపు సీట్ల కేటాయింపు



**నంగునూరు, జూలై 06 (తెలంగాణ పత్రిక):** ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ కోర్సుల ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 1వ తేదీన ప్రారంభమైన కౌన్సిలింగ్ ఆదివారం ముగిసింది. టీజీఈఏపిసెట్ - 2025లో పొందిన ర్యాంకుల ఆధారంగా కల్పించే ప్రవేశాల కోసం నిర్వహించే కౌన్సెలింగ్ లో భాగంగా ధ్రువ పత్రాల పరిశీలన కోసం రాష్ట్ర వ్యాప్తంగా 36 హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. వీటిలో ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతోంది. దీంట్లో భాగంగా సిద్దిపేట జిల్లా రాజగోపాలపేటలోని పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలన ఆదివారం ముగిసింది. ఆదివారం 215 మంది విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు అయ్యారని పాలిసెట్ సమన్వయకర్త, రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ హెల్ప్ లైన్ కేంద్రంలో ఆదివారం వరకు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 1833 మంది విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి లాగిన్ ఐడి కేటాయించినట్లు వివరించారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలన ముగిసినప్పటికీ నిర్ణయించిన కేంద్రాలలో ఈ నెల 8 తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. ధ్రువపత్రాల పరిశీలన కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ నేటితో(ఈ నెల 7వ)ముగుస్తుంది. లాగిన్ ఐడి వచ్చిన అభ్యర్థుల తమ వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునే ప్రక్రియ ఆదివారం ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ లాగిన్ ఐడితో పాస్వర్డ్ క్రియేట్ చేసుకుని ఈనెల 10వ తేదీ వరకు ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ చరిత్రలో మొదటిసారిగా ఈ నెల 13వ తేదీన మాక్ సీట్ల కేటాయింపు జరుగుతుంది. మాక్ సీట్ల కేటాయింపులో అభ్యర్థులకు అనుకూలమైన సీటు రాకపోతే, ఈనెల 14 నుంచి 15వ తేదీలలో వెబ్ ఆప్షన్లను మార్చుకునే అవకాశం ఇస్తారు. వెబ్ ఆప్షన్లను మార్చుకున్న తర్వాత ఈ నెల 18వ తేదీలోగా సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు సీట్లు పొందిన అభ్యర్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా ఆన్లైన్ లో నిర్ణీత అడ్మిషన్ ఫీజులు చెల్లించాలి. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమంలో అభినవ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సిబ్బంది సయ్యద్ షెహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస్ రెడ్డి,
కవిత, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజమౌళి, మధుబాబు, సంతోష్, నవీన్, కిషోర్, దీపిక, వాణి, మంజుల, ధనరాజ్, భాగ్యలక్ష్మి, బాలమణి పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

- కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దు
- 100 కాల్ వినియోగంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 06:** మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్...పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి




సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సి.ఐ మోతి రాం, ఎస్.ఐ లు , స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# యూరియా అమ్మకాలు కొనసాగిస్తామని హామీ

- ఆందోళనకు కారకులైన డీలర్లపై కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**కోదాడ : జూలై 06 ( తెలంగాణ పత్రిక ) :**వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని నేటి నుండి యధావిధిగా యూరియా అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నారని యూరియా వేసే సమయం రాలేదని ముందస్తుగా యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ సీజన్ లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఒక్క యూరియా బస్తా అమ్మితే 30 రూపాయలు లాస్ వస్తున్నందున తాము యూరియా సరఫరా చేసే కంపెనీల పై ఒత్తిడి తెచ్చేందుకే తమ అసోసియేషన్ నాయకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశామని రైతులను కానీ ప్రభుత్వాన్ని కానీ ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామన్నారు. నేటి నుంచి యధావిధిగా యూరియా అమ్మకాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, ఫెర్టిలైజర్ డీలర్స్ ఉపాధ్యక్షులు జూలకంటి రామిరెడ్డి, డీలర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్స్‌లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభం

- ఉచిత విద్య, అన్ని సౌకర్యాలు
- సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి



**హుజురాబాద్, జూలై 06 (తెలంగాణ పత్రిక) :**హుజురాబాద్ డివిజన్‌లోని ఎస్సీ వసతి గృహాల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ హాస్టళ్లలో ఉచిత విద్య, భోజన వసతితో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.అందుబాటులో ఉన్న ఖాళీలు: ప్రీ-మెట్రిక్ హాస్టల్స్ (3వ తరగతి నుండి 10వ తరగతి వరకు): హుజురాబాద్: బాలురు - 71, బాలికలు - 78, జమ్మికుంట: బాలురు - 35, బాలికలు - 82 వావిలాల: బాలురు - 88,వీణవంక: బాలురు - 70, రేకొండ: బాలురు - 77, చిగురుమామిడి: బాలురు - 81, నుస్తులాపూర్: బాలురు - 72,ఇందుర్తి: బాలురు - 78, తిమ్మాపూర్: బాలికలు - 215,పోస్ట్-మెట్రిక్ హాస్టల్స్ (కాలేజీ విద్యార్థులు):
హుజురాబాద్: బాలురు - 170,జమ్మికుంట: బాలికలు - 130,కల్పించే సౌకర్యాలు, ప్రత్యేకతలు:ఈ హాస్టల్స్‌లో చేరిన విద్యార్థులకు ఉచిత భోజన వసతితో పాటు నోట్‌బుక్స్, నాలుగు జతల దుస్తులు, బెడ్‌షీట్, కార్పెట్, షూస్, స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్స్ అందిస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించబడుతుంది. ఇందులో ఉదయం రాగి జావ/పాలు/పండ్లు, టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ఉంటాయి. వారానికి రెండుసార్లు (గురువారం, ఆదివారం) చికెన్ లేదా బగారా అన్నం అందిస్తారు. రాత్రి భోజనంలో అన్నం, ఆకుకూరలు/కాయగూరలు, పప్పు, రసం, మజ్జిగ, ఉడికించిన గుడ్డు ఉంటాయి.అదనంగా, విద్యార్థులకు బంకర్ బెడ్స్, ప్లేటు, గ్లాసు, ట్రంక్ పెట్టె, దుప్పట్లు, పరుపు, దిండు, స్పోర్ట్స్ షూ, స్కూల్ షూ ఉచితంగా అందజేస్తారు. కాస్మెటిక్ ఛార్జీల కింద బాలురకు నెలకు రూ. 150-200, బాలికలకు నెలకు రూ. 175-275 చెల్లిస్తారు.అదనపు తరగతులు, ఇతర సౌకర్యాలు:పదవ తరగతి విద్యార్థులకు సైన్స్, గణితం, ఆంగ్లం, హిందీ సబ్జెక్టులలో ట్యూటర్లచే ప్రత్యేక తరగతులు, స్టడీ మెటీరియల్స్ అందిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, స్పోర్ట్స్ మెటీరియల్, టీవీ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి. విద్యా సంవత్సరంలో ఉచిత విజ్ఞాన విహారయాత్రలు కూడా నిర్వహిస్తారు.దరఖాస్తు విధానం:దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 4 ఫోటోలు, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ (ఒరిజినల్), ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ సమర్పించాలి.మరిన్ని వివరాల కోసం హుజురాబాద్ డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. విజయ్ పాల్ రెడ్డిని 9399957766 నంబర్‌లో సంప్రదించవచ్చు.

# దేశ ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువుగా మారబోతున్న బీసీ ఉద్యమం

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 జూలై (తెలంగాణ పత్రిక) :**
భారత ప్రజాస్వామ్యం అనేది నిరంతరం పరిణామం చెందుతున్న ఒక సజీవ వ్యవస్థ. ఇందులో వివిధ సామాజిక వర్గాల ఆకాంక్షలు, హక్కుల సాధన కోసం సాగుతున్న ఉద్యమాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం దేశంలో బీసీ (వెనుకబడిన తరగతులు) ఉద్యమం ఒక శక్తివంతమైన నూతన శక్తిగా ఆవిర్భవిస్తోంది. ఇది దేశ ప్రజాస్వామ్యానికి కొత్త ప్రాణవాయువును అందించగలదని చెప్పడంలో అతిశయోక్తి లేదు.కుల గణన, రిజర్వేషన్ల విస్తరణ, రాజకీయ ప్రాతినిధ్యం వంటి కీలక అంశాల చుట్టూ ప్రబలంగా సాగుతున్న ఈ ఉద్యమం భారత ప్రజాస్వామ్య భవిష్యత్తును గణనీయంగా ప్రభావితం చేయనుంది. బీసీలు ప్రజాస్వామ్యంలో మెజారిటీ అయినప్పటికీ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వారి జనాభా కనుగుణముగా వాటా లేని పరిస్థితి కొనసాగుతుండటం విచారకరం. మెజారిటి ప్రజలైనా బీసీలకు తగిన ప్రాతినిధ్యం లేకుండా ప్రజాస్వామ్యం మనుగడ సాగించదని అది కొద్ది మంది అగ్ర కులాల చేతిలో బంది అయిన సంపన్నుల పాలన అని ఈ ఉద్యమం స్పష్టం చేస్తోంది.
కుల గణన: చారిత్రక అవసరంబీసీ ఉద్యమం ప్రధానంగా "కుల గణన" కోసం నినదిస్తోంది. 1931 తర్వాత స్వతంత్ర భారతదేశంలో పూర్తి స్థాయి కుల గణన జరగలేదు. దీని వలన సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక, విద్యా స్థితిగతులపై ఖచ్చితమైన సమాచారం లభించదు. ఇది ప్రభుత్వ పథకాల రూపకల్పనలో పెద్ద లోపంగా మారింది
కుల గణన ద్వారా బీసీల వాస్తవ జనాభా వెల్లడవుతుంది. ఇది రిజర్వేషన్లను పారదర్శకంగా, న్యాయబద్ధంగా అమలు చేసే మార్గాన్ని అందిస్తుంది. కుల గణన కేవలం బీసీలకే కాదు, అన్ని సామాజిక వర్గాల సమానత్వానికి పునాదిగా నిలుస్తుంది.
రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి కొలమానం:
మండల్ కమిషన్ సిఫార్సులపై ఆధారపడి బీసీలకు రిజర్వేషన్లు అమలులోకి వచ్చినప్పటికీ, అవి వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా లేవనే వాదన బలంగా వినిపిస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో నిర్వహించిన కుల సర్వేలు బీసీ జనాభా అత్యధికంగా ఉన్నట్లు నిరూపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో, సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% పరిమితిని పునఃపరిశీలించాలని, బీసీలకు వారి జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యమం డిమాండ్ చేస్తోంది. రిజర్వేషన్లు ప్రభుత్వ రంగంతో పాటు, ప్రైవేటు రంగాల్లోనూ అమలవ్వాలన్న డిమాండు పెరుగుతోంది. ఇది సామాజిక, ఆర్థిక సమానత్వం సాధనకు దోహదపడుతుంది.రాజకీయ ప్రాతినిధ్యం,అధికార దిశగా పయనం:జనాభాలో అధికంగా ఉన్నప్పటికీ, బీసీలు శాసనసభల్లో, పార్లమెంటులో, స్థానిక సంస్థల్లో తగినంత



ప్రాతినిధ్యం పొందలేదు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మారుతోంది. ఈ పరిస్థితిని సరిచేయాలంటే, బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం.ప్రతినిధులుగా కాక, విధాన నిర్దేశకులుగా బీసీలు ఎదగాలని, వారి గొంతు నేరుగా పాలన వ్యవస్థల్లో వినిపించాలని ఈ ఉద్యమం కోరుకుంటోంది.
ప్రస్తుత జాతీయ పరిస్థితులు, బీసీ ఉద్యమం:ఇటీవల బీసీ ఓటు బ్యాంకు కీలకంగా మారడంతో, అన్ని రాజకీయ పార్టీలు దీనిని ఆకర్షించేందుకు ప్రయాసపడుతున్నాయి. కుల గణన అంశం రాష్ట్ర శాసనసభలతో పాటు పార్లమెంటులోనూ పెద్ద చర్చలకు దారితీస్తోంది. కొన్ని రాష్ట్రాలు బీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు, సంక్షేమ పథకాలను ప్రారంభించాయి.ఈ పరిణామాలు బీసీ ఉద్యమ ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే, ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా గణనీయమైనవే ః బీసీల మధ్య ఐక్యత కొరవడి ఉండటం, ఉపకులాల విభేదాలు, నాయకత్వ లోపం, ప్రభుత్వాల నుంచి నిర్లక్ష్యం మొదలైనవి. అయినప్పటికీ, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆకాంక్ష ఈ ఉద్యమానికి మద్దతు నిచ్చే శక్తిగా మారుతోంది.ప్రజాస్వామ్య పునర్నిర్మాణ దిశగా బీసీ ఉద్యమంబీసీ ఉద్యమం కేవలం ఒక సామాజిక వర్గం హక్కుల కోసం చేసే పోరాటం మాత్రమే కాదు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రమైనదిగా, సమతుల్యమైనదిగా తీర్చిదిద్దే ప్రక్రియ.కుల గణన, రిజర్వేషన్ల విస్తరణ, రాజకీయ ప్రాతినిధ్యం వంటి డిమాండ్లు నెరవేరితే, దేశంలో సామాజిక మరియు ఆర్థిక అసమానతలు తగ్గే అవకాశం ఉంది. బీసీ ఉద్యమం ప్రజల అధికారం కోసం, వారి గౌరవం కోసం, తగిన భాగస్వామ్యం కోసం పోరాటం చేస్తోంది. ఇది భారత ప్రజాస్వామ్యానికి కొత్త దిశను నిర్దేశించే శక్తివంతమైన ఉద్యమంగా మారుతోందిసమస్యలను అధిగమించి, ఈ ఉద్యమం విజయవంతమైతే ః నిజమైన ప్రజల పాలన, నిజమైన ప్రజాస్వామ్యం అందరికి లభ్యమవుతుంది.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

- ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం,
- గచ్చిబౌలి డివిజన్ లో ఇస్కాన్ సంస్థకు భూమిని కేటాయించిన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,
- ఆలయం, వేద పాఠశాల, గోశాల, కమ్యూనిటీ
- కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి కేటాయింపు

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 6 :**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు, పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్
శ్రీ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘన స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించారు. వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించి ఆశీస్సులు ప్రసాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. గోపనపల్లి గ్రామంలో ఇస్కాన్ సంస్థకు 1.5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. ఈ భూమిలో వేద పాఠశాల,
ఆలయం, మెగా కమ్యూనిటీ కిచెన్, గోశాలను ఇస్కాన్ సంస్థ వారు నిర్మించినట్లు వారు తెలిపారు. ఈ కేటాయింపు భక్తుల సంక్షేమానికి, సాంస్కృతిక విలువల పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సామాజిక సేవకు ఈ భూ కేటాయింపు





దోహదపడనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం, వేద పాఠశాల, గోశాల వంటి ధార్మిక, సాంస్కృతిక నిర్మాణాల కోసం భూమి కేటాయింపుతో గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి మరింత తోడ్పడు తుందని కార్పొరేటర్ పేర్కొన్నారు.గోపనపల్లి గ్రామ అభివృద్ధి తనకెంతో ప్రాధాన్యమని, గ్రామ ప్రజల ఆకాంక్షలు సాకారం కావడానికి ప్రతి ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. స్థానికంగా భక్తులక,గ్రామీణ యువతకు సాంస్కృతిక, ధార్మిక విలువలు నేర్పేలా ఇస్కాన్ సంస్థతో కలిసి కార్యాచరణకు పూర్తిగా మద్దతుగా నిలుస్తానని తెలిపారు. ఈ భూమి కేటాయింపు ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమాలు,
వేద విద్యా బోధన, పశుసంరక్షణ సేవలు, అలాగే కమ్యూనిటీ కిచెన్ వంటి సదుపాయాలు స్థానిక ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. భక్తి, సేవా, శాంతి మార్గాల్లో గోపనపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు ఇది కీలకమైన ముందడుగు అని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు,భక్తులు,మహిళలు,స్థానిక నేతలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి

- రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు వెంటనే అందించాలి
- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 06 (తెలంగాణ పత్రిక):** స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసి మంత్రి వర్గ సమావేశంలో చర్చించి దశల వారీగా ఆర్థిక సహాయం అందజేస్తామని... ఆశలు కల్పించి విస్మరించడం తగదన్నారు. రాష్ట్రంలో 4,97,545 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులను గుర్తించి కేవలం 83 వేల భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఆర్థిక సహాయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి దశ ఆరు వేలు అందజేసి.. ప్రభుత్వం మిగత ఆరు వేలను రెండవ దశగా అందజేయాలని కోరారు. మొత్తం భూమి లేదని గుర్తించిన కూలీ లందరకి పథకాన్ని అమలు చేసి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు పాల్గొన్నారు.

## ఎన్సిపి పార్టీ మండల అధ్యక్షులను ప్రకటించిన మద్దిశెట్టి



**సత్తుపల్లి జులై 6 (తెలంగాణ పత్రిక) :**ఎన్సీపీ పార్టీ, ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు చేతులు మీదుగా ఎన్సిపి పార్టీ మండల అధ్యక్షులను ప్రకటించారు,ఖమ్మం జిల్లా. కల్లూరు మండల అధ్యక్షులుగా చెవుల నవీన్, తల్లాడ మండల అధ్యక్షు లుగా బత్తుల బాలకృష్ణ ను నియమించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ అలయన్స్ లో భాగంగా ఎన్సీపీ పార్టీ కల్లూరు,తల్లాడ మండలాల అధ్యక్షులను నియమించి ఎన్సీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలిపిన మద్దిశెట్టి సామేలు అనంతరం నిమక పత్రాల్ని ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ దాదా మరియు ఎన్సీపీ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ధీరజ్ శర్మ. నేషనల్ జనరల్ సెక్రటరీ యాష్ పవర్. రైల్వే బోర్డు మెంబర్ కి సమాచారం ఇవ్వడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర ఎన్సిపి పార్టీ ఎన్డీఏ మహా కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం కాలనీలో అభివృద్ధి కార్యాలయం ప్రారంభం

- స్వచ్ఛంద నిధులతో నిర్మించిన కమిటీ హాల్



**బడంగ్‌పేట, జూలై 6 (తెలంగాణ పత్రిక):**బడంగ్‌పేట మునిసిపాలిటీ 9వ వార్డులోని శ్రీ వైకుంఠపురం కాలనీ రోజు రోజుకు అభివృద్ధి దిశగా ముందడుగులు వేస్తోంది. ప్రభుత్వంపై ఆధారపడకుండా కాలనీవాసులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులను చేపడుతున్నారు. వైకుంఠపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కృష్ణ నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. ఇందులో భాగంగా కాలనీలో స్వచ్ఛంద నిధులతో నిర్మించిన కమిటీ హాల్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కోటగిరి కృష్ణారావు, కార్యదర్శి జి.సురేందర్ కుమార్, కోశాధికారి జె.ఆంజనేయులు, సభ్యుడు కొట్టం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.కమిటీ హాల్ కోసం రెండు లక్షల రూపాయలు విరాళంగా అందించిన మర్రి జగన్ మోహన్ రెడ్డిను ప్రత్యేకంగా సత్కరించారు. అలాగే ఇతర విరాళదాతలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వై.సుదర్శన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.వైకుంఠపురం కాలనీ అభివృద్ధికి ప్రజల సహకారం కీలకంగా మారిందని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఇతర కాలనీలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కామారెడ్డి విద్యార్థినికి ద్వితీయ స్థానం



**కామారెడ్డి ,జులై 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**హనుమకొండలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈరోజు నిర్వహించిన అథెటిక్స్ స్టేట్ లెవెల్ స్టాండింగ్ జంపింగ్ సెలక్షన్స్ లో భాగంగా కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రైవేట్ పాఠశాల సర్వ శిక్ష విద్య కేంద్ర స్కూల్ విద్యార్థిని డి .ధనశ్రీ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నాడు రావడం జరిగింది పాఠశాల ప్రిన్సిపాల్ హరీష్ గౌడ్ అభినందించారు పిఈటి. కె. శివకుమార్ కూడా అభినందించడం జరిగింది పాఠశాల యజమాన్యం అభినందించారు

## బాబు జగజీవన్ రావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**(తెలంగాణ పత్రిక జులై 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మరియు ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న బాబు జగజీవన్ రావు గారి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పువ్వల దుర్గాప్రసాద్ మరియు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పాషా మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు బిక్కసాని స్వరూప తమ్మినేనివెంకటేశ్వరరావు 6వ డివిజన్ అధ్యక్షులు యడవల్లి.వీరయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనం శ్రీ ప్రసాద్ కలకోట వెంకటరమణ మొగిలిచర్ల సైదులు చంద్రశశి కుమార్ పగిడి మొక్కల.విజయకుమార్ మరికొందరు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులకు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు



**కోదాడ : జూలై 06 ( తెలంగాణ పత్రిక ) :**పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పి.వర్షితా,శేక్ అఫీషా లు త్రిబుల్ ఐటీ బాసర రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో సీటు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సుశీల బాయ్, ఉపాధ్యాయ మండలి మరియు విద్యార్థులు అందరూ వర్షితా, అఫీషా లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# హితీక్ష హత్య కేసు వీడుతున్న మిస్టరీ

■ పోలీసుల అదుపులో నిందితురాలు



**కోరుట్ల తెలంగాణ పత్రిక, జూలై 6 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణము ఆదర్శ నగర్ లో చోటు చేసుకున్న ఐదేళ్ల బాలిక హితీక్ష హత్య కేసు కీలక మలుపు తిరిగింది, తోడికోడళ్ల మధ్య విభేదాలతో బాలికను చిన్నమ్మ హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.సి సి టీవీ ఫుటేజ్ కేసు దర్యాప్తులో కీలకంగా మారింది వివరాల్లోకెళ్తే ఆకుల రాము భార్య నవీన, తమ్ముడు లక్ష్మణ్ భార్య మమత, తోడికోడళ్ల మధ్య విభేదాలు కొనసాగు తున్నాయి. నిన్న సాయంత్రం కొద్దిసేపు ఆడుకున్న బాలిక తర్వాత కనిపించకపోవడంతో వెతుకుగా పక్కింటి బాత్రూం లో మృతదేహం గా కనిపించింది. ఈ ఘటనపై దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ పరిశీలించారు.హితీక్ష చిన్నమ్మ మమత అనుమాన స్పందగా ఇంట్లోకి వెళ్లి తిరిగి బయటకు వస్తుండటం చేతులు కవర్ పట్టుకొని వెళ్లడం సీసీటీవీలో స్పష్టంగా కనిపించింది.దీంతో ఆమెను అదుపులో తీసుకొని విచారణ చేపట్టాగా ప్రాథమికంగా నేరం అంగీకరించినట్లు సమాచారం.తోడి కోడళ్ల మధ్య జరిగిన గొడవలే హత్య కు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# నిరుద్యోగులకు మరోసారి బాసటగా నిలిచిన కందకట్ల సిద్దిరెడ్డి






**శంషాబాద్ ప్రతినిధి,జూలై 05, తెలంగాణ పత్రిక :** నిరుద్యోగులుగా ఉన్న యువతకు మరోసారి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ శనివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేగం ఇండియా గార్డెన్స్ లో ఉచిత జాబ్ మేళాను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అసదుద్దీన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్ధి రెడ్డి తోపాటు ప్రముఖ ఎన్నారై ఎఫ్ ఐ ఏ మాజీ అధ్యక్షుడు ఇఫ్తికార్ మహమ్మద్ షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరై మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ ఉచిత మెగా జాబ్ మేళాకు హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ వికారాబాద్ జిల్లాల నుండి భారీగా నిరుద్యోగ యువత తరలివచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ ఉచిత మెగా జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు దాదాపు 70 కంపెనీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందకట్ల సిద్ధి రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న యువత ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగం పొందని వారికి నిరుత్సాహ పడొద్దని సూచించారు. మరోసారి వారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారికి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# త్రిబుల్ ఐటీ లో భాను ప్రసాద్

■ ఆనందం వ్యక్తం చేసిన శ్రీ విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు



**మణుగూరు జులై 6/ తెలంగాణ పత్రిక న్యూస్ :** గుట్టమల్లారం, మణుగూరు ప్రాంతానికి చెందిన శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి మేడ భాను ప్రసాద్ పదవ తరగతిలో అత్యుత్తమంగా 580 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ శుభపరిణామం ఫలితంగా, అతన్ని మహబూబ్నగర్ లోని త్రిబుల్ ఐటీఐ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఎకనాలెడ్జిమెంట్ టెక్నాలజీ) వరించింది. ఇది విద్యార్థి కృషికి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం అని కరస్పాండెంట్ సాంబశివరెడ్డి భానుప్రసాద్ కు అభినందనలు తెలిపారు. అదే విధంగా సాక్షాన్ని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది అని అన్నారు. త్రిబుల్ ఐటీ లో ప్రవేశానికి శ్రీవిజ్ఞాన్ స్కూల్ నుంచి ప్రతి సం. ఒకరు అర్హత పొందటం అనందం గా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, రజిత పాల్గొన్నారు.

# నేడు అగ్రికల్చర్ యూనివర్సిటీ లో మొక్కలు నాటనున్న సీఎం రేవంత్ రెడ్డి



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 05 తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో నేడు ముఖ్యమంత్రి వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటనున్నారు ఈ కార్యక్రమానికి కట్టుదిద్దమైన ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ యూనివర్సిటీ లొ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఉదయం తొమ్మిది గంటల వరకు రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూర్ గ్రామ పంచాయతి పరిధిలోని చంద్రు గూడెం కి చెందిన, బొంత మల్లమ్మ అనారోగ్యం తో మృతి చెందగా, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ అక్కడికి వెళ్ళి, పార్థివ దేహానికి నివాళి అర్పించి, దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటుగా, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. వారితోపాటు కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు కన్నెబోయిన వెంకన్న యాదవ్, కోరే కుమార్ స్వామి, ఉండే కిషన్, గోపగాని యాదగిరి గౌడ్, మండల మల్లేష్ యాదవ్, పెసర శివ, నూకల శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ నాయకత్వం బీ ఎస్ పీ నాయకులకు చర్ల విలేకరికి క్షమాపణ చెప్పాలి

■ ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి
■ అమ్ముకోవడమే సీపీఎం పార్టీ విధానమా
దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి
■ తడికల శివ కుమార్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీ ఎస్ పీ అధ్యక్షులు




**చర్ల జులై 06(తెలంగాణ పత్రిక) :** చర్ల మండలంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుల సమావేశం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి మేడం గుర్రాల దుర్గా భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కడికల శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగబద్ధంగా పనిచేసే బహుజన సమాజ్ పార్టీ నాయకులను పార్టీ ఆఫీసులోకి వచ్చి సిపిఎం పార్టీ నాయకులు విచక్షణ రహితంగా దాడి చేయడం, హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను ప్రశ్నించిన విలేకరిపై దాడి చేయడం దుర్మార్గమని ఈ చర్యను బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడం అమ్ముకోవడమనేది విప్లవ పార్టీగా చెప్పుకునే సిపిఎం పార్టీ చరిత్రకు భంగపాటు అన్నారు. ప్రశ్నించిన వారిని చంపించడమేనా సిపిఎం పార్టీ నాయకత్వ లక్షణం. తక్షణమే బేషరతుగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులకు సిపిఎం పార్టీ నాయకత్వం క్షమాపణ చెప్పాలని, లేదంటే బిఎస్పి భారత రాజ్యాంగ పరిధిలో చట్టపరంగా తీసుకునే చర్యలకు సిపిఎం పార్టీ నాయకత్వం ఇబ్బంది పడవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి ప్రశ్నించిన వారిపై దాడులు చేసి, పైగా తప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. భౌతిక దాడులకు పాల్పడిన సిపిఎం పార్టీ నాయకుల ప్రతి ఒక్కరిపై పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల కచ్చితంగా చట్ట పరిధిలో పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్, సామల ప్రవీణ్, కొండా కౌశిక్, చెన్నం మోహన్, గుర్రాల విజయ కుమార్, పూజారి సామ్రాజ్యం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం సైతం అక్రమ తోలకాలేనా

■ రహస్య ప్రదేశాలలో జెసిపిలు ట్రాక్టర్లతో రవాణా
■ ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భారీగా మట్టి దోపిడీ
■ నిద్ర వ్యవస్థలో స్థానిక రెవెన్యూ అధికారులు
■ అయ్యా తాసిల్దార్ సారు ఈ అక్రమాలు అరికట్టలేరా
■ నా తోలకాలి ఇంతే నన్నెవరూ ఆపేది లేదు. ఏమి
■ రాసుకుంటారో రాసుకోండి మట్టి మాఫియా లీడర్





**అశ్వారావుపేట జులై 6 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివారం సైతం మట్టి మాఫియా కింగ్ ముఠా రహస్య ప్రదేశాలలో జెసిపిల సహాయంతో ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భారీగా మట్టి దోపిడీకి పాల్పడుతున్నారు ఇటువంటి సమాచారాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు అందిస్తున్న సందర్భంలో ఆదివారం సెలవు దినం కావడంతో చరవాణిలో సైతం స్పందించకపోవడం అశ్వారావుపేట మండలంలో ఏజెన్సీ గ్రామాలైన నారావారి గూడెం గ్రామస్తులు చేసుకున్న పాపల్లా మారింది. ఇటువంటి అక్రమాలను స్థానిక రెవిన్యూ తాసిల్దార్ అరికట్టలేరా అంటూ ప్రజానీకం సైతం ప్రశ్నిస్తుంది. పట్టణానికి చెందిన కొందరు ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజనులకు అరా కోరి ధనం ఆశ కల్పించి వారి పంట పొలాలలో యదేచ్ఛగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిస్తున్నారని ఆరోపణలు సైతం లేకపోలేదు గత కొన్నేళ్ళగా ఇటువంటి తంతు నడుస్తున్న రెవెన్యూ అధికారులకు తెలిసే జరుగుతుందని గ్రామస్తులు మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటువంటి అక్రమాల దృశ్యాలను కొందరు మీడియా సోదరులు చిత్రకిస్తుంటే నా దందా ఇంతే! మట్టి రవాణా ఆపేది లేదు. ఏం చేసుకుంటారు చేసుకోండి? నన్నెవరూ ఆపేది లేదు. నా దందాలో కొంత భాగం రెవెన్యూ శాఖ కూడా ఉంది. వారికి తెలిసిన నన్ను ఎవరు ఆపరు.? మీరు ఏం రాసుకుంటారు రాసుకోండి ? నాకు రెవెన్యూ అధికారులతో సంబంధాలు భారీగానే ఉన్నాయి. అంటూ మీడియా సోదరులపై రుసురుసులు లాడటం దురుసుగా ప్రవర్తించడం వంటి విధానాన్ని చూస్తుంటే మట్టి మాఫియా కింగ్ ముఠామేస్త్రికి మరియు రెవెన్యూ శాఖలోని అధికారులకు భారీ స్థాయిలో ములకాత్ ఒప్పందాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా అశ్వరావుపేట పట్టణంలో ఆదివారం సెలవు దినం సైతం కొందరు మాఫియా లీడర్లు వదిలే ప్రసక్తి లేదంటూ రహస్యంగా ఏజెన్సీ లోనే 1/70 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ ఇటువంటి అక్రమాలు జరిపిస్తున్నారని ఇటువంటి వాటిపై తాసిల్దార్ చర్యలు చేపట్టాలని నారు నారావారి గూడెం గ్రామస్తులు కోరుకుంటున్నారు

# ప్రకృతి కోసం మన ప్రయత్నం విత్తన బంతుల ఉద్యమం దేవరగట్టు ప్రసాద్



**కామారెడ్డి ,జులై 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన దేవరగట్టు ప్రసాద్ కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు తన స్వచ్ఛంద సేవకులతో విత్తనభంతులను తయారుచేసి అడవులలో ఖాళీ ప్రదేశాలలో చల్లుతూ ప్రకృతి పచ్చగా ఉండాలని లక్ష్యంతో ఉద్యమంగా చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు యువకులు విద్యార్థులు ప్రతి సంవత్సరం విత్తనబంతులను వెదజల్ వృక్షాలను పెంచేందుకు సహకరించాలని ఆయన మనం ఎంతో ప్రేమతో తయారుచేస్తున్న సీడ్ బాల్స్ (విత్తన బంతులు) ఈ ఏడాది కూడా కొత్త ఉత్సాహంతో ప్రారంభించాము.

ప్రత్యేకత ఏమిటంటే వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీమహా వృక్షాల విత్తనాలతో వర్షపాతం పెంచే చెట్లకు అవకాశంఅడవుల్లో పెరిగే జంతువులకు ఆహారం కలిగించే పండ్ల విత్తనాలతో తయారీఅడవి ప్రాంతాల పక్కన ఉన్న గ్రామాల్లో పంపిణీమన హస్తాలు మట్టి తాకినప్పుడే భూమి పులకరిస్తుంది.ఇవాళ నాటి బీజం ఒపటి నీడనిస్తుంది.

మన చిన్న సహాయంతో ప్రకృతికి పెద్ద ఉపశమనం కలిగించొచ్చు.మన భూమి కోసం, మన వాతావరణం కోసం రండి, విత్తన బంతుల తయారీ పంపిణీ ఉద్యమంలో భాగం అవుదాం అని ప్రసాద్ సూచించారు

# ఉదారవాద రాజకీయాల అభివృద్ధి

■ శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే... సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**



**కూసుమంచి, జూలై 6 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :** ప్రపంచ వ్యాప్తం ఉధరవాద రాజకీయాలు అభివృద్ధి చెందితే శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో (పద్మా రెడ్డి భవన్) లో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. భాగంగా మొదటి రోజు నున్న నాగేశ్వర రావు మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా మితవాద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఇవి మానవాళికి నష్టం జరిగే విధంగా ఉన్నాయని ప్రస్తుత మానవాళికి ప్రస్తుతం మానవాళికి ఏది అవసరము అది కాకుండా గత చరిత్ర ఆధారంగా అధికారాలు నిర్వహించాలని చూస్తున్నాయని దానికి ఉదాహరణగా బిజెపి భారతదేశంలో పాత పద్ధతులు పాత సాంప్రదాయాన్ని ముందుకు తీసుకురాటానికి ప్రయత్నం చేస్తున్న ఆవేళలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వాన్ని సోషలిజం పదాన్ని తొలగించాలని పట్టు పట్టడం అందుకు ఉదాహరణ అని, ఇటువంటి ఉదారవాద రాజకీయ పార్టీలకు ఆలోచనలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలుగా, మార్క్సిస్ట్ అభిమానులుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా లాంటి దేశాలు ఈ సాంప్రదాయ ప్రభుత్వాలు కావాలని కోరుకుంటున్నయి. ఇజ్రాయిల్ కానీ, భారత కానీ, ఉక్రెయిన్ కానీ, సపోర్ట్ చేయడం వెనక తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆ దేశాలలో సాంప్రదాయం పేరుతోటి మతాన్ని రెచ్చగొట్టే విధంగా యుద్ధానికి సహకరిస్తుందని తనకి నష్టం వచ్చేసరికి పలుకుతుందని ఈ లోపు ఆయుధాలను అమ్ముకుంటూ సమూ చేసుకుంటున్నాను తన దేశంలో ఆర్థికంగా నష్టం జరుగుతున్నప్పుడు తన దేశంలో కూడా అమెరికా తర్వాతనే వేరే దేశం అని చెప్పే అమెరికా వివిధ దేశాలలో తన వ్యాపారం కొనసాగించడం కోసం తన దేశం ఎగుమతి చేస్తున్న వస్తువులపై తక్కువ పనులు చెల్లించే వరకు ఒత్తిడి చేస్తుందని అమెరికా దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై తక్కువ పనులు విధిస్తుందని దేశాల దీనికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని, దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి..సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,.ఈ దేశంలో మార్క్సిస్ట్ పార్టీ పని విధానం అమలు మూలంగానే ఈ దేశాలు పీడిత తాడిత ప్రజలకు విముక్తి చెందుతారని మార్క్సిస్టు వెలుగులోనే ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులు మతోన్మాదులు ఎదుర్కోవటానికి సాధ్యమవుతుందని ని కాబట్టి కార్యకర్తలు అందరూ మార్చిస పార్టీ ఆలోచన విధానాన్ని పని విధానాన్ని అత్యంత ఉక్కు క్రమశిక్షణతో అమలు చేయాలని చెప్పేసి దాన్ని గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టాలని అలా గ్రామస్థాయి నుంచి వచ్చింది బలమైనటువంటి రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అలా కార్యకర్తలందరూ గట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకియ శిక్షణ తరగతులను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, తాళ్లూరు వెంకటేశ్వరరావు, కర్ణ బాబు, గంగాధర్, రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్,హాళవత్ నరసింహ, ఎస్ కే బాబు, పడిశాల.శేషయ్య , గోపి వెంకన్న, జవ్వాజి శ్రీను, మండల పార్టీ కార్యదర్శులు, ఐద్వా సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా, టర్కీలకు షాకిచ్చిన భారత్




**చైనా :** భారత ప్రభుత్వం కేవలం మాటలతో కాకుండా వ్యూహాత్మక చర్యలతో స్పందిస్తోంది. పొరుగు దేశమైన చైనాతో పాటు సుదూర దేశమైన టర్కీ కూడా భారత్కు వ్యతిరేకంగా పలు ప్రకటనలు, చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు దేశాలకు చెందిన ప్రముఖ ప్రభుత్వ మాధ్యమాల ఎక్స్ అకౌంట్లను భారతదేశంలో నిషేధించింది.చైనాతో కొనసాగుతున్న ఉద్రిక్తతలుగత కొన్ని సంవత్సరాలుగా భారత్-చైనా సంబంధాలు సరిహద్దు వివాదాల కారణంగా ఉద్రిక్తంగా మారాయి. లడఖ్, అరుణాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో చైనా సైన్యం తరచుగా చొరబడే ప్రయత్నాలు చేస్తోంది, ఇది ద్వైపాక్షిక వాతావరణాన్ని శాంతియుతంగా ఉండనివ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే చైనా అధికారిక వార్తా సంస్థ 'గ్లోబల్ టైమ్స్ న్యూస్' ఎక్స్ అకౌంట్ను భారతదేశంలో 'విత్హెల్డ్' చేసినట్లు తెలుస్తోంది.

టర్కీ ప్రతికూల వైఖరిటర్కీ కూడా పాకిస్థాన్తో కలిసి భారత్కు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. ఇటీవల పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం టర్కీ పాకిస్థాన్కు మద్దతుగా నిలిచిందని, డ్రోన్ల ద్వారా సహాయం అందించిందని వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా టర్కీ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న టీఆర్టీ వరల్డ్ మాధ్యమ సంస్థ కూడా భారత్ వ్యతిరేక కంటెంట్ను ప్రచురిస్తోంది.కేంద్రం ప్రతిష్టాత్మక నిర్ణయం పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ టైమ్స్ న్యూస్ (చైనా) , టీఆర్టీ వరల్డ్ (టర్కీ) ఎక్స్ అకౌంట్లను భారతదేశంలో 'అన్అవైలబుల్'గా మార్చింది. ప్రస్తుతం ఎక్స్లో ఈ అకౌంట్లను తెరిస్తే అని కనిపిస్తోంది.